


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-9-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 215, పేజీలు : 10+4 వెల : 8.00


విపక్ష ఐక్యత కోసం నితీశ్ యత్నాలు

జమ్మూలో నేడు గులాంనబీ మొదటి సభ

5లో

## 1540 ఎఇఇ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్(ఏఈఈ) పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) శనివారం నోటిఫికేషన్ జారీచేసింది. రాష్ట్రంలో 1540 ఏఈఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని శనివారం జరిగిన కమిషన్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నట్టు కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ఈ నెల 15న కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నట్టు తెలిపారు. దరఖాస్తులను సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 14 వరకు తీసుకోనున్నారు. ≫2

# కదిలిన ‘పోడు’

### సుదీర్ఘంగా చర్చించిన కేబినెట్

జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులు పెంపు

భద్రాచలంలో కొత్త కాలనీల నిర్మాణానికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్

ప్రతి నియోజకవర్గంలో దళితబంధు 1500 మందికి పెంపు

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు3:** రాష్ట్రంలో చాలాకాలంగా కొనాగుతోన్న పోడు భూముల సమస్యపై మంత్రివర్గం భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన ప్రగతి భవన్‌లో శనివారంనాడు మూడు గంటల పాటు జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గిరిజనులకు సంబంధించి వారు తమ అటవీ ప్రాంతంలో సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కులు ఇవ్వాలని కోరుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎక్కడైతే పోడు భూముల సమస్య ఉందో ఆయా జిల్లాల వ్యాప్తంగా రెవెన్యూ,అటవీ,గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయా జిల్లాల మంత్రుల ఆధ్వర్యంలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. సంబంధిత శాఖల ≫2

# ‘గులాబీ’దే మునుగోడు

### అసెంబ్లీలో 80 సీట్లు తథ్యం

సిబిఐ, ఇడి కాలుదువ్వుతున్నాయి

6, 13, 14 తేదీల్లోనే అసెంబ్లీ

త్వరలో జాతీయ స్థాయి దళిత సదస్సు

టిఆరెస్సెల్పీ భేటీలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు3:** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్‌దే గెలుపని తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్ శనివారం బిజీబిజీగా గడిపారు. మధ్యాహ్నం ప్రగతి భవన్‌లో కేబినెట్ సమావేశాన్ని నిర్వహించిన కెసిఆర్ ఆ వెంటనే తెలంగాణ భవన్‌లో సాయంత్రం టిఆర్ఎస్ శాసనసభా పక్షం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారునుద్దేశించి సిఎం కెసిఆర్ మాట్లాడారు. ఈడీ,సిబిఐని చూసి భయపడొద్దని,కేంద్ర దర్యాప్తు సంస్థలు టార్గెట్ చేస్తాయని, శివసేన,ఆర్జేడీ,ఆప్‌ను ఇప్పటికే టార్గెట్ చేశాయన్నారు. కేంద్రం మనపై మరింత దాడి చేస్తుందని, బిజెపి బెదిరింపులను పట్టించుకోవద్దని సూచించారు. ≫2



3 రోజులు వజ్రోత్సవాలు

వచ్చే యేడు 3 రోజుల పాటు ముగింపు వేడుకలు

# 17న జాతీయ సమైక్యతా దినోత్సవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** హైదరాబాద్ సంస్థానం... అధికారికంగా స్వతంత్ర భారతదేశంలో 1948 సెప్టెంబర్ 17వ తేదీన విలీనం అయింది. ఈ తేదీపై ≫7

# కేంద్ర వాటా ఉన్న పథకాలకు కేంద్రం పేరు పెట్టాల్సిందే

### కేంద్రం ఏమీ చేయడం లేదనేది అవాస్తవం

ఇష్టమున్న రాష్ట్రానికి ఎక్కువ నిధులు ఇవ్వలేం

ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకే నిధుల కేటాయింపు

తెలంగాణలో పుట్టబోయే బిడ్డపై రూ.1.25 లక్షల అప్పు పడుతోంది: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్



**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి ఏమీ చేయడం లేదు అనేది అవాస్తవం అని, ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారమే రాష్ట్రాలకు నిధులు ఉంటాయని, ఇష్టం ఉన్న రాష్ట్రానికి ఎక్కువ నిధులు ఇవ్వటమేది కుదరదు అని ఆమె స్పష్టం చేశారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి ≫2

# ఆధికారికంగా విమోచన దినోత్సవం

### ముగ్గురు సిఎంలకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ యేడాది సెప్టెంబరు 17న హైదరాబాద్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో పాటు యేడాది పాటు హైదరాబాద్ విమోచన దినోత్సవాలను నిజాం సంస్థానానికి సంబంధించిన ప్రాంతాలలో నిర్వహించనున్నారు. సెప్టెంబరు 17న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంతో పాటుగా యేడాది పాటు జరిగే కార్యక్రమాలలో భాగస్వాములుకావాలని కోరుతూ తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక ముఖ్యమంత్రులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాసారు. కేంద్ర బలగాలతో పరేడ్ గ్రౌండ్‌లో విమోచన వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించే వేడుకలు కేంద్ర మంత్రి అమిత్ షా హాజరు అవుతారన్నారు.

## పిజి ఇసెట్‌లో 91.48% అర్హత

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పీజీ కోర్సులైన ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఆర్కిటెక్చర్, ఫార్మసీలో ప్రవేశాలకోసం నిర్వహించిన పీజీ ఈసెట్-2022లో 91.48% మంది అర్హత సాధించారు. పీజీఈసెట్ ఫలితాలను శనివారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా ≫2




మునుగోడులో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి. చిత్రంలో సీనియర్ నేతలు జానారెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులు

# బిజెపి, టిఆర్ఎస్‌లపై కాంగ్రెస్ ఛార్జిషీట్లు

### మునుగోడు ఓటర్లను ఎవరూ మోసం చేయలేరు: రేవంత్

యేడాది పాటు విమోచనోత్సవాలు

**మునుగోడు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** ఎనిమిది సంవత్సరాలుగా అధికారంలో ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, మోసాల మీద కాంగ్రెస్ పార్టీ చార్జిషీట్లు విడుదల చేస్తుందని, ఈ చార్జిషీట్‌లో మొదటి, రెండవ ముద్దాయిలుగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి కెసిఆర్‌లు ఉన్నారని టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్, రాజగోపాల్‌రెడ్డి వైఫల్యాలను చూపించే కరపత్రాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూ సేకరణ పేరుతో పేద ప్రజల నుండి ≫2



కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 60.97 కోట్లు |
| మరణాలు-65.01 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 7,211 |
| మరణాలు - 25 |

రాష్ట్రంలో కొత్తగా **151 కేసులు** మృతులు జీరో

2లో

# 17న పాతబస్తీలో తిరంగా ర్యాలీ

### -ఎంపి అసదుద్దీన్ ఒవైసి



**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** సెప్టెంబరు నెల 17వ తేదీన ఎంఐఎం జాతీయ సమగ్రత దినోత్సవాన్ని జరపాలని ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్ చేశారు. దారుసలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ ≫2






శనివారం తిరువనంతపురంలో జరిగిన 30వ దక్షిణాది రాష్ట్రాల రీజినల్ కౌన్సిల్‌లో గవర్నర్ తమిళిసైని సత్కరిస్తున్న కేరళ సిఎం పినరై విజయన్. చిత్రంలో కర్ణాటక సిఎం బొమ్మయ్

## కేంద్ర వాటా ఉన్న పథకాలకు కేంద్రం పేరు పెట్టాల్సిందే

>> సంజయ్‌కుమార్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణకు ఏమీ చేయడం లేదంటూ అవాస్తవాలు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇతర దేశాలలో పోలిస్తే భారత జిడిపి ఆశాజనకంగా ఉందన్నారు. చాలా దేశాల్లో ప్రస్తుత ఆర్థిక మాంద్యం పరిస్థితులు ఉన్నాయన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతుందన్నారు. మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలు వ్యంగ్యంగా ఉన్నాయన్నారు. తెలంగాణకు నిధులు ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు మాత్రం ఇస్తామన్నారు. కేంద్రం వసూలు చేసే సెస్సులు కూడా రాష్ట్రాలకు వెళ్లాయన్నారు. కేంద్రం వసూలు చేసిన సెస్సుల కంటే రాష్ట్రాలకే ఎక్కువ ఇచ్చామన్నారు. బడ్జెటేతర అప్పులు ఎక్కువ చేస్తే ఏ రాష్ట్రానికైనా నష్టం అన్నారు. తెలంగాణలో పుట్టబోయే బిడ్డపై కూడా రూ.1.25లక్షల అప్పు పడుతుందన్నారు. ఆర్థిక వ్యవస్థ బాగానే ఉందని, విపత్తుల నిధి నుంచి తెలంగాణకు రూ.188కోట్లు ఇచ్చామన్నారు. ఇచ్చిన ప్రతి పైసాను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్టీల బలాబలాలపై సమగ్ర చర్చలు జరగాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ ఆధారంగా పథకాలు ఉండాలన్నారు. అప్పులు తీర్చే రాబడిని చూపించి ప్రభుత్వం అప్పులు చేయాలన్నారు. కేంద్రం వాటా ఉన్న పథకాలకు కేంద్ర పేరు పెట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రం వాటా ఇచ్చిన మరుక్షణమే కేంద్రం వాటా విడుదల చేస్తున్నామన్నారు. 2021 వరకు తెలంగాణ ఆయుష్మాన్ భారత్‌లో ఎందుకు చేరలేదన్నారు. మీడియా సమావేశంలో తాను మాట్లాడిన అంశాలను పూర్తిగా తెలుసుకోవాలన్నారు. మంత్రి హరీష్‌రావు వ్యంగ్యంగా, వెటకారంగా మాట్లాడటం సరికాదన్నారు. మంత్రులు ఏం మాట్లాడాలో జాగ్రత్తగా విని స్పందించాలన్నారు. ఆదిలాబాద్‌లో ఉన్న ప్రాజెక్టుకు హైదరాబాద్ ఎంపి ఫోటో పెడతారా అంటూ ప్రశ్నించారు. కేంద్రం నిధులు ఇచ్చినా రాష్ట్రం ఇవ్వకపోవడంతో ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 60శాతం కేంద్రం ఇస్తే, 40శాతం రాష్ట్రాలు ఇస్తున్నాయన్నారు. హైదరాబాద్ నుండే తెలంగాణకు 55శాతం ఆదాయం వస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లాభసాటి కాదని నిపుణులు అంటున్నారన్నారు. ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును తప్పుపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సరైన డిపిఆర్ లేదన్నారు. రూ.1.40లక్షల కోట్లు ఖర్చు పెట్టారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇంకా డిపిఆర్ ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలకు వివరించేందుకు క్షేత్రస్థాయిలోకి వెళ్తున్నామన్నారు. అప్పులు తీసుకుని వచ్చి చేసే పనులు అలస్యం అయితే కేంద్రానికి కాదన్నారు.

కేంద్రం ఇచ్చే నిధులను సక్రమంగా అమలు కావడం లేదని డిజిటలైజ్ చేశామన్నారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించామన్నారు. జిల్లాల పర్యటనలో చాలా విషయాలు తెలుసుకున్నామన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు పార్లమెంటు ప్రవాస్ యోజన ఉందన్నారు. పార్లమెంటు ప్రవాస్ యోజనలో భాగంగా తెలంగాణలో తరుచూ పర్యటించనున్నట్లు తెలిపారు. సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ కార్యకర్తలు చాలా ఉత్సాహంగా ఉన్నారన్నారు. మరో రెండు మూడు సార్లు తెలంగాణలో పర్యటించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అప్పులు తీసుకుని అప్పు తీర్చడం ఈ ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఉచిత విద్యుత్ భారం ప్రభుత్వం భరించాల్సిందే అన్నారు. డిస్కంలు, జెన్‌కోలకు సంబంధం ఏమిటన్నారు. ఓట్లు అడిగింది, ఆభారం గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నేతలు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్, ప్రేమేందర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

>> నిరుద్యోగ అభ్యర్థులు జులై 1, 2022 నాటికి 18 నుంచి 44 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులుగా పేర్కొన్నారు. వారికి వేతనం రూ. 54,220 నుంచి రూ. 1,33,630 వరకు ఉంటుందని నోటిఫికేషన్‌లో పేర్కొంది. కాగా ఏఎంవీఐ నోటిఫికేషన్ నంబర్ 07-2022ను రద్దు చేసినట్టు టీఎస్‌పీఎస్‌సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏఎంవీఐ ఉద్యోగాల కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌లో నిరుద్యోగులకు హెవీ మోటర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని పేర్కొనడంతో.. రాష్ట్రంలోని నిరుద్యోగుల నుంచి పెద్దమొత్తంలో ఫిర్యాదులు అందాయన్నారు. ఈ నేపథ్యంలో అర్హతకు సంబంధించిన నిర్ణయంపై రవాణా శాఖకు పంపించామని ప్రస్తుతానికి నిర్ణయాన్ని పెండింగ్‌లో పెట్టినట్టు తెలిపారు.

**1540 ఏఈఈ పోస్టుల వివరాలు..**

ఏఈఈ (సివిల్) పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ (మిషన్ భగీరథ)- 302, ఏఈఈ (సివిల్) పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్- 211, ఏఈఈ(సివిల్) మున్సిపల్ శాఖ(పీహెచ్)- 147, ఏఈఈ(సివిల్) గిరిజన సంక్షేమ శాఖ- 15, ఐ అండ్ సీఏడీ శాఖలో ఏఈఈ సివిల్ ఇంజనీరింగ్- 320, మెకానికల్ ఇంజనీరింగ్- 84, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్- 200, అగ్రికల్చర్ ఇంజినీరింగ్- 100, ఏఈఈ(మెకానికల్) జీడబ్ల్యూడీ- 03, ఏఈఈ (సివిల్) ట్రాన్స్‌ఫోర్ట్ అండ్ బిల్డింగ్- 145, ఏఈఈ(ఎలక్ట్రికల్) ట్రాన్స్‌ఫోర్ట్ అండ్ బిల్డింగ్- 13.

## 91.48% అర్హత

>> మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, పీజీఈసెట్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ఫలితాలను విడుదల చేశారు. పీజీ ఈసెట్-2022 పరీక్షను ఆగస్టు2 నుంచి 5 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షను ఆన్‌లైన్‌లో హైదరాబాద్‌లో 5సెంటర్లలో..వరంగల్‌లో 7సెంటర్లలో నిర్వహించినట్టు తెలిపారు. పరీక్షకు 14,921 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 12,592 మంది హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 11,520 మంది(91.48%) అర్హత సాధించారు. పరీక్షకు బాలురు 5,668 మంది హాజరు కాగా వారిలో 5,080 మంది(89.62%) అర్హత సాధించారు. బాలికల్లో 6,924మంది పరీక్షకు హాజరు కాగా.. వారిలో 6,440 మంది(93%) అర్హత సాధించారు. పిజి ఈ సెట్ ద్వారా మొత్తం 19 పీజీ కోర్సుల్లో ప్రవేశాలు చేపట్టనున్నారు.

## బిజెపి, టిఆర్‌ఎస్‌లపై కాంగ్రెస్ ఛార్జిషీట్లు

>> భూములు లాక్కుని నిర్వాసితులను చేసిన ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రజలపై దాడి చేయడానికి తోడేళ్ల మంద, విడుదల దండు మునుగోడుపై పడ్డారని, మునుగోడు ప్రజలు చైతన్యవంతులని, వారిని ఎవరూ మోసం చేయలేరన్నారు. రాజుల నుండి విముక్తి కలిగించడానికి నల్లగొండ బిడ్డలు సాయుధ రైతాంగ పోరాట సమిధలై రక్తాన్ని చిందించి తుపాకి తూటాలకు ఎదురొడ్డి నిలబడి పోరాటం చేసినందునే హైద్రాబాద్ రాష్ట్రానికి విముక్తి కలిగిందన్నారు. నేడు ప్రభుత్వాలను ఎన్నుకుంటున్నామంటే నల్లగొండ ప్రజల త్యాగం ఉందన్నారు. సెప్టెంబర్ 17తో 75వ వసంతంలోకి అడుగు పెట్టబోతున్న సందర్భంగా దాదాపుగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సంవత్సరం వరకు జరుపుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వజ్రోత్సవ దినోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ప్రకటించినప్పటికీ ఎలాంటి నిధులు విడుదల చేయలేదని మండిపడ్డారు. వెంటనే విమోచన దినోత్సవ నిర్వహణఖు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 5 వేల కోట్లు నిధులు కేటాయించి ఘనంగా జరుపుకునేలా ప్రజలకు స్వేచ్ఛనీయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బిజెపి, టిఆర్‌ఎస్ పార్టీలు మతాల మధ్య కల్లోలం లేపే విధంగా మతం పేరుతో విడదీస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా కలిసికట్టుగా ఉంటే మనల్ని ఎవరేం చేయలేరని, మనం విడిపోతే పడిపోతామని, మనందరం కలిసికట్టుగా ఉంటే ఎవరినైనా పడగొడతామని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని 97 వేల ఓట్ల మెజార్టీతో మునుగోడు ప్రజలు గెలిపించారని మన ఓట్లు మనం వేసుకుంటే మరోసారి 40 వేల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ సీటు దక్కించుకోవచ్చని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 97 వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన రాజగోపాల్‌రెడ్డి ఒక్కొక్క ఓటును దాదాపు రూ. 2 లక్షలకు మోదీ దగ్గర తాకట్టు పెట్టి, రూ. 22 వేల కోట్ల కాంట్రాక్టు దక్కించుకున్నారని ఎద్దేవా చేశారు.

**రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరడం దుర్మార్గమైన చర్య: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి తీరని ద్రోహం చేశాడని, ఆయన బిజెపిలో చేరడం దుర్మార్గమైన చర్య అని నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎనిమిదేళ్లుగా బిజెపి ప్రభుత్వం తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. మునుగోడు గడ్డపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. బిజెపి, టిఆర్‌ఎస్ పాలనపై విడుదల చేసిన చార్జిషీట్‌ను కాంగ్రెస్ సైన్యం నియోజకవర్గంలో గడప గడపకూ తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**టిఆర్‌ఎస్ పాలనపై జనంలో నమ్మకం పోయింది: కుందూరు జానారెడ్డి**

రాష్ట్రంలో టిఆర్‌ఎస్ అరాచక నియంతృత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం పోయిందని, ప్రాజెక్టు పనులని పెండింగ్‌లోనే ఉన్నాయి. టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి అప్పు పుట్టే పరిస్థితి లేక ప్రమాదంలో చిక్కుకుంది. కాంగ్రెస్, టిఆర్‌ఎస్ పాలనను ప్రజలు బేరేజ్ వేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన చార్జిషీట్ అంశాలన్నింటిపై బిజెపి, టిఆర్‌ఎస్ నేతలను ప్రజలు నిలదీయాలి.

**మునుగోడులో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది: రాంరెడ్డి దామోదర్‌రెడ్డి**

రైతు డిక్లరేషన్, టిఆర్‌ఎస్, బిజెపిపై విడుదల చేసిన చార్జిషీట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ద్రోహం చేసిన రాజగోపాల్‌రెడ్డికి సరైన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలి. ఈ కార్యక్రమంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ, డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, అనిల్‌రెడ్డి, పాల్వాయి స్రవంతి, పల్లె రవికుమార్, పున్నా కైలాష్‌నేత, తదితరులు ఉన్నారు.



శనివారం హైదరాబాద్‌లోని టిఆర్‌ఎస్ భవన్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత తదితరులు

# కదిలిన ‘పోడు’

>> సమక్షంలో జిల్లాలో పోడు భూములు సాగు చేసే వారు ఎంత మంది ఉన్నారు? ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు? అనే విషయాలను సమీక్షించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ సోమేశ్‌కుమార్‌ను కేబినెట్ ఆదేశించింది.

**దళితబంధు విస్తరించాలని నిర్ణయం...**

దళితబంధు పథకంపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగింది. దళితబంధు పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గంలో 100 మంది చొప్పున అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి పథకాన్ని వర్తింప చేసిన నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక్కో నియోజకవర్గానికి 1500 మంది చొప్పున దళితబంధు పథకాన్ని అందించాలని కేబినెట్ నిర్ణయంచింది. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో మొదటి దశలో 500 మంది చొప్పున 118 నియోజకవర్గాల్లో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి పథకం వర్తింప చేయాలని రాష్ట్ర కేబినెట్ తీర్మానించింది. హుజురాబాద్ నియోజకవర్గంలో మొత్తంగా అమలు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని మిగిలిన 118 నియోజకవర్గంలోనూ లబ్దిదారులను గుర్తించి,దళితబంధు పథకాన్ని అమలు చేయాలని కేబినెట్ తీర్మానించింది. లబ్దిదారుల గుర్తింపు ప్రక్రియను త్వరగా ముగించాలని అధికారులను కేబినెట్ ఆదేశించింది.

**కార్పొరేషన్లలో కో-ఆప్షన్ సభ్యుల సంఖ్య పెంపు...**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జిహెచ్‌ఎంసీ)తో పాటు రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పోరేషన్లలో కో-ఆప్షన్ సభ్యుల సంఖ్యను పెంచాలని కేబినెట్ నిర్ణయించింది. అందుకనుగుణంగా జిహెచ్‌ఎంసీ,మున్సిపల్ చట్ట సవరణ బిల్లులకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. జిహెచ్‌ఎంసీలో ప్రస్తుతం 5 మంది కో-ఆప్షన్ సభ్యులు ఉండగా... ఆ సంఖ్యను 15కు పెంచారు. ఇతర కార్పొరేషన్లలో 5 నుంచి 10 వరకు కో-ఆప్షన్ సభ్యులను పెంచాలని తీర్మానించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన అటవీ విశ్వవిద్యాలయం(ఫారెస్ట్ యూనివర్సిటీ)లో కొత్త పోస్టులను మంజూరు చేస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. సుంకిశాల నుంచి హైదరాబాద్ నగరానికి నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలని కేబినెట్ నిర్ణయించింది. అందులో భాగంగా అదనంగా 33 టిఎంసీల నీటిని శుద్ధి చేసి సరఫరా చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. అందుకోసం రూ.2,214.79 కోట్లు మంజూరు చేయాలని కేబినెట్ తీర్మానించింది. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం కోసం 21 జిల్లా కేంద్రాల్లో స్థలాలు కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది. భద్రాచలం ముంపు ప్రాంతాల్లోని మొత్తం 2016 కుటుంబాలకు నూతనగా కాలనీలు నిర్మించి ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది.

**సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రులు**

రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లలో కో-ఆప్షన్ సభ్యుల సంఖ్యను పెంచినందుకు సిఎం కెసిఆర్‌కు మంత్రులు గంగుల కమలాకర్, పువ్వాడ అజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు హరీశ్‌రావు,శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘గులాబీ’దే మునుగోడు

>> ఇతర రాష్ట్రాల్లో చేసినట్టుగా తెలంగాణలో నడవదని, బిజెపి మనల్ని ఏం చేయలేదని స్పష్టం చేశారు. ఈడీ,సిబిఐని మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని సిఎం ఆరోపించారు. ‘సిబిఐతో మనల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని, మీ దగ్గరికి కూడా వచ్చే ప్రమాదం ఉందని, మహారాష్ట్రలో శివసేన మాదిరిగా ఇక్కడా చేయాలని చూస్తున్నారని చెప్పారు. మహారాష్ట్రలో బిజెపి పాచికలు పని చేశాయని,కానీ బిహార్,ఢిల్లీలో విఫలమయ్యాయన్నారు. ఈడీ,సిబిఐ బెదిరింపులకు భయపడొద్దని, సిబిఐ,ఈడీ,ఐటి సంస్థలు మనపై పడతాయని, వాళ్లకు అవకాశం ఇచ్చే పనులు చేయొద్దని,అన్నింటికీ సిద్దంగా ఉండాలని చెప్పారు. సిబిఐ విచారణ విషయంలో రాష్ట్రాల అనుమతి... తప్పనిసరి చేసేలా కేంద్రంపై ఒత్తిడి చేద్దామన్నారు. అవసరమైతే న్యాయపోరాటం చేద్దామని ఆయన ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారు. బిజెపి మత పిచ్చి రాజకీయాలు చేస్తోందని, ఎప్పటికప్పుడు బిజెపి చర్యలను తిప్పి కొట్టాలని నేతలకు సూచించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆమె స్థాయికి దిగజారి మాట్లాడారని కెసిఆర్ విమర్శించారు. మునుగోడు ఎన్నికల్లో బిజెపి అడ్రస్ గల్లంతవుతుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో విజయం టిఆర్‌ఎస్‌దేనన్న ఆయన... రెండో స్థానంలో కాంగ్రెస్,బిజెపి మూడో స్థానానికే పరిమితమవుతుందన్నారు. మునుగోడు సర్వేలన్నీ టిఆర్‌ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో 80 స్థానాలు టిఆర్‌ఎస్‌వేనన్నారు. రెండు గ్రామాలకో ఎమ్మెల్యేను ఇన్‌చార్జ్‌గా నియమించినట్లు చెప్పారు. 2022 సెప్టెంబర్ 17 నాటికి 75 సంవత్సరాల్లోకి అడుగిడుతున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈనెల 6,13,14 తేదీల్లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలోనే హైదరాబాద్‌లో జాతీయ స్థాయి దళిత సదస్సు నిర్వహిస్తామని,ఇందులో జాతీయ స్థాయి దళిత సంఘాల నేతలు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఈ దఫా కూడా సిట్టింగ్‌లకే సీట్లు ఇస్తామని, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికప్పుడు ఎన్నికలు జరిగితే టిఆర్‌ఎస్‌కే విజయావకాశాలు ఉన్నాయన కెసిఆర్... ఎన్నికల్లో పార్టీకి 72 నుంచి 80 సీట్ల దాకా వస్తాయని చెప్పారు.సర్వేలన్నీ కూడా టిఆర్‌ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయని ఆయన చెప్పారు.ఎమ్మెల్యేలు ఇక నుంచి తమ నియోజకవర్గాల్లో తిరుగుతూ ప్రజల సమస్యలుర తెలుసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న హామీలన్నీ నెరవేరుస్తామని, ఈ విషయంలో ఎవరూ కూడా నిరుత్సాహ పడొద్దని చెప్పారు. పేదలు ఇండ్లు కట్టుకోవడానికి ప్రతి కుటుంబానికి రూ.3లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని పేర్కొన్నారు. మునుగోడు అసెంబ్లీ ఉపఎన్నికలో కూడా టిఆర్‌ఎస్సే గెలుస్తుందని ఆయన చెప్పారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిస్తే, బిజెపికి దక్కేది మూడో స్థానమేనన్నారు. ఉప ఎన్నికలో బిజెపి అసలు పోటీలోనే లేదని తెలిపారు.

## వారం - వర్జ్యం

4-9-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
అష్టమి ఉ.7-22; త.నవమి తె.5-07
జ్యేష్ఠ రా.7-39
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** సాహస నిర్ణయాలు అమలు. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**వృషభం:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**మిథునం:** వ్యాపారులకు కొన్ని చోట్ల స్వల్ప నష్ట సూచనలున్నాయి.

**కర్కాటకం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని తెలుసుకుంటారు. ధన వృద్ధి.

**సింహం:** మొండి బకాయిలు వసూలు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**కన్య:** అనుకోని ధన లాభ సూచనలు. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది.

**తుల:** సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** క్రీడాకారులకు సానుకూలం. ఆశించిన ఫలితాలు ఉంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. సకాలంలో పనులు పూర్తి కావు.

**కుంభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ధన వృద్ధి.

**మీనం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. నూతన వ్యక్తులతో పరిచయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## రాష్ట్రంలో తాజా కేసులు 151

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు3:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 151 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,34,965పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 12,247మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74,05,597 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,29,410మంది కోలుకోగా (99.37శాతం) శనివారం 255 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 1189కు చేరింది.శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 61కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## తిరంగా ర్యాలీ

>> సందర్భంగా ఎంపి అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ సెప్టెంబరు నెల 17వ తేదీ హైదరాబాద్ సంస్థానం భారత్ దేశంలో విలీనమైన దినమని, కేంద్రం ఆ రోజును విమోచన దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ విమోచన కోసం అందరూ కలిసి పోరాటం చేశారని ఆయన తెలియజేశారు. కాగా సెప్టెంబరు నెల 17వ తేదీన జాతీయ సమగ్రత దినోత్సవాన్ని నిర్వహించాలని కోరుతూ, ఈ విషయమై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌లకు ఎంఐఎం పార్టీ తరుపున లేఖలు రాశామని ఎంపి అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు.

తెలంగాణ విమోచన కోసం హిందువులు, ముస్లింలు కలిసి పోరాటం చేశారని, తురేబాజ్ ఖాన్ వీరోచిత పోరాటం చేశారని ఆయన తెలియజేశారు. హైదరాబాద్ పాతనగరంలో సెప్టెంబరు 17వ తేదీన తిరంగా యాత్రను నిర్వహించనున్నామని, ఎంఐఎం నిర్వహించనున్న బహిరంగ సభలలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు పాల్గొననున్నారని ఎంపి అసదుద్దీన్ ఒవైసీ వెల్లడించారు. దారుసలాంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంఐఎంకు చెందిన పలువురు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా జైలులో ఖైదీ ఆత్మహత్య

**సంగారెడ్డి బ్యూరో సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా కందిలోని జిల్లా జైలులో గంధం అశోక్ అనే(36)అనే ఖైదీ శనివారం ఆత్మహత్య చేసుకున్నారు.ఒక హత్య కేసులో జీవిత ఖైదుశిక్ష అనుభవిస్తున్న అతను మనోవేదనకు గురై బ్యారక్‌లోని కిటికీకి తనవద్ద ఉన్న బెడ్‌శీట్‌తో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:03/09/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 358493
2nd Prize Rs.7000/- 94102
3rd Prize Rs.3500/-
19126 20574 34836 41302 44048
50215 63856 67998 97701 98072
4th Prize Rs.200/-
0631 0724 4230 5004 5949 6144 6482
6817 8716 8824
5th Prize Rs.100/-
0512 1547 3063 3426 3526 6996 7063
7855 8699 9992
6th Prize Rs.50/-
0126 1542 2915 3976 5448 7027 8909
0439 1554 2932 4011 5462 7033 8934
0563 1711 2968 4012 5576 7123 9189
0608 1719 2984 4058 5754 7245 9351
0842 1828 3011 4076 5829 7515 9409
0945 2162 3143 4081 6021 7852 9412
0947 2167 3481 4121 6069 8066 9598
1022 2175 3627 4145 6181 8200 9634
1355 2266 3731 4151 6376 8222 9815
1388 2434 3797 4355 6380 8272 9925
1409 2496 3820 4421 6395 8329
1413 2515 3866 4906 6432 8643
1422 2547 3872 5261 6523 8777
1498 2665 3884 5290 6680 8781
1500 2748 3968 5430 6911 8830

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 625747
2nd Prize Rs.7000/- 07342
3rd Prize Rs.3500/-
20420 20618 21264 22875 23415
37300 56831 77202 90019 93096
4th Prize Rs.200/-
0412 0647 1728 1957 2685 3781 7043
8383 8589 9714
5th Prize Rs.100/-
0356 0889 1053 2419 4319 4361 5860
6234 7638 8721
6th Prize Rs.50/-
0056 0896 2595 4453 6052 7416 8789
0101 1038 2601 4728 6147 7424 9103
0113 1207 2893 4730 6196 7520 9140
0171 1260 3060 4742 6407 7669 9147
0189 1333 3106 4747 6489 7961 9256
0324 1360 3302 4759 6512 8076 9266
0355 1398 3333 4835 6524 8120 9741
0437 1554 3703 4848 6703 8281 9783
0441 1611 4028 4927 6776 8309 9861
0465 1870 4071 5135 6900 8315 9874
0498 1901 4276 5465 7144 8434
0512 1971 4304 5702 7191 8690
0661 2362 4306 5784 7357 8723
0664 2363 4427 6011 7376 8731
0698 2371 4435 6014 7399 8748

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:03/09/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 782769
2nd Prize Rs.7000/- 73463
3rd Prize Rs.3500/-
01734 03830 04566 09530 10537
27276 33343 85345 95914 99454
4th Prize Rs.200/-
0425 2042 2844 5425 5624 6431 7032
7548 7995 8750
5th Prize Rs.100/-
0386 2044 3706 4005 4179 4756 6739
7141 8861 9601
6th Prize Rs.50/-
0069 1814 3460 4158 6033 7883 9286
0082 1825 3602 4183 6110 7970 9321
0101 1886 3627 4261 6570 8223 9329
0204 1985 3636 4540 6628 8353 9339
0273 2238 3759 4605 6733 8380 9502
0401 2255 3808 4669 6940 8388 9693
0416 2273 3846 4924 7108 8400 9740
0640 2411 3875 5093 7171 8435 9826
0667 2719 3896 5111 7176 8565 9859
0752 2747 3897 5218 7366 8907 9983
1058 2777 3978 5464 7498 8990
1355 3040 4014 5589 7630 9053
1459 3162 4016 5641 7778 9071
1638 3163 4056 5699 7825 9185
1692 3407 4081 5819 7857 9194

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 489168
2nd Prize Rs.7000/- 18851
3rd Prize Rs.3500/-
07252 11310 14743 55003 55593
57498 65366 79748 84522 98447
4th Prize Rs.200/-
0652 1158 1804 2286 3115 4784 6519
8071 9085 9907
5th Prize Rs.100/-
0505 0784 1473 4276 6247 7054 8793
8919 9074 9979
6th Prize Rs.50/-
0090 1425 2769 4404 6187 7811 9210
0163 1581 2859 4635 6262 8031 9238
0199 1666 3108 4967 6289 8142 9275
0222 1717 3131 5043 6467 8155 9432
0358 1944 3350 5051 6533 8219 9507
0374 1977 3376 5194 6648 8228 9548
0635 1990 3468 5263 6651 8241 9557
0684 2288 3584 5281 6741 8354 9772
0692 2293 3977 5365 6951 8443 9779
0799 2359 3992 5377 6998 8508 9963
1020 2382 4053 5408 7174 8546
1058 2583 4160 5749 7384 8550
1092 2591 4190 5755 7456 8687
1278 2686 4279 5781 7520 8768
1360 2765 4285 5869 7661 8951

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:03/09/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 143682
2nd Prize Rs.7000/- 40565
3rd Prize Rs.3500/-
01113 24291 32888 38980 49823
50729 71592 72375 74925 83693
4th Prize Rs.200/-
0655 0840 1045 1946 2992 5780 5899
7481 9346 9991
5th Prize Rs.100/-
0679 1332 2784 4782 4882 6147 6626
8771 9102 9669
6th Prize Rs.50/-
0018 1027 2342 3968 5308 7098 8715
0024 1293 2384 4119 5684 7284 8913
0078 1302 2415 4148 5717 7333 9198
0099 1312 2480 4222 5728 7534 9348
0103 1456 2486 4296 5731 7742 9630
0183 1510 2782 4301 5817 7769 9654
0266 1517 3116 4347 5858 7902 9713
0317 1579 3212 4440 5920 7966 9848
0322 1835 3214 4481 6057 8180 9851
0363 1947 3336 4520 6236 8285 9932
0447 2052 3354 4794 6252 8337
0630 2189 3503 4972 6356 8434
0838 2201 3712 5163 6366 8465
0928 2267 3759 5235 6763 8689
1025 2292 3881 5276 6856 8713

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 845735
2nd Prize Rs.7000/- 63997
3rd Prize Rs.3500/-
01686 14851 30657 40735 46365
46373 82585 83418 83937 84832
4th Prize Rs.200/-
0877 1444 3160 4258 7463 7501 8351
8477 8730 9263
5th Prize Rs.100/-
0522 1354 2033 2389 3982 5394 8392
9205 9343 9364
6th Prize Rs.50/-
0305 1779 3225 5036 6360 8150 8993
0330 1836 3313 5155 6386 8214 9208
0356 1859 3343 5320 6421 8230 9212
0424 1912 3366 5322 6452 8264 9373
0549 2176 3581 5338 6667 8282 9397
0570 2241 3702 5371 6722 8341 9456
1138 2245 3868 5474 6906 8408 9499
1149 2328 3911 5491 6990 8433 9641
1164 2344 4156 5552 7016 8475 9716
1468 2401 4192 5683 7094 8515 9854
1507 2450 4442 5716 7154 8842
1555 2849 4465 5727 7360 8846
1656 2900 4587 5790 7863 8915
1751 3032 4629 5860 7874 8968
1768 3121 4719 6063 7978 8973

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:03/09/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 975998
2nd Prize Rs.7000/- 64092
3rd Prize Rs.3500/-
00259 03896 16771 41431 47491
57384 67663 75467 77639 90019
4th Prize Rs.200/-
0058 1165 5310 5497 5752 6102 6808
7661 7850 8114
5th Prize Rs.100/-
0000 1428 3007 4364 4501 5309 6671
6921 7239 8167
6th Prize Rs.50/-
0021 1514 3326 5141 7045 7746 9120
0070 1565 3380 5153 7046 7922 9185
0106 1609 3566 5343 7051 7971 9191
0267 1727 3589 5351 7145 8143 9192
0369 1978 3715 5834 7209 8361 9225
0663 2032 3852 5920 7262 8586 9272
0717 2120 4133 6064 7318 8597 9364
0829 2417 4233 6288 7347 8661 9368
0874 2605 4357 6438 7417 8710 9601
0876 2645 4473 6449 7428 8823 9736
0978 2799 4553 6534 7505 8954
1131 2841 4697 6553 7513 8968
1176 2962 5009 6829 7524 8991
1204 3019 5017 6902 7570 8997
1457 3129 5034 7039 7699 9082

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 748349
2nd Prize Rs.7000/- 92355
3rd Prize Rs.3500/-
01955 03391 08639 16543 22446
22479 32339 32798 59729 67821
4th Prize Rs.200/-
0944 2201 3622 5349 5936 6604 6979
9074 9655 9845
5th Prize Rs.100/-
0182 1402 2688 2781 3370 4009 4431
4772 7904 9893
6th Prize Rs.50/-
0097 1190 2469 4305 5274 7049 9150
0333 1337 2578 4391 5449 7074 9198
0339 1430 2663 4568 5539 7109 9237
0350 1501 2841 4616 5892 7179 9288
0474 1794 2951 4734 5913 7306 9378
0513 1995 3216 4747 5981 7629 9562
0531 2005 3244 4884 5994 7752 9596
0702 2057 3270 4924 6006 7780 9699
0769 2106 3354 4975 6018 7902 9741
0881 2112 3469 5059 6067 8250 9843
0920 2126 3546 5061 6298 8662
0988 2145 3766 5176 6322 8665
1170 2287 4146 5226 6553 8677
1176 2438 4148 5270 6563 8795
1183 2466 4234 5272 6676 9079

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:03/09/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 422608
2nd Prize Rs.7000/- 27464
3rd Prize Rs.3500/-
03701 05699 26209 26286 26961
30197 44173 68945 72980 81016
4th Prize Rs.200/-
1261 1568 3264 3680 3836 4655 4736
7087 9534 9821
5th Prize Rs.100/-
0098 0186 4355 4431 5222 5330 6344
6627 9885 9985
6th Prize Rs.50/-
0067 1275 2329 4252 5835 7110 8882
0214 1437 2637 4365 5924 7134 8918
0245 1446 2745 4418 6086 7243 9095
0285 1478 2752 4468 6131 7476 9110
0359 1595 2946 4630 6136 7551 9327
0363 1656 2964 4748 6216 7656 9484
0461 1700 2969 4840 6343 7679 9511
0582 1713 3145 4945 6402 7795 9597
0645 1924 3260 5164 6488 7844 9683
0696 2039 3422 5234 6571 7988 9854
0820 2060 3458 5241 6686 8110
0878 2119 3490 5247 6767 8346
0922 2144 3506 5356 6796 8393
1035 2194 3545 5380 6834 8524
1180 2303 3843 5796 7007 8831

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 632613
2nd Prize Rs.7000/- 36150
3rd Prize Rs.3500/-
09584 23665 23697 28195 48682
58631 66918 76176 84000 94080
4th Prize Rs.200/-
0098 1111 2000 2573 6468 6820 7553
8193 8836 9730
5th Prize Rs.100/-
0004 3081 3416 3459 5470 5809 6309
6539 7081 9418
6th Prize Rs.50/-
0058 0729 2071 3687 5748 7137 8714
0091 0744 2090 3811 5757 7170 8743
0195 0781 2117 3827 5935 7268 9097
0243 1051 2133 3904 6032 7706 9359
0257 1052 2150 4071 6039 7715 9381
0368 1079 2443 4144 6097 7913 9417
0437 1102 2514 4336 6261 8047 9539
0481 1171 2599 4483 6359 8325 9816
0493 1254 2675 4502 6372 8353 9920
0514 1280 2713 4628 6434 8446 9984
0564 1355 3118 4864 6452 8479
0588 1569 3210 5047 6622 8545
0597 1769 3214 5176 6847 8568
0635 1792 3246 5214 6868 8601
0727 1835 3574 5591 6974 8655

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:03/09/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 583433
2nd Prize Rs.7000/- 48737
3rd Prize Rs.3500/-
15406 26654 37917 48836 59548
61215 61747 72300 83897 94308
4th Prize Rs.200/-
3583 5342 5696 6578 6841 7662 8385
8626 8876 9422
5th Prize Rs.100/-
5022 5481 5566 5940 6122 8320 8847
9280 9294 9906
6th Prize Rs.50/-
0085 1167 2701 3743 5065 6955 8940
0164 1251 2762 3747 5218 7234 8965
0211 1332 2862 3905 5323 7248 9042
0325 1621 2865 3910 5423 7387 9059
0475 1652 2957 3928 5839 7454 9063
0506 1735 3084 3993 5963 7492 9124
0534 1784 3160 4083 6337 7525 9275
0565 1881 3177 4106 6357 7815 9406
0598 1882 3299 4275 6576 7911 9555
0633 1955 3346 4312 6646 7949 9914
0728 1993 3381 4318 6657 7952
0745 2114 3434 4349 6733 7966
0776 2236 3564 4429 6809 8386
0911 2368 3677 4598 6892 8409
1140 2429 3687 4756 6953 8644

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 836934
2nd Prize Rs.7000/- 58945
3rd Prize Rs.3500/-
14166 25135 36326 47375 47515
58711 69941 71801 82842 93560
4th Prize Rs.200/-
0992 2319 2381 2470 3039 4386 6244
8605 8909 9771
5th Prize Rs.100/-
1454 1613 3691 3957 4318 4607 5033
5597 7431 8986
6th Prize Rs.50/-
0019 2026 3126 4347 5390 7421 8901
0029 2164 3161 4447 5540 7441 8907
0188 2265 3321 4591 5580 7566 9003
0397 2293 3426 4604 5718 7574 9038
0441 2344 3449 4763 5787 7653 9069
0587 2345 3659 4823 5866 7698 9098
0827 2373 3721 4867 5903 7754 9348
0993 2558 3814 5050 6710 7817 9394
1162 2573 3817 5138 6900 8141 9461
1245 2584 3822 5162 6906 8321 9846
1601 2649 3832 5206 6928 8334
1771 2688 4016 5216 6993 8364
1822 2778 4084 5262 7150 8445
1854 2913 4165 5366 7171 8707
1958 2965 4194 5386 7371 8855

## కలెక్టర్‌తో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవర్తించిన తీరు భయపెట్టింది

### ఐటి, పరిశ్రమ శాఖ మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్‌కు మంత్రి కెటిఆర్ అండగా నిలిచారు. కల్టెక్టర్‌తో కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవర్తించిన తీరు భయపెట్టిందన్నారు. బిజెపి నాయకుల ప్రవర్తనతో ఐఏఎస్ అధికారులు భయపడుతు న్నారన్నారు. ఈ వ్యవహారంలో కలెక్టర్ గౌరవప్రదమైన ప్రవర్తన కెటిఆర్ అభినందనలు తెలిపారు. కష్టపడి పనిచేస ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులను ఇలాంటి రాజకీయ నేతలు నిరుత్సాహపరుస్తున్నారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బిర్కూర్‌లో పర్యటనలో భాగంగా జరిగిన ఘటనపై మంత్రి స్పందిస్తూ కలెక్టర్‌కు మద్దతు నిలవడమే కాకుండా కేంద్రమంత్రి వ్యవహారంపై విమర్శలు గుప్పించారు.

## రేపటి నుండి చేపపిల్లల పంపిణీ

### ● మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్



**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా నీటి వనరుల్లో ఈ నెల 5వ తేదీ నుండి చేప పిల్లల పంపిణీ ప్రారంభమవుతుందని మత్స్య శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ తెలిపారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఈ సంవత్సరం 68 వేల కోట్ల రూపాయలతో 26,778 నీటి వనరుల్లో 88.53 కోట్ల చేప పిల్లలను విడుదల చేస్తామన్నారు. ముందుగా సీజనల్ చెరువుల్లో విడుదల చేయాలని సూచించారు. చేప పిల్లల పంపిణీని మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ పంపిణీని పర్యవేక్షించేందుకు మత్స్య మిత్ర యాప్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. చేప పిల్లలను సరఫరా చేసే వాహనం, ఎక్కడెక్కడ ఎన్ని వదిలారు తదితర వివరాలన్నింటినీ ఈ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీటన్నిం టిని పర్యవేక్షించేందుకు కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మార్గదర్శకాల ప్రకారం చేప పిల్లలు లేనట్లయితే తిరస్కరించాలని స్పష్టం చేశారు. జెడి స్థాయి అధికారులు వారికి కేటాయించిన జిల్లాల్లో వారంలో మూడు రోజులు పర్యటించి చేప పిల్లల పంపిణీని పర్యవేక్షిం చాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధార్‌సిన్హా తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబికి పట్టుబడిన ఎస్ఐకి జైలు శిక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తొమ్మిదేళ్ల క్రితం పది వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ఓ ఎస్ఐకి రెండు వేరు వేరు సెక్షన్ల కింద నాంపల్లిలోని ఎసిబి కోర్టు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించింది. ఎసిబి డిజి అంజనీ కుమార్ దీనికి సంబంధించిన వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు. 2013 జూన్ మూడవ తేదీన సైబరాబాద్ పరిధిలోని రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న కె.రాజేంద్ర ఓ కేసులో పోలీసు స్టేషన్‌లో వున్న వాహనాన్ని విడుదల చేసేందుకు ఫిర్యాదుదారుడు ఇర్షాద్ ఖురేషి అనే వ్యక్తి నుంచి పది వేల రూపాయల లంచం తీసుకున్నాడు. దీనిపై ముం దుగానే సమాచారం వుండడంతో ఎసిబి అధికారులు పక్కాగా వ్యవహరించి ఎస్ఐ రాజేంద్రను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి లంచం సొమ్మును జప్తు చేసి, రిమాండు కు తరలించారు. అనంతరం ఈ కేసుకు సంబంధించి ఎసిబి అధికారులు ఎసిబి కోర్టుకు ఛార్జిషీట్ సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన వాదప్రతివాదనలు తొమ్మిదేళ్ల పాటు సాగాయి. దీనిపై శుక్రవారం ఎసిబి కోర్టుల న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ అప్పటి ఎస్ఐ రాజేంద్రకు రెండు వేరు వేరు సెక్షన్ల కింద నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానాను విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుంది.

## హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ సిఎండిగా చౌబే

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** విద్యుత్ రంగంలో కీలకమైన ప్రభుత్వ యాజ మాన్యంలోని హైడ్రో పవర్ దిగ్గజం నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పిసి) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టరుగా యమునా కుమార్ చౌబె బాధ్యతలు నియమితులయ్యారు. ఈయన మూడు నెలల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఇప్పటి వరకూ సిఎండిగా పనిచేస్తున్న అభయ్ కుమార్ సింగ్ పదవీ విరమణ చేయడంతో ఈ పదవిని యమునా కుమార్ చౌబేకు అప్పగించారు. చౌబే ఖర్‌పూర్‌లోని ఐఐటి నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ చేశారు. 1985 సంవత్సరంలో జాతీయ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో సివిల్ విభాగంలో ప్రొబేషనరీ ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలాగే బుందేల్‌ఖండ్ సౌర్ ఉర్జా లిమిటెడ్ బోర్డులో ఛైర్మన్‌ను, చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్టు లిమిటెడ్‌లోను, రాటిల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ బోర్డులో నామినీ డైరక్టరుగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆయన హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎన్‌హెచ్‌పిసికి చెందిన చమేరా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులో కీలక బాధ్యతలను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా నేషనల్ హైట్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్‌లో డైరక్టరుగా అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నారు. కాంట్రాక్టులు, డిజైన్, ఇంజినీరంగ్, నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ నిర్మాణ ప్రాజెక్టులతో సహా వివిధ విభాగాల్లో 37 సంవత్సరాలకు పైగా పనిచేస్తూ కాన్సెప్ట్ నుండి కమీషనింగ్ వరకూ హైడ్రో ప్రాజెక్టు అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలోలన అపార అనుభవాన్ని సంపాదించినట్టు ఎన్‌హెచ్‌పిసి సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఇబ్రహీంపట్నం ఘటనపై ఫోర్సెనిక్ నివేదిక తర్వాతే తుది రిపోర్ట్

### ● బాధ్యులపై కఠినచర్యలకు సర్కారు సిద్ధం
### ● పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ఘటనపై నిష్పాక్షికంగా విచారణ చేపట్టినట్టు పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోరెన్సిక్ రిపోర్టు వచ్చాక ప్రభుత్వానికి తుది నివేదికను సమర్పిస్తామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 12 లక్షల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగాయన్నారు. అయితే మొదటిసారిగా దురదృష్టవ శాత్తు ఇబ్రహీంపట్నం సీహెచ్‌సీలో డీపీఎల్ సర్జరీ చేయించుకున్న వారిలో నలు గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఘటనకు కారకుఐన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీనివాసరావు తెలిపారు. ఆపరేషన్లు జరిగిన హాస్పిటల్ వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉండగా.. ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రామ్ ఫ్యామ్లీ వెల్ఫేర్ కమిషనర్ పరిధిలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో విచారణ నిష్పక్షపాతంగా జరగాలన్న ఉద్దేశంతో ఆ రెండు డిపార్ట్‌మెంట్ల హెడ్స్‌కి బదులు విచారణ అధికారిగా డైరక్టర్ ఆఫ్ హెల్త్‌గా ఉన్న తనకు బాధ్యతు అప్పగించడం జరిగిందన్నారు. చర్యలో భాగంగా ప్రాథమికంగా హాస్పిటల్ సూపరింటెండెంట్‌ను తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. సర్జరీలు చేసిన డాక్టర్‌కు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నోటీసులు ఇచ్చిందన్నారు. వైద్యుడి లైసెన్స్‌ను తాత్కాలికంగా రద్దు చేసిందని శ్రీనివాస్ తెలిపారు. క్యాంపుఓ పాల్గొన్న ప్రతి ఒక్కరినీ తాము విచారించినట్టు చెప్పారు. స్టెరిలైజేషన్‌లో జరిగిన లోపాల వల్లే బాధితులు ఇన్ఫెక్షన్‌కు గురైనట్టు ప్రాథమికంగా భావిస్తున్నట్టు డీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఫోర్సెనిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్‌ను ప్రభుత్వానికి, ప్రభుత్వ అనుమతితో మీడియాకు అందజేస్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు అవసరమైన నిబంధనలను రూపొందిస్తున్నారని చెప్పారు. ఘటనకు గల కారణాలను అన్వేషిస్తూనే బాధిత మహిళలకు ప్రభుత్వ అండగా నిలిచిందన్నారు. ముందు జాగ్రత్తచర్యలో భాగంగా వారిని నిమ్స్, అపోలో హాస్పిటల్లకు తరలించి ఉచితంగా చికిత్సను అందిస్తున్నామన్నారు. వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించేం దుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అక్కడ వైద్యాధికారులను నియమిం చిందన్నారు. చికిత్స పొందుతున్న వారంతా ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంగా ఉండగా.. ఇప్పటికే 12 మందిని డిశ్చార్జ్ చేశారన్నారు. మిగిలిన వాళ్లను కూడా ఒకటి, రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారని పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



## ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు అసోంఆర్టీసి నుంచి రూ. 151 కోట్ల ఆర్డర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అసోం రోడ్డు రవాణా సంస్థ నుంచి ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సుల కోసం లెటర్ ఆఫ్ అవార్డ్ అందుకుంది. ఈశాన్య రాష్ట్రాల నుంచి కంపెనీకి ఇదే తొఇ ఆర్డర్. ఔట్ రైట్ కొనుగోలు ప్రాతిపదికన ఈ ఆర్డర్ లభించింది. వచ్చే 9 నెలల్లో బస్సులను కంపెనీ డెలివరీ చేయనుంది. అలాగే ఐదేండ్ల పాటు బస్సుల మెయింటెన్స్ కూడా ఒలెక్ట్రానే చేయనుంది. ఈ 100 బస్సుల ఆర్డర్ విలువ రూ. 151 కోట్లు. ఈ సందర్భంగా ఒలెక్ట్రా గ్రీన్ టెక్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కెవి ప్రదీప్ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలు, అసోం నుంచి తొలిసారిగా ఆర్డర్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఆర్డర్‌తో దేశం నలుమూలల తమ బస్సులు నడుస్తున్నట్టు అవుతుందన్నారు. తమ బస్సులు ఇప్పటికే దేశీయ రోడ్లపై 5 కోట్ల కిలోమీటర్లకు పైగా నడిచి కార్బన్ కాలుష్యాలను గణనీయంగా తగ్గించగలిగాయన్నారు.

## కాణిపాకంలో బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన భక్తులు

**కాణిపాకం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధా రణంగా వారాంతపు రోజుల్లో ఆలయంలో తీవ్ర స్థాయిలో భక్తుల రద్దీ వుంటుంది. ఈమేరకు శనివారం వారాంతపు రోజు కావడంతో పాటు ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగు తుండడంతో ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాలనుండి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. అలాగే కాణి పాకం దేవస్థానంలో ప్రధాన ఆలయం కుంభాభిషేకం పూర్తయి స్వామివారి మూలవిరాట్ దర్శనం కల్పిస్తుండడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు స్వామివారికి మొక్కుబడులు తీర్చుకునేందుకు కాణిపాకం ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చారు. దీనితో ఉదయం నుండి రాత్రి వరకు భక్తజన సందోహంతో కాణిపాకం ఆలయం కిక్కిరిసింది.

## కీచక సైకాలజిస్టుకు 16 రోజుల జైలు



సైకలాజిస్టు నాగేష్ (ఫైల్)


**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అతని పేరు డాక్టర్ బి.పి నాగేష్. వయస్సు 42 సంవత్సరాలు. భార్య పిల్లలు కూడా ఉన్నారు. గుంటూరు జిల్లా ఈపూర్ సొంత స్థలం. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హాస్టల్‌లో వుంటు న్నాడు. మానసిక విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకుని ఈ విభాగంలో అనర్గళంగా ఉపన్యా సాలు ఇవ్వడంలో ఇతగాడు మంచి దిట్ట. హైదరాబాద్‌లోని అనేక పేరెన్నికగల కాలేజీల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తూ దండిగా సంపాదిస్తున్నాడు. అయితే ఇతగాడి విద్యా ర్హతలు, ఉద్యోగ వివరాలు బాగానే వున్నా వ్యవహారశైలి మాత్రం చండాలంగా వుండడం గమనార్హం. ఇంతకు ఇతగాడి చండాలపు పనుల గురించి చెప్పాలంటే తాను లె క్చరర్‌గా వెళ్లే కాలేజీలలో అమ్మాయిలు, మహిళల వద్దకు వెళ్లి తన సెల్‌ఫోన్ నంబర్ ఇచ్చి మానసిక అంశంలో ఏదైనా అనుమానాలు వుంటే తనను సంప్రదించాలని, అన్ని వివరాలు చెబుతానని, అనుమానాలు తీరుస్తానని నమ్మబలికేవాడు. నాగేష్ చెబుతున్న మాటలను నమ్మిన వంద మందికిపైగా అమ్మాయిలు, వివాహితలు ఇతని కి ఫోన్ చేస్తే సెక్స్ చాటింగ్ చేయడంతో పాటు వారితో అసభ్యంగా మాట్లాడేవాడు. దీంతో మహిళలు, అమ్మాయిలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యేవారు. అయినా ఇత గాడి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో కొందరు బాధితులు షీ బృందాలకు ఫిర్యాదు చేశారు. దీనిపై నిఘా వుంచిన సిటీ షీ బృందాల అధికారులు పక్కాగా వ్యవహా రించి కీచక సైకాలజిస్టు నాగేష్ ఆటకట్టించారు. ఇతగాడి శృంగారలీలల వ్యవహారానికి సంబంధించిన ఛాటింగ్ వివరాలను సేకరించారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా దీనిపై విచారించిన న్యాయస్థానం కీచక సైకాలజిస్టు నాగేష్‌కు 16 రోజుల జైలు శిక్షతో పాటు జరిమానాను విధించింది. షీ బృందాలు ఏ ర్పాటైన తరువాత ఒక లెక్చరర్ స్థాయి వ్యక్తికి జైలు శిక్ష పడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ ఘటనపై సిటీ అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఏ. ఆర్ శ్రీనివాస్ స్పందిస్తూ మహిళలు తమపట్ల జరిగే వేధింపుల విషయంలో ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. ఇలా ఫిర్యాదు చేసినపుడే నేరగాళ్లకు శిక్షలు పడతాయని ఆయన తెలిపారు.

## సమస్యలను పక్కదారి పట్టిస్తున్న టిఆర్ఎస్, బిజెపి

### ప్రజల దృష్టి మరల్చేందుకు వారి డ్రామాలు: కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వాలు దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేందుకు పోటీ పడుతున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. రెండు ప్రభుత్వాల మధ్య బొమ్మల పంచాయతీ తప్ప అభివృద్ధి కనిపించడం లేదన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రేషన్ షాపుల్లో నేతల బొమ్మలు కాదని, జిఎస్‌టి బొమ్మలు పెట్టాలన్నారు. ప్రజలపై ఈ ఎనిమిది సంవత్సరాలలో జిఎస్‌టి ద్వారా 3లక్షల కోట్ల భారం పడిందన్నారు. జిఎస్‌టి వల్ల ప్రజ.లకు పన్నుల భారం తప్పితే మరో ప్రయోజనం లేదన్నారు. రైతు బంధు సాకుతో ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలిన్నింటిని ఆపేశారన్నారు. 2014 ముందున్న వాటిని నిలిపివేసి పేర్లు మార్చి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. హైదరాబాద్ విలీనంపై మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కే ఉందన్నారు. సిబిఐని రాష్ట్రాల్లోకి అనుమతించ వద్దని అనడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. సిబిఐ విచారణ వద్దంటే రాష్ట్రంలో సిఐడి విచారణ కూడా జరగవద్దన్నారు. టిఆర్ఎస్, బిజెపిలు ప్రజా సమస్యలను పక్కన పెట్టి రేషన్ కార్డులపై బొమ్మలపై కొట్లాడుతూ ప్రజల దృష్టిమరల్చేందుకు ఈడ్రామాలు అన్నారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తారని తాను భావించడం లేదన్నారు.

## మాదాపూర్ ఎస్ఐకి రెండేళ్ల జైలు శిక్ష



ఎస్ఐ రాజేంద్ర

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజేంద్రకు కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. గతంలో లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఐ రాజేంద్రను దోషిగా తేలి్చన కోర్టు తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది. రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 5వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్‌లో రాజేంద్ర ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా 2013లో రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐగా విధులు నిర్వహించే సమయంలో రాజేంద్ర లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఓ వ్యక్తి వద్ద నుంచి 10వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా రాజేంద్రను పట్టుకున్నారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ మీద అకస్మాత్తుగా దాడులు నిర్వహించిన ఏసిబి అధికారులు బాధితుడి నుంచి తీసుకున్న డబ్బును రాజేంద్ర వద్ద నుంచి రికవరీ చేశారు. అనంతరం ఏసిబి అధికారులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దఖలు చేశారు. నాడు ఎస్ఐ రాజేంద్రను సైబరాబాద్ కమీషనర్ సస్పెండ్ చేయగా, కొన్ని రోజుల అనంతరం తిరిగి రాజేంద్ర విధుల్లో చేరాడు. ప్రస్తుతం ఎస్ఐ రాజేంద్ర మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఏసిబి అధికారులు దఖలు చేసిన చార్జిషీట్ మీద విచారణ చేపట్టిన కోర్టు తాజాగా ఈ కేసుపై తీర్పును వెలువరించింది. లంచం తీసుకున్న రాజేంద్రను దోషిగా పేర్కొంటు రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 5వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. లంచం తీసుకున్న కేసులో కోర్టు ఓ ఎస్ఐకి జైలు శిక్ష విధించడం సంచలనంగా మారింది.

## పాత కక్షలతో తండ్రీకొడుకుల అపహరణకు కుట్ర



కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి



పరారీలో ఉన్న లంక మురళీకృష్ణ

### కిడ్నాప్ చేసిన కొడుకుని తీవ్రంగా కొట్టిన వైనం
### కిడ్నాప్ సూత్రధారి గడ్డిఅన్నారం కార్పొరేటర్
### కార్పొరేటర్‌సహా పదిమంది అరెస్టు.. మరో ఐదుగురు పరార్

**హైదరాబాద్ (ఎల్.బి. నగర్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పాతకక్షల నేపథ్యంలో యువకుడిని కిడ్నాప్ చేసిన ఘటనలో ఓ కార్పొరేటర్‌తోపాటు మరో 9మందిని పోలీసులు అదుపులోకి తీసుకోగా మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారు. అపహరణ జరిగిన 24 గంటల్లోపే పోలీసులు కిడ్నాపర్లను పట్టుకు న్నారు. ఈ ఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గడ్డిఅన్నారం డివిజన్ పిఅండ్‌టి కాల నీలో నివాసం ఉండే మాజీ రౌడీషీటర్ లంక లక్ష్మీనారాయణతో గత యేడాది కాలంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి(38) మధ్య విభేదాలు తలెత్తాయి. లంక లక్ష్మీనారాయణ స్థానిక కార్పొరేటర్‌పై అనేక ఆరోప ణలు చేస్తుండడంతో వీరి మధ్య గొడవలు మొదలయ్యాయి. కాగా లంక లక్ష్మీనారాయణకు తన తమ్ముడు లంక మురళీకృష్ణ మధ్య ఆస్తి తగాదాలు కూడా ఉన్నాయి. దీంతో మురళికృష్ణ కార్పొరేటర్ ముఖ్యఅనుచరుడు బిజెపి నాయకుడు శ్రవణ్‌ను కలిసి ఆస్తి తగాదా సెటిల్ చేయాలని కోరడంతో ఈ విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లాడు. దీంతో కార్పొరేటర్, శ్రవణ్ కలిసి లంక లక్ష్మీ నారాయణను కిడ్నాప్‌నకు కుట్ర చేశారు. అందులో కుట్రలో భాగంగా తన స్నేహితుడు, వనస్థలిపురానికి చెందిన పునీత్‌తివారి(32)తో కలిసి పథకం రూపొందించారు. అన్ని ఖర్చులు, ఏర్పాట్లు తానే చూసుకుంటానని పునీత్‌తివారికి కార్పొరేటర్ తెలిపాడు. దీంతో పునీత్‌తివారి తన స్నేహితులతో కలిసి వనస్థలి పురంలో కిడ్నాప్‌కు సంబంధించి ప్రణాళిక రూపొందించుకున్నారు. ఈనెల 1న సాహెబ్‌నగర్‌లో మద్యం సేవించారు. అర్ధరాత్రి స్విఫ్ట్, ఆల్టో కార్లలో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు లంక లక్ష్మీనారాయణ నివాసానికి వచ్చి ఆయన కొడుకు లంక సుబ్రహ్మణ్యం తన స్నేహితులతో కలిసి ఇంటివద్ద వినాయక మండపం వద్ద మాట్లాడుతున్నారు. అక్కడికి వచ్చిన వ్యక్తులు లక్ష్మీనారాయణతో మాట్లాడా లని చెప్పడంతో తన తండ్రి నిద్రపోతున్నాడని, ఇంత అర్ధరాత్రి ఏంపని ఉందని సుబ్రహ్మణ్యం వారిని ప్రశ్నించాడు. చౌరస్తా వద్ద గొడవ జరుగుతోందని చెప్పడంతో తన స్నేహితులను సుబ్రహ్మణ్యం అక్కడికి పంపించాడు. వాళ్లు వెళ్లగానే గుర్తుతెలియని వ్యక్తులు సుబ్రహ్మణ్యంను బలవంతంగా కారులోకి తోసేసి కొట్టుకుంటూ తీసుకువెళ్లారు. దుండగులు మునగనూరు, హయత్‌నగర్ ఇతర ప్రాంతాల్లో తిప్పుకుంటూ సుబ్రహ్మణ్యంను తీవ్రంగా కొట్టారు. అనంతరం నల్గొండ జిల్లా చింతపల్లికి తీసుకువెళ్లారు. లంక లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి చింతపల్లిలో ఉన్న కిడ్నాపర్లను పట్టుకొని సుబ్రహ్మ ణ్యంను కాపాడారు. రెండు రోజులుగా విచారణ చేపట్టిన పోలీసులకు కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ప్రధానసూత్రధారి అని పోలీసులు నిర్ధారించారు. కార్పొ రేటర్‌తోపాటు పునీత్‌తివారీల వద్ద ఉన్న సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని ఆధారాలను సేకరించినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కార్పొరేటర్‌తోపాటు పునీత్‌తివారి, వనస్థలిపురం శారదనగర్‌కు చెందిన పోతబోయిన మంజునాథ్ అలియాస్ చింటూ (24), సచివాలయనగర్‌కు చెందిన ఐటీ రిక్రూట్‌మెంట్ ఉద్యోగి పాలపర్తి రవి (38), ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఖండాల పవన్‌కుమార్ అలియాస్ పవన్ (24), ప్రశాంత్‌నగర్‌కు చెందిన రావుల హేమంత్(23), గాంధీనగర్‌కు చెందిన రేవల్లే చంద్రకాంత్(24), విశాఖ పట్నం మధురవాడ అయ్యప్పనగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బాలివాడ ప్రణీత్ (25), విశాఖపట్నం గాంధీనగర్ కాలనీకి చెందిన కుంభగారి కార్తీక్(25), అల్వాల్ సిటిజెన్‌కాలనీకి చెందిన మెరుపోజు రవివర్మ(24)లను పోలీసులు అరెస్టు చేశారు. లంక లక్ష్మీనారాయణ సోదరుడు మురళీకృష్ణ, శ్రవణ్, మహేష్, మారుతి, సాయికిరణ్ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా పునీత్‌తివారి, రవివర్మ, కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, హేమంత్, కోటేశ్వర రావు మరికొందరిపై మరో కిడ్నాప్ వ్యవహారంలో సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఆగస్టు 28న కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పరారీలో ఉన్న వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

### తీవ్రగాయాలతో సుబ్రహ్మణ్యం

కిడ్నాప్‌నకు గురైన సుబ్రహ్మణ్యం తీవ్రగాయాలతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కిడ్నాప్ వ్యవహారాన్ని బాధితుడు సుబ్రహ్మణ్యం మీడియాకు వివరించారు. కిడ్నాపర్లు బట్టలు ఊడదీసి చంపేస్తానని కత్తితో బెదిరిస్తూ విచక్షణారహితంగా కొట్టారని తెలిపారు. రవివర్మ అనే వ్యక్తి తన షూస్ లేస్‌తో కాళ్లను కట్టేసి కర్రలతో చితకబాదారని వాపోయారు. 16 యేళ్ల బాలికను తండ్రీకొడుకులు రేప్ చేశారని చెప్పాలంటూ వీడియో రికార్డు చేశారని, తన తండ్రిపై పోలీస్‌స్టేషన్లో కేసు పెట్టాలని బెదిరించినట్లు తెలిపాడు. వెంటనే ఇల్లు ఖాళీ చేసి 15రోజుల్లో వెళ్లపోకపోతే చంపేస్తామని హెచ్చరించారన్నారు. మట్టపల్లి కొండ వద్ద స్నానం చేశాక తడిబట్టలపై నుంచే చితకబాదారని, అమ్మవారికి నర బలి ఇచ్చేందుకు మొద్దు, కత్తి ఏర్పాటు చేశారని తెలిపారు. సమయానికి ఎస్ఓటి పోలీసులు రాకుంటే నా ప్రాణం పోయేదని పోలీసులకు ధన్యవాదాలు తెలిపాడు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
"ఇ"నిట్ నెం. 16/E-in-C(R&B),SR&CRN/CRN/2022-23 తేదీ:01.09.2022
(1)"ఇ"నిట్ నెం. 16/E-in-C(R&B), SR & CRN/CRN/2022-23, Dt:01.09.2022 క్రింద రంగారెడ్డి జిల్లా E-in-C(R&B), రాష్ట్ర రహదారులు & CRN వారి పరిధిలో నాన్-ప్లాన్ క్రింద ఒక రోడ్డు పని (మొదటి పిలుపు)నకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. (2) టెండరుదారులు టెండరు షెడ్యూళ్ళను మరియు మరిన్ని వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 15.09.2022న సా.3.30గం.ల వరకు.
సం/-.ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B)తరపున, రాష్ట్ర రహదారులు &CRN.
DIPR.No.1476–DP/CL/Advt/1/2022-23 తేదీ:03.09.2022

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం.24/2022-23/ABD/DB/NIT/580 తేదీ: 03.09.2022
1. అసెంబ్లీ బిల్డింగ్ డివిజన్ బషీర్‌బాగ్ హైదరాబాద్ యొక్క R&B శాఖలో బ్యారికేడింగ్ M.S యాంగిల్ మరియు పైప్ సంబంధిత సామాగ్రికి మరమ్మతుల ఏర్పాటు. ECV రూ.8,06,752/-. డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 03.09.2022 మ.12.30గం. డౌన్‌లోడ్ ముగింపు తేది: 04.09.2022 మ.2.00గం. బిడ్ తెరచు తేది: 04.09.2022న మ.2.30గం. నుండి. ఇంజనీర్, T.A రవీంద్రమోహన్., B.E email: ee abd@yahoo.com ఫోన్ నం. 040-29700814/ సెల్ నం. 94408113. తదుపరి వివరాలు @ 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR.No.1475-DP/CL/Advt/1/2022-23 తేదీ: 03.09.2022

శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం
దేవాదాయ - ధర్మాదాయ శాఖ
7 హిల్స్ ప్రక్కన, నిజాంపేట్ రోడ్, కూకట్‌పల్లి మం॥, మేడ్చల్ జిల్లా
కొబ్బరికాయలు మరియు పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు కొరకు బహిరంగ వేలం ప్రకటన
ఒక సంవత్సరం కాలపరిమితి బహిరంగ వేలం తేది: 16.09.2022 నుండి తేది: 15.09.2023 వరకు దిగువ తెలుపబడిన లైసెన్స్ హక్కుల నిమిత్తం బహిరంగ వేలము కోరడమైనది. ఎస్.నెం.1) వేలముల వివరములు: కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి, ధరావత్తు: 25,000/-, తేది: 15.09.2022, గురువారం రోజున ఉ.గం.10.30 ని॥లకు ఆలయ మండపం నందు బహిరంగ వేలము జరుగును. కావున ఆసక్తి గలవారు షరతులకు లోబడి వేలములో పాల్గొనగలరు. పూర్తి వివరములకు దేవాలయంలో సంప్రదించగలరు. ఫోన్: 9989942982, 9502669036.
సం/- శ్రీమతి యు. అరుణ కుమారి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, దేవాదాయ -ధర్మాదాయ శాఖ,
DIPR.No.6373-PP/CL/Advt/1/2022-23, తేది: 03.09.2022 7 హిల్స్ ప్రక్కన, నిజాంపేట్ రోడ్, కూకట్‌పల్లి, మేడ్చల్ జిల్లా

తెలంగాణ ప్రభుత్వం
ఘట్‌కేసర్ మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా.
Lr.No.MCG/E1/51/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేదీ:03.09.2022
ఘట్‌కేసర్ మునిసిపల్ కౌన్సిల్‌లో, 2022-23 మునిసిపల్ సాధారణ నిధుల క్రింద రూ.3.00 లక్షలతో అభివృద్ధి పనులు (1పని) చేపట్టడానికి నమోదిత కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం https://tender.telangana.gov.in పై ఆన్‌లైన్ టెండర్లు ఇందుమూలముగా కోరబడుతున్నవి. దిగువ పేర్కొన్న తేదీల షెడ్యూలులో సైట్ దర్శించవచ్చును. 1. బిడ్ ప్రారంభం: 03.09.2022 ఉ.10.00గం. వద్ద. 2. బిడ్ ముగింపు: 05.09.2022 ఉ.11.00గం. వద్ద. 3. బిడ్ మదింపు : 05.09.2022 ఉ.11.01గం. ఏ ఇతర వివరాలకైనా మీరు క్రింది సంతకందారుని కార్యాలయవేళలలో సంప్రదించవచ్చును.
DIPR.No.6365–PP/CL/Advt/1/2022-23 తేదీ:03.09.2022 సం/-.కమిషనర్, ఘట్‌కేసర్ మునిసిపాలిటీ.

मौलाना आज़ाद नेशनल उर्दू यूनिवर्सिटी مولانا آزاد نیشنل اردو یونیورسٹی
MAULANA AZAD NATIONAL URDU UNIVERSITY
(A Central University established by an Act of Parliament in 1998)
Gachibowli, Hyderabad – 500 032.
(Accredited "A" Grade by NAAC)
హైదరాబాద్‌లో ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మరియు ఒక కంప్యూటర్ ప్రోగ్రామర్ నియామకానికి షార్ట్-టెరమ్ కంట్రాక్చుయల్ పద్ధతిపై వాక్-ఇన్-ఇంటర్వ్యూ
పై నియామకాలకు పై పద్ధతిపై అర్హులైన వ్యక్తుల నుండి సర్వీస్‌లను అద్దె ప్రాతిపదికన యూనివర్సిటీ ప్రతిపాదిస్తోంది.
వాక్-ఇన్-ఇంటర్వ్యూ యొక్క తేదీ, మరియు సమయం : 12వ సెప్టెంబరు 2022 సోమవారం ఉ.10.30గం. వద్ద (రిపోర్టింగ్ సమయం: ఉ.9.15గం.)
స్థలం : యూనివర్సిటీ అతిథి గృహం, MANUU, గచ్చిబౌలి క్యాంపస్, హైదరాబాద్. విద్యార్హత, అనుభవం, వయస్సు వగైరాల వంటి ముఖ్యమైన వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ www.manuu.edu.in ను దయచేసి దర్శించండి.
తేదీ : 02.09.2022 రిజిస్ట్రార్

भारतीय खाद्य निगम | FOOD CORPORATION OF INDIA
16-20, బారాఖంబా లేన్, న్యూఢిల్లీ-110001
Azadi Ka Amrit Mahotsav
నియామక ప్రకటన
దేశం యొక్క ఆహార భద్రతకు భరోసాను ఇస్తున్న అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI) దేశవ్యాప్తంగా విస్తరించియున్న అన్ని డిపోలు మరియు కార్యాలయాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు నిర్దేశపరచబడిన అర్హతలు, వయస్సు, అనుభవం మొ॥లగు వానిని సంతృప్తిపరచు అర్హత గల అభ్యర్థుల నుండి జోన్‌ల వారీగా నాన్-ఎగ్జిక్యూటివ్‌ల నియామకం కోసం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులను ఆహ్వానించుచున్నది.
1. అభ్యర్థులు FCI వెబ్‌సైటు యొక్క ప్రధాన పేజీ క్రింద గల "కరెంట్ రిక్రూట్‌మెంట్"లో దరఖాస్తు చేయవలెను. ఇందుకోసం FCI వెబ్‌సైటు https://fci.gov.in కి వెళ్లవలెను.
2. అర్హతా నియమావళి, రిజర్వేషను, వయస్సు మొ॥లగు వాటి కొరకు అభ్యర్థులు తేది 03.09.2022 నాటి 'ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్‌లో ప్రచురించబడిన సవివర ప్రకటనను లేదా FCI వెబ్‌సైటు https://fci.gov.in ను చూడవచ్చును.
3. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ఫారం సమర్పణ 06.09.2022న ఉ.10.00 గం.ల నుండి ప్రారంభమవుతుంది, ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది 05.10.2022న 16.00 గం.లుగా ఉంటుంది.
राष्ट्र के खाद्य सुरक्षा प्रहरी

# ప్రాణాలు హరిస్తున్న ఆపరేషన్లు!

సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తారు. అలా నిర్వహించిన అనంతరం ఎవరైతే ఆపరేషన్లు చేయించుకున్నారో.. వారి దగ్గరకు ఏఎన్ ఎంలు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటారు. ఇక్కడ కూడా ఆపరేషన్ అనంతరం ఏఎన్ఎంలు మరణించిన వారి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోగా.. వారికి వాంతులు, విరేచనాలు కావడంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. ఇబ్రహీంపట్నంలో ప్రత్యేకంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపును ఆగస్టు 25న నిర్వహిం చగా.. ఆగస్టు 26న చేవేళ్లలోనూ.. ఆగస్టు 27న మరోప్రాంతంలో కూడా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో ఆప రేషనున నిర్వహించిన వైద్యుడే ఇక్కడ కూడా ఆపరేషన్లను నిర్వహించారు. అయితే ఆ రెండు ప్రాంతాల్లోనూ



ఎటువంటి ఘటనలు జరగలేదు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్స్ జరిగిన తీరును.. పరిస్థితులను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి విచారణ కమిటీ తన నివేదికను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు సంబంధించిన టార్గెట్లను సైతం వైద్య, ఆరగ్య శాఖ తొలగించింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై రాష్ట్రంలో అవగాహన పెంచిన వైద్య, ఆరోగ్య శాఖ స్వచ్ఛందంగా వచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేలా చైతన్యం తీసుకొచ్చారు.

**నాగమణీంద్ర పల్లాపు**

పిల్లలు పుట్టకుండా చేయించుకునే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందారు. ఆగస్టు 25న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం(కమ్యూనిటీ హెల్త్ సెంటర్)లో జరిగిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందడంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటించింది. ఘటనపై పూర్తి విచారణ జరిపి వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని వైద్య, ఆరోగ్య శాఖను ఆదేశిస్తూ పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు నేతృత్వంలో 5 మంది సభ్యులతో విచారణ కమిటీని నియమించింది. విచారణ కమిటీ తన నివేదిక ఇచ్చేలోగా.. మరణించిన బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల నష్టపరిహారం అందించడమే కాకుండా వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని.. వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువును చెప్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రభుత్వం ఏమి ప్రకటించినా.. మరణించిన వారిని తీసుకురాలేదు కదా అని బాధిత కుటుంబాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మహిళలు మరణించడం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరగలేదు. దేశంలో ఇప్పటి వరకు ఒక్కసారి మాత్రమే ఝార్ఖండ్ రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగిన తరువాత మహిళలకు ఇన్ఫెక్షన్ అయి 13 మంది మరణించారు. దేశంలో ఇది మినహా ఇప్పటి వరకు కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మరణించి దాఖలాలు లేవని వైద్యులు చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాంటి ఘటనలు జరగలేదు. సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలోనూ ఎవరూ చనిపోలేదని వైద్యులు చెబుతున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది. వారం రోజుల్లో నివేదికను ఇవ్వాలని ఆదేశించింది. ఇబ్రహీంపట్నం ఘటనపై నిష్పాక్షిక విచారణ ఫోరెన్సిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్ విడుదల చేస్తామని కమిటీని లీడ్ చేస్తున్న పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 12 లక్షల కుటుంబ నియంత్రణ



ఆపరేషన్లు జరిగాయన్నారు. రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఇందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఫోర్సెనిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్‌ను ప్రభుత్వానికి, ప్రభుత్వ అనుమతితో మీడియాకు అందజేస్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కుటుంబ సంక్షేమం కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. కమిటీ ఇప్పటికే విచారణను పూర్తి చేసి తన నివేదికను రూపొందించినట్టు తెలిసింది. ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది. కమిటీ విచారణలో భాగంగా ఆపరేషన్ జరిగిన ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఘటన జరిగిన రోజున విధుల్లో ఉన్న సిబ్బందిని విచారించింది. అలాగే ఆపరేషన్ చేసుకున్న వారితో మాట్లాడింది. మరణించిన వారి కుటుంబ సభ్యులతో కూడా విచారణ కమిటీ సభ్యులు మాట్లాడారు. ప్రస్తుతం కొందరు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా వారితో కూడా కమిటీ సభ్యులు మాట్లాడి వివరాలను సేకరించారు. అయితే ఆపరేషన్ చేసిన తీరు ఆపరేషన్ థియేటర్ పరిస్థితులు.. అక్కడ ఉండాల్సిన పరికరాల స్టెరిలైజేషన్‌పై అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో కమిటీ వాటిపై దృష్టి పెట్టింది. కమిటీ విచారణలోఆపరేషన్ జరిగిన థియేటర్‌లో సఫ్లోఫోకస్ అనే బ్యాక్టీరియా ఫామై నట్టు కమిటీ ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్టు తెలిసింది. మరణించిన నలుగురికి ఈ బ్యాక్టీరియాతో ఇన్ఫెక్షన్ అయినట్టు కమిటీలోని వైద్యులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ఈ ఇన్ఫెక్షన్ సోకలేదని కమి టీ గుర్తించినట్టు సమాచారం. అయితే సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ప్రత్యేక క్యాంపులను నిర్వహి స్తారు. అలా నిర్వహించిన అనంతరం ఎవరైతే ఆపరేషన్లు చేయించుకున్నారో వారి దగ్గరకు ఏఎన్ఎంలు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటారు. ఇక్కడ కూడా ఆపరేషన్ అనంతరం ఏఎన్ఎంలు మరణించిన వారి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులును తెలుసుకోగా వారికి వాంతులు, విరేచనాలు కావడంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. ఇబ్రహీంపట్నంలో ప్రత్యేకంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపును ఆగస్టు 25న నిర్వహించగా.. ఆగస్టు 26న చేవేళ్లలోనూ ఆగస్టు 27న మరోప్రాంతంలో కూడా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్లు నిర్వహించిన వైద్యుడే ఇక్కడ కూడా ఆపరేషన్లను నిర్వహించారు. అయితే ఆ రెండు ప్రాంతాల్లోనూ ఎటువంటి ఘటనలు జరగలేదు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్స్ జరిగిన తీరును.. పరిస్థితులను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి విచారణ కమిటీ తననివేదికను సిద్ధం చేసినట్టుతెలుస్తోంది. తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు సంబంధించిన టార్గెట్లను సైతంవైద్య, ఆరోగ్య శాఖ తొలగించింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై రాష్ట్రంలో అవగాహన పెంచిన వైద్య, ఆరోగ్య శాఖ స్వచ్ఛందంగా వచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేలా చైతన్యం తీసుకొచ్చారు. అయితే సాధా రణంగా నిర్వహించే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లతోపాటు ప్రత్యేకంగా క్యాంపులను ఏర్పాటు చేసివాటిల్లో ఆపరేషన్లను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి ప్రత్యేక క్యాంపునే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. అయితే సాధారణంగా ఇలాంటి ప్రత్యేకక్యాంపులను ఏర్పాటు చేస్తే ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించి వారిని ఆపరేషన్‌కు ఒప్పించి తీసుకొని వస్తారు. ఆగస్టు25న కూడా అలాగే ఇష్టపూర్వకంగానే ఆపరేషన్ చేయించుకోవడానికి వచ్చిన మహిళలుఉన్నారు. ప్రత్యేక క్యాంపు రోజు 34 మందికి ఆపరేషన్లు చేశారు. ఆపరేషన్లు చేసిన అనంతరం అందరూ కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా సాధారణంగానే ఇళ్లకు వెళ్లిపోయారు. ఇంటికి వెళ్లిన తరువాత కొందరికి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. దీంతో వారు ప్రైవేటు హుటాహుటినా ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో రెండు రోజులు చికిత్స పొందుతూ ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరో ఇద్దరు మరుసటి రోజు మరణించారు. దీంతో ప్రభుత్వంవెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించడంమిగిలిన వారికి వైద్య చికిత్సలు అందించడానికి చర్యలుతీసుకుంది. దీంతోపాటు ప్రజారోగ్య సంచాలకుడి నేతృత్వంలో విచారణ కమిటీని సైతం నియమించింది. కమిటీతన విచారణను దాదాపు పూర్తి చేసింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారిలో లక్షలో ఒకరు, ఇద్దరికి అయి ఫెయిలై తిరిగి పిల్లలు పుట్టేసందర్భాలు ఉంటాయి తప్పఆపరేషన్ వికటించిన సందర్భాలు లేవు. కానీ ఇబ్రహీంపట్నం క్యాంపులో నిర్వహించికుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మరణించడం చాలాదురదృష్టం. ఆపరేషన్లు వికటించడంపై పలుఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ●

---

బీహార్

# గంట కట్టేదెవరు?

**ఎ.వి.వి ప్రసాద్**

ఒకవంక దేశమంతా వినాయక చవితి వేడుకల్లో మునిగితేలుతున్నవేళ.. గత బుధవారం ఒక ప్రత్యేక అతిథి పట్నాలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇంటికి వచ్చారు. ముందే ప్రకటించిన పర్యటన కావడంతో ఆ అతిథికి స్వాగత సత్కారాలు చాలా ఘనంగానే లభించాయి. పట్నాలో చాలాచోట్ల ఆ అతిథికి స్వాగతం పలుకుతూ భారీ హోర్డింగ్‌లు కూడా వెలిసాయి. ముఖ్యమంత్రితోపాటు డిప్యూటీ సిఎం తేజస్వి యాదవ్, జెడియు, ఆర్‌జెడి నాయకులు ఆ అతిథికి పూలమాలలతో, శాలువలతో భారీగానే ఆదరాభిమానాలను ప్రదర్శించారు ఆయనే తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్. గల్వాన్ లోయలో అమరులైన ఐదుగురు సైనికుల కుటుంబాలకు, సికిందరాబాద్ అగ్నిప్రమాదంలో మరణించిన 12 మంది బీహార్ కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడానికి సిఎం కెసిఆర్ పట్నావచ్చారు. ఆయన పర్యటన వెనుక ప్రధాన ఉద్దేశంఅదే. అయితే ఆ పర్యటనను తన 'రాజకీయ మిషన్'కు సహజంగానే చాలా బాగా ఉపయోగించుకున్నారు ఆయన. ఆర్థిక సాయం పంపిణీ తర్వాత నితీష్‌తో కలిసి కెసిఆర్ నిర్వహించిన 'మీడియా మీట్' దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడానికి మళ్లీ బాగానే ఉపయోగించింది. ఆ సమావేశంలో కెసిఆర్ చేసిన కొన్ని ప్రకటనలు మళ్లీ పెద్ద సంచలనమే సృష్టించాయి. ఆయనకు కావలసింది కూడా అదే. అయితే నితీష్‌కు అది కొంచెం ఇబ్బందిగానే కనిపించింది. కెసిఆర్ తాను చేయదలచిన ఆర్థిక సాయం అందించి వెళ్లిపోతే నితీష్‌కూడా ప్రశాంతంగా కనిపించేవారు. కానీ కెసిఆర్ మీడియా మీట్‌లో కొత్త ఫ్రంట్ గురించి, వచ్చే లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తమవడం గురించి ప్రధానంగా ప్రస్తావించడంతో ఒకదశలో నితీష్‌కు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడి సమావేశం నుంచి లేవబోతుంటే, చేయిపుచ్చుకొని ఆయన్ని కెసిఆర్ కూర్చోబెట్టడం కనిపించింది. అలా రెండుమూడుసార్లు ఆయనలేవబోవడం, ఈయన కూర్చోబెట్టడం అన్ని ఛానళ్ల లైవ్‌లో చూపించాయి. జర్నలిస్టులు ఫ్రంట్‌పై ప్రశ్నల వర్షం కురిపించే సరికి కెసిఆర్ ఏదో సమాధానాలైతే ఇచ్చారుగాని వాటిలో స్పష్టత ఉన్నట్లు కనిపించలేదనే పలువురు వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 'మీఫ్రంట్‌కు ప్రధాని అభ్యర్థి ఎవరు? అని పలువురు మీడియా ప్రతినిధులు గుచ్చి గుచ్చి ప్రశ్నించారు గాని, ఆ ప్రశ్నలకు నితీష్ చాలా ఇబ్బందిపడినట్లు, ఇరుకునపడినట్లే కనిపించింది. ఎందుకంటే ప్రధాని అభ్యర్థిగా ఎన్నికల తెరపైకి రావాలని నితీష్ చాలాకాలం నుంచే భావిస్తున్నారు. అందుకుకొన్ని ప్రయత్నాలు జరి గాయి కూడా.



కెసిఆర్

గతంలో ఆశించిన ఫలితాలు లభించని నితీష్ ఈసారి సమీకరణాలు మార్చేపనిలో ఉన్నారు. కెసిఆర్ పట్నారావడానికి ముందు రోజు తేజస్వియాదవ్ నితీష్‌తో సుదీర్ఘంగా చర్చించారనీ, కొన్ని ప్రతిపాదనలు చేశారనీ వినిపించింది. ప్రధాని అభ్యర్థిగా నితీష్ పేరు ప్రతిపాదించాలనీ, సమావేశంలో ఒక ప్రకటన చేయాలని కూడా అనుకున్నారు. ఆర్జేడీ చీఫ్ అయిన లాలూయాదవ్ ఇదేవిషయాన్ని కాంగ్రెస్‌తో అప్పటికప్పుడు చర్చించారని కూడా తెలిసింది. నితీష్ ఆలోచనల్లోని ఫ్రంట్‌లో కాంగ్రెస్ కూడా ఉంటుంది. కానీ కెసిఆర్ ప్రతిపాదిస్తున్న ఫ్రంట్ బిజెపిరహిత, కాంగ్రెస్ రహితంగా ఉంటుంది. ఇద్దరి ఆలోచనల్లోను చాలా తేడాఉంది. బీహార్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ఒక భాగస్వామి. అందువల్ల కాంగ్రెస్‌లేని ఫ్రంట్ అనే ఆలోచన నితీష్ చేయకపోవచ్చు. ఆవిషయం కెసిఆర్‌కూ తెలిసినదే. అయినాగాని ఆయన బిజెపిలేని, కాంగ్రెస్‌లేని ఫ్రంట్ అనే ఆలోచన ప్రతిపాదించారు. పైకి ప్రకటించకపోయినా, తాను ప్రతిపాదించే ఫ్రంట్‌కునాయకత్వం వహించాలనే ఆలోచన కెసిఆర్‌కు ఎప్పటి నుంచో ఉంది. కానీ దానిని ఎంతమంది బలపరుస్తారన్నదే సందేహం. అందుకే దానిని ఆయన బహిరంగంగా ఇంకా ప్రకటించడం లేదు. నితీష్ ఆలోచనల్లోని ఫ్రంట్‌ను బలపరిస్తే మళ్లీ కాంగ్రెస్‌ను ఆమోదించవలసి వస్తుంది. తమ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు సాధ్యంకాదుగనుక జాతీయ ఫ్రంట్‌లో కూడా కాంగ్రెస్ ఉండరాదని ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇలా ఫ్రంట్ విషయంలో నితీష్ ఆలోచనలు వేరు, కెసిఆర్ ఆలోచనలువేరు. జాతీయ ఫ్రంట్ విషయంలో మమతా బెనర్జీ, కేజ్రీవాల్ వంటి మరికొందరు ప్రతిపక్ష ముఖ్యమంత్రుల ఆలోచనలు కూడా వేర్వేరు. అవన్నీ ఇంకా చాలా మార్లు చర్చించవలసిన అంశాలు. కానీకెసిఆర్‌తో కలిసి ఏదైనా ఒక ప్రతిపాదనకు కట్టుబడితే దాని గురించి దేశమంతా ప్రచారమైపోతుంది. గనుక సమావేశంలో నితీష్ కిమ్మనకుండా ఉండిపోయినట్లు కనిపిస్తుంది. కొత్త ఫ్రంట్ గురించి మాట్లాడినవన్నీ కెసిఆర్ ఆలోచనలే. వాటిలో ఎన్నిటికి నితీష్ కలిసివస్తారో ఇప్పటికైతే తెలీదు. కొత్త ఫ్రంట్ అనేది ఏ రూపంలో ఉంటుందో, దానిలో ఏ పార్టీలు భాగస్వాములుగా ఉంటాయో ఇంకా స్పష్టతలేదు. కెసిఆర్ ప్రయత్నిస్తున్నట్లే మిగిలిన ప్రతిపక్ష సిఎంలు కూడా ఎవరి ఆలోచనలతో వారు ఉన్నారు. ఒక ఫ్రంట్ అంటూ రూపు దిద్దుకొంటే, దానినాయకత్వం ఆ తర్వాత చర్చించే విషయం గనుక, దానిపై ఒకస్పష్టత రావడానికి మరి కొంత సమయం పట్టవచ్చు. కొత్త ఫ్రంట్‌లో కాంగ్రెస్ ఉండాలని మిగిలిన వారు ప్రతిపాదిస్తే కెసిఆర్ రాజీ అయినా పడాలి, లేకుంటే ఆఫ్రంట్‌కు దూరంగానైనా ఉండాలి. అప్పుడు ఈ ప్రయత్నాలన్నీ వృథానే అవుతాయి. ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది గనుక రాబోయేరోజుల్లో ఈ ప్రయత్నాలకు ఒక స్పష్టమైన రూపం ఇవ్వడానికి కెసిఆర్ కూడా ప్రయత్నించవచ్చు. ఈలోగా పిల్లి మెడలో ఎవరు గంట కట్టాలనే దానిపైనే చర్చలు సాగుతూంటాయి. ఎవరి గంట వారిదే అవుతుందో, అందరూ కలిసి ఒకే గంట కడతారో చూడవలసి ఉంది. ●

---

రష్యా

# సోవియట్‌కు మహానేత 'గోర్బచేవ్'

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో అత్యంత జనాదరణ పొందిన వ్యక్తి, దౌత్యవేత్తగాను, రాజకీయ నేతగాను, ఒక సంయుక్త కూటమి దేశాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ప్రజానేతగా ఒక కమ్యూనిస్టు ఉద్యమనేతగా ఖ్యాతినార్జించిన నేత అస్తమించాడు. సోవియట్ రష్యా కూటమిలో కొత్త తరం ప్రారంభం అయింది. కూటమి విచ్ఛిన్నం కాకుండా సంయుక్త దేశంగానే కొనసాగేందుకు చేసినకృషి, ప్రపంచదేశాలతోపాటు అటు అమెరికాతో కూడా సామరస్యవాతావరణంలో చర్చలు జరిపిన నేతగా సోవియట్ యూనియన్ చిట్టచివరి అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ చరిత్రలో నిలిచిపోయారు. ప్రపంచంలోనే అతిపెద్ద కమ్యూనిస్టు దేశం గోర్బచేవ్ రాజీనామాతో విచ్ఛిన్నం అయింది. 15 స్వతంత్ర రిపబ్లిక్ దేశాలుగా ఆవిర్భవించాయి. ఆర్మేనియా, అజర్‌బైజాన్, బెలారస్, ఎస్టోనియా, జార్జియా, కజకిస్తాన్, కిర్గిస్థాన్, లాత్వియా, లిథువేనియా, మాల్డోవా, రష్యా, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్‌లు స్వయంప్రతిపత్తి ఉన్న దేశాలుగా ప్రకటించుకున్నాయి. అప్పటినుంచి అదే స్థాయిలో కొనసాగుతూ ప్రపంచ దేశాలతో సంబంధాలు నెరపుతున్నాయి. ఉప్పునిప్పుగా కొనసాగిన అమెరికా మాత్రం ప్రపంచంలోనే సూపర్‌పవర్‌గా ఎదిగింది. 1991 డిసెంబరు 25తో సంయుక్త సోవియట్ కూటమి విచ్ఛిన్నానికి బీజం పడింది. అదేరోజు గోర్బచేవ్ రాజీనామా కూడా చేయడం అందరికీ తెలిసిందే. అంతకుముందు అదే ఏడాది ఆగస్టులో తిరుగుబాటు ప్రయత్నం జరిగినా అది విఫలం అయింది. ప్రపంచంలో ఒకవైఫల్య రాజ్యంగా సోవియట్‌కు పేరు పడింది. వాస్తవానికి విచ్ఛిన్నానికి ముందు గోర్బచేవ్ సభ్యదేశాలతో సంప్రదింపులు కూడా జరిపారు. మరో కూటమి ఏర్పాటుకు ప్రతిపాదన వచ్చినా ఆచరణలోకి కొన్ని సభ్యదేశాలు సుముఖత వ్యక్తం చేయలేదు. రాడికల్ కమ్యూనిస్టులు, ఆర్మీ, ఇంటిలెజెన్స్ ఏజెన్సీ కెజిబి కూడా ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు. క్రిమియాలోని గోర్బచేవ్‌ను తనఇంట్లోనే గృహనిర్బంధంచేసారు. అయితే ముందస్తు వ్యూహంతో ఈ తిరుగుబాటు జరగకపోవడంతో అప్పటి గోర్బచేవ్ సన్నిహితుడుగా ఉన్న బోరిస్ ఎల్ట్సిన్ భారీఎత్తున నిరసనలు జరగడంతో తిరుగుబాటు కూడా విఫలం అయింది. అయితే గోర్బచేవ్‌ప్రభావం మాత్రం మసకబారింది. 1991 ఆగస్టు 20న కొత్తయూనియన్ ఒప్పందంపై సంతకం చేయాలని గోర్బచేవ్ ఆశించినా ఆచరణలోకి రాలేదు. కొత్తయూనియన్ ఏర్పాటుకాకుండా తిరుగుబాటు నేతలు అడ్డుకున్నా సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కాకుండా మాత్రం నిలువరించలేకపోయారనేది నగ్న సత్యం. సార్వభౌమాధిపత్యంతో యుఎస్ఎస్ఆర్ కూటమి దేశాలతో కొత్త సమాఖ్యను సృష్టించుకోవడం ద్వారా సోవియట్ కూటమిని రక్షించుకోవచ్చన్న గోర్బచేవ్ ఆశలు అడుగంటిపోయాయి.



మిఖాయిల్ గోర్బచేవ్

సుమారు నాలుగు దశాబ్దాల క్రితం గోర్బచెవ్ తర్వాత సోవియట్ యూనియన్‌గా అవతరించిన దేశానికి బోరిస్ ఎల్ట్సిన్ అధ్యక్షుడిగా వచ్చినసంగతి తెలిసిందే. మొత్తం 15 రాజ్యాంగ దేశాల నుంచి ముగ్గురు నేతలతో సమావేశం జరిపినా బెలావెజా ఒప్పందం పేరిట ఒక ప్రకటన కూడా విడుదల చేసారు. సోవియట్ యూనియన్‌ను రద్దుచేసి ఆ స్థానంలో కామన్వెల్త్‌ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఈ ఒప్పందం. వాటిలో సోవియట్ యూనియన్ దేశాలను చేర్చాలని నిర్ణయించారు. గోర్బచేవ్ అంగీకరించలేదు. ఏదో ఒక రూపంలో సోవియట్ యూనియన్‌ను కొనసాగించాలని చివరివరకూ తపనపడిన వ్యక్తి మిఖాయిల్ అనే చెప్పాలి. కామన్వెల్త్‌లో చేరేందుకు ఎనిమిది దేశాలు 1991 డిసెంబరు 21న సంతకం చేయడంతో పాటు కామన్వెల్త్‌లో చేరాయి. దీనితో సోవియట్ యూనియన్ మనుగడకు అన్ని దారులు మూసుకుపోయాయి. తదనంతరం క్రెమ్లిన్ మొత్తం బోరిస్ ఆధీనంలోకి వచ్చాయి. అధ్యక్షభవనం ఎల్ట్సిన్ ఆధీనంలోకి వెళ్లిపోయింది. చిట్టచివరి క్షణాల్లో గోర్బచేవ్ ఎంతో ఉద్వేగంగా కనిపించి కన్నీటి పర్యంతం అయ్యారని కూడా ఆనాటి కొందరు రాజ్యాంగ నిపుణులు తమతమ స్వీయచరిత్రల్లో ఉటంకించారు. అప్పటికే గోర్బచేవ్ ప్రసంగంపై కత్తిరింపులు వచ్చాయి. కేవలం ఒక టివిప్రోగ్రాంగా మాత్రమే ప్రసారం చేసారు. గోర్బచేవ్ ప్రసంగంలో అధ్యక్షుడు బోరిస్ పేరు ప్రస్తావించకపోవడంతో ఎర్రజెండాలను తొలగించి రష్యాజెండాలను ఆవిష్కరించాలని ఆదేశాలు జారీచేసారు. ప్రపంచదేశాలతో సత్సంబంధాలను కొనసాగించడంతోపాటు, అణ్వాయుధ వ్యాప్తిని నియంత్రించేందుకు గోర్బచేవ్‌చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుంది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కాకుండా మరో సమాఖ్యగా అవతరించేందుకు గోర్బచేవ్ చేసిన అవిరళ కృషి అప్పటి ఆర్మీ, కెజిబి, ఇతర పాలకపక్ష నేతలకు సైతం రుచించకపోవడంతో గోర్బచేవ్‌తోనే సంయుక్త సోషలిస్టు రష్యా కూటమి పతనం అయిందని చెప్పాలి. చివరిక్షణాలవరకూ కూడా ప్రపంచదేశాల్లో రష్యా ప్రాభవం కొనసాగాలని, అమెరికాకు ఎక్కడికక్కడ చెక్‌పెడుతూ వచ్చింది అప్పటి రష్యాకూటమి పాలకవర్గం. అలాంటి మహానేతకు చివరి క్షణాల్లో అధికార లాంఛనాలతో కూడా అంత్యక్రియలు జరగలేదు. ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు గోర్బచేవ్‌కు ఉన్న అభిప్రాయబేధాలే ఇందుకు కారణమని ఇప్పటికీ ఆదేశంలో చెప్పుకుంటుంటారు. రాజీనామా చేసిన తర్వాత కూడా పుతిన్ గోర్బచేవ్‌లు ఇద్దరూ పరస్పరం చర్చించుకున్న సందర్భాలు అతితక్కువేనని చెప్పాలి. ఏది ఎలా ఉన్నా సోవియట్ యూనియన్ ప్రపంచదేశాల్లో తిరుగులేని శక్తిగా కొనసాగేందుకు అవిరళ కృషిచేసిన గోర్బచేవ్ అస్తమయంతోనే సోవియట్ ప్రాభవంకూడా మసకబారుతున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

---

# నూతన నియామకాలతోనే జ్ఞానయజ్ఞం పూర్తి!

**అలేఖ్య**

దేశంలోనే నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయడంలో రాష్ట్రం ముందు వరుసలో ఉండటంతో ఏ సందేహం లేదు. జాతీయ విద్యావిధానం 2020లో గుర్తించిన నిజమైన సమస్యలలో ఒక బోధన. పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎక్కువగా కేవలం ఉపన్యాసాలు ఇవ్వటంతోనే బోధనను సరిపెడుతున్నారు. భారతదేశం అంతటా విద్యావ్యవస్థలో బోధన ఆధిపత్యరూపం బోధకుని నేతృత్వంలో జరిగే ఉపదేశాత్మకమైనది. ఉపన్యాసాలనే బోధనా పద్ధతిగా ఎక్కువగా ఉపయోగించడం జరుగుతోంది. విద్యార్థి విని నోట్స్ రాసుకోవాలని భావిస్తున్నారు. ఈ విధానంలో ఉపాధ్యాయుడు చురుకైన పాత్రను పోషిస్తాడు కాని విద్యార్థి నిష్క్రియాత్మక పాత్రను పోషిస్తాడు. అందుకనే ఉపాధ్యాయులు ఉపన్యాసాలు ఇవ్వడం కంటే ఎక్కువ అనుభవపూర్వక అభ్యాస పద్ధతులను ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అని నూతన విద్యావిధానం పేర్కొంటోంది. అభ్యాసం అంతర్గతీకరణను మెరుగుపరచడానికి దానిని మరింత ఆనందాయకంగా మార్చడానికి కేవలం ఉపన్యాసాలే కాకుండా తప్పనిసరిగా లఘుచిత్రాలు రోల్‌ప్లేలు, ప్రదర్శనలు అనుకరణ వంటి పద్ధతులను ఉపయోగించడం ద్వారా మరిన్ని మెరుగైన ఫలితాలను పొందవచ్చు. అంటే ఉపాధ్యాయులకు మళ్లీ శిక్షణ ఇవ్వడంతోపాటు బి.ఎడి సిలబస్‌ను కూడా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొంటుంది. విద్య విద్యార్థి వ్యక్తిత్వాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించాలి. విద్యార్థులకు విలువలను అందించాలి. వారికి కరుణ, శ్రద్ధ, ప్రేమ పెంపొందించే విధంగా చూడాలి. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వభారతి విశ్వవిద్యాలయంగా మారిన శాంతినికేతన్‌లో అలాంటి ప్రయోగాన్ని చేశారు. ఇటువంటి ప్రయత్నాలు నేటి కార్పొరేట్ కళాశాలలో ఎక్కడా మనకు కానరావు. విద్య అనేది నిజమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించడమే కాకుండా, అభ్యాసకులు నైతికంగా, హేతుబద్ధంగా, కరుణతో, శ్రద్ధగా ఉండేలా చేయాలి. ఆ సమయంలో లాభదాయకమైన, సంతృప్తికరమైన ఉపాధి కోసం వారిని సిద్ధం చేయాలి. జాతీయ విద్యావిధానం 2020 ముఖ్య అంశం విద్యావిధానం తక్కు సిలబస్ ఉండేటట్లు చూసి, విమర్శనాత్మకంగా ఎలా ఆలోచించాలి, సమస్యలను ఎలా పరిష్కరించాలి, సృజనాత్మకంగా, బహువిధంగా ఎలా ఉండాలి, మారుతున్న సమాజానికి తగ్గట్టు కొత్త విషయాలను ఎలా ఆవిష్కరించాలి, స్వీకరించాలి గ్రహించాలి అనే దాని గురించి మరింత దృష్టి పెట్టాలి. బోధనా విధానం విద్యను మరింత అనుభవపూర్వకంగా, సంపూర్ణంగా, సమగ్రంగా, విచారణ, ఆధారితంగా, ఆవిష్కరణ- ఆధారితంగా, అభ్యాసనకు కేంద్రీకృతంగా, చర్చ-ఆధారితంగా, అనువైనది, ఆనందించేలా చేయడానికి అభివృద్ధి చేయాలి. ఇది ఉపాధ్యాయులను శక్తివంతం చేయడానికి, వారి పనిని వీలైనంత సమర్థవంతంగా చేయడానికి వారికి సహాయం చేయడానికి ఉపయోగపడుతుంది. ఉపాధ్యాయుడు తప్పనిసరిగా విద్యావ్యవస్థలో ప్రాథమికసంస్కరణలకేంద్రంగా ఉండాలని నూతన జాతీయ విద్యావిధానం గుర్తుచేస్తోంది. ప్రాథమిక విద్యాస్థాయి నుండి ఉన్నత విద్యకు నిచ్చెనమెట్లుఎక్కేవరకు, నాణ్యత, సమానత్వం, సమగ్రత వంటి విలువలను విద్యార్థులకు తప్పనిసరిగా పరిచయం చేయాలి. సంస్కరణలను చేపట్టడం ద్వారా ప్రస్తుత అభ్యాసన విధానాల మధ్య అంతరాన్ని తగ్గించడం ద్వారా సాధించవచ్చు. కొత్త విద్యావిధానం విద్యార్థులందరికీ వారి నివాస స్థలం, ఆర్థిక, లేదా సామాజిక స్థితితో సంబంధం లేకుండా నాణ్యమైన విద్యావ్యవస్థను అందించాలని చెబుతోంది. చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న, వెనుకబడిన, తక్కువ ప్రాతినిధ్యం ఉన్న సమూహాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొంటుంది. అందుకనే మన రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంలో అనేక విప్లవాత్మకమైన మార్పులను అతి స్వల్పకాలంలో తీసుకురావడం జరిగింది. నాడు నేడుతో పాఠశాలలో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం దగ్గర నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను ప్రవేశపెట్టడం, సిబిఎస్ఈ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం, తెలుగు ఇంగ్లీషు రెండు భాషలలో పాఠ్యాంశాలు ఉండే విధంగా పుస్తకాలను ముద్రించి ఇవ్వడం వంటివి అభ్యాసనలో తీసుకొచ్చిన కొన్ని మార్పులు. అంతేకాకుండా పాఠశాలలు, కళాశాలల్లో రోజుకు 40 నిమిషాలపాటు వివిధ సబ్జెక్టులను బోధిస్తున్నారు. ఒక తరగతిలోని పిల్లవాడు మొదటి పీరియడ్‌లో 40 నిమిషాల పాటు ఇంగ్లీషు, ఆ తర్వాత గణితం, సోషల్ స్టడీస్ హిందీ మొదలైనవాటిని అభ్యసించవచ్చు. ఒకరోజులో 40 నిమి



*ఇప్పటికే అనేక విప్లవాత్మకమైన మార్పులతో పాఠశాల విద్యావిధానాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం పాఠశాలలను కూడా హేతుబద్ధీకరించి, మూడవ తరగతి నుండే ప్రతిపాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఉండేటట్లు ఏర్పాటు చేస్తోంది. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా నర్సరీ ఎల్‌కెజి, యూకెజి తరగతులను నిర్వహించే ఏర్పాట్లు ఇప్పటికే ఊపందుకున్నాయి. ఇక పాఠశాలస్థాయిలో మిగిలి ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వం గనుక అతిత్వరలోనే నూతన నియామకాల ద్వారా భర్తీచేయగలిగితే రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన ఈమహాజ్ఞానయజ్ఞం పూర్తవటమే కాకుండా ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం కూడా అవుతుంది.*

షాల వ్యవధిలో రోజుకు ఎనిమిది సబ్జెక్టులను బోధించిన తర్వాత పిల్లవాడు ఎంతవరకు అభ్యసించగలడు, అర్థం చేసుకోగలడు అనే విషయాన్ని ఒకసారి ఆలోచించాలి. కొంత మంది వెనుకబడ్డ విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకోకపోవడంవల్ల ప్రైవేట్ కోచింగ్ తరగతులకు హాజరవుతున్నారు. సాధారణ పాఠశాలలో బోధన, కోచింగ్ తరగతిలో బోధన మధ్య వ్యత్యాసం చాలా ముఖ్యమైనది. కోచింగ్ క్లాస్‌లో, 2-3 గంటలపాటు ఒకేసారి ఒక సబ్జెక్టు మాత్రమే బోధింపబడుతుంది. కోచింగ్ సెంటర్ వారు విద్యార్థులకు అనేక సార్లు బోధించడమే కాకుండా ఇంటికి తీసుకెళ్లి వినడానికి, నేర్చుకోవడానికి వారికి వీడియోలు, పెన్‌డ్రైవ్‌లను కూడా అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు వాటి ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఈ కోచింగ్ పరిశ్రమ వార్షిక ఆదాయాన్ని రూ. 24వేల కోట్లకు పెరిగినట్లు ప్రభుత్వం నియమించిన కమిటీ2015లో అంచనా వేసింది. ఇటువంటి కోచింగ్ తరగతులు కేవలం ధనవంతులైన పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉండటంవల్ల గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒక పేద పిల్లవాడు, నేటి వ్యవస్థలో నాణ్యమైన విద్య లేదా ప్రైవేట్ ట్యూషన్ అందుబాటులో లేకపోతేవాళ్లు విజయం సాధించలేరు. పేద అట్టడుగు నేపథ్యం గల పిల్లలు కోచింగ్ క్లాసులలో చేరేందుకు చాలా అరుదుగా ముందుకు వస్తారు. అలాంటి పిల్లలు ఈ సమస్యలను అధిగమించినప్పటికీ, వారు సహేతుకమైన ఉత్పాదక విద్యను పొందుతారా అనేది చెప్పలేం. ఇటువంటి విద్యావిధానాన్ని అసమానతల విద్యావిధానం కిందకే వస్తుంది. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్పొరేట్ పాఠశాలలో పేద పిల్లలకు 25 శాతం తప్పనిసరిగా సీట్లు కేటాయించడమే కాకుండా ప్రతి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థికి దేశంలోనే ప్రముఖ ఈ అభ్యాసన సంస్థ ఆడియో, వీడియో పాఠాలను ఉచితంగా అందించడానికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్‌కు చెందిన ప్రొఫెసర్ జూడ్ హెన్రిక్స్ మునిసిపల్ స్కూల్ పిల్లలు, ముంబైలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లే సంపన్న కుటుంబాల పిల్లలపై తులనాత్మక అధ్యయనం చేశారు. మునిసిపల్ పాఠశాలల్లోని పేద విద్యార్థులు సమానమైన లేదాఅంతకంటే ఎక్కువ ఐక్యూ కలిగి ఉన్నారని, నిజాయితీగా, నిబద్ధతతో ఉన్నారని అతని పరిశోధన నిరూపించింది. ధనిక కుటుంబానికి చెందిన ఇతర పిల్లలలాగా చదువు కుంటే మరింత మెరుగైన ప్రతిభా పాఠవాలు ప్రదర్శించగలరు అని నివేదిక స్పష్టంచేసింది. అయితే 70శాతం మంది పేదపిల్లలు 10వ తరగతి తర్వాత డ్రాప్ అవుట్ అవుతున్నారని ఆయన గుర్తించారు. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ పాఠశాలను కూడా ప్రభుత్వపాఠశాల విభాగం కిందకు తీసుకొచ్చి అందరి పేద పిల్లల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కోసం అమ్మఒడి ద్వారా ఆర్థిక సాయం చేయడమే కాక మధ్యాహ్నభోజన పథకంలో పౌష్టికమైన ఆహారాన్నిఅందిస్తూ పేద విద్యార్థులకు ఆకలి అనేది తెలియకుండా చేయడం వల్ల వారి సంతోషంగా చదువుకోగలుగుతున్నారు. ఇప్పటికే అనేక విప్లవాత్మకమైన మార్పులతో పాఠశాల విద్యావిధానాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం పాఠశాలలను కూడా హేతుబద్ధీకరించి, మూడవ తరగతి నుండే ప్రతిపాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఉండేటట్లు ఏర్పాటుచేస్తోంది. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా నర్సరీ ఎల్‌కెజి, యూకెజి తరగతులను నిర్వహించే ఏర్పాట్లు ఇప్పటికే ఊపందుకున్నాయి. ఇక పాఠశాలస్థాయిలో మిగిలి ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వం గనుక అతిత్వరలోనే నూతన నియామకాల ద్వారా భర్తీచేయగలిగితే రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన ఈమహాజ్ఞానయజ్ఞం పూర్తవటమే కాకుండా ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం కూడా అవుతుంది. ●

# ఒక్కరోజులో కరోనా కేసులు 7,211, మృతులు 25

## దేశంలో మొత్తం బాధితులు 4,44,47,148

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7,211 కేసులు నమోదయ్యాయి. 25మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,47,148కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,65,016 మంది కోలుకోగా54,167మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,965కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,02,377కి చేరగా, 79,44,923మంది వరకు కోలుకున్నారు. 1,48,257మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,58,702కి చేరింది. అందులో 66,78,212మంది కోలుకున్నారు. 70,845మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,53,205కి చేరింది. అందులో 40,07,910 మంది కోలుకున్నారు. 40,244 మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 35,69,624కి చేరింది. అందులో 35,26,532 మంది కోలుకున్నారు. 38,036 మంది మరణించారు.

# భవిష్యత్తు అవసరాలకనుగుణంగా దేశ విద్యావ్యవస్థ మారాలి

## ఐఐటి వజ్రోత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యాసంస్థలు రూపొందాలని, భవిష్యత్తుకు అనుగుణంగా దేశం తనను తాను రక్షించుకుంటూ ముందుకుపోగలిగితే మంచి భౌగోళిక ప్రయోజనాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు. శనివారం ఢిల్లీలోని ఐఐటి వజ్రోత్సవాల్లో పాల్గొని ఆమె ప్రసంగించారు. భారత్‌లో ప్రతిభకు కొదవలేదని అయితే ప్రతిభను వెలికితీసి వినియోగించుకోవడంలోనే అసలైనశక్తి ఇమిడి ఉందన్నారు. దేశంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వసంస్థలు భవిష్యత్తుకు అనుగుణంగా రూపొందాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం కొత్త బోధనా విధానం, అభ్యాసక గణాంకాలు, భవిష్యత్తు ఆధారిత శాస్త్రీయ బోధన అవసరం అవుతుందని ఆమె అన్నారు. ప్రఖ్యాతిగాంచిన భారత ఐఐటిలు ఈ అవసరాలను తీర్చగలవని ఆమె ఆకాంక్షించారు. దేశంలోని యువత రాన్నిఈదిశగా తీర్చిదిద్ది అవసరమైన విజ్ఞాన గనులుగా మార్చాలని, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే ధీటైన శక్తిమంతులుగా వారిని తయారుచేయాలని ఆమె సూచించారు. భారత్ ప్రతిష్టను ఇనుమడింపచేసే విధంగా ఐఐటిలున్నాయని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. విద్యారంగం, సాంకేతికరంగపరంగా ఐఐటిలు ఇప్పటికే ప్రపంచదేశాలకు తమ సామర్థ్యం వెల్లడించాయని, తద్వారా భారత్ శక్తిసంపత్తులను కూడా తెలియజెప్పాయన్నారు. ఐఐటిల చరిత్ర స్వాతంత్ర్య భారతావని చరిత్ర వంటిదన్నారు. అంతర్జాతీయ యవనికపై భారత్ నిలిచేందుకువీలుగా ఐఐటిలు అవిరళ కృషిచేసాయన్నారు. ఐఐటిల అధ్యాపకబృందం, పూర్వ విద్యార్థులు ప్రపంచానికి తమ మేధోసంపత్తిని చాటిచెప్పారన్నారు. 2047 నాటికి దేశం శతసంవత్సర వేడుకలు జరుపుకుంటుందని, స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లపూర్తవుతుందని, అప్పటికి ఇప్పటికీ మనచుట్టూ ఉన్న ప్రపంచం పూర్తిగా మారిపోయిందన్నారు. నాలుగోపారిశ్రామిక విప్లవమే ఇందుకు నాందిపలికిందన్నారు. 25 ఏళ్లక్రితం మనకు ఈస్థాయి లేదని, ప్రస్తుతం ప్రపంచాన్ని కృత్రిమ మేధ, యాంత్రీకరణ విధానాలు ఎంతో కీలకం అయ్యాయని పరివర్తనానికి కీలకంగా మారాయన్నారు. జనాభా పెరుగుతున్నకొద్దీ మనకు భవిష్యత్తు వ్యూహాలు కూడా అవసరమని, ముందు చూపుతోనే భవిష్యత్తు అవసరాలకు ఇప్పటినుంచే పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రపంచానికి వాతావరణ మార్పులు తీవ్రస్థాయిలో కొత్త సవాల్‌గా మారుతోందని రాష్ట్రపతి అన్నారు. అత్యధిక జనాభా ఉన్న దేశంగాను అభివృద్ధిచెందుతున్న దేశంగా మన ఇంధన అవసరాలు ఆర్థిక వృద్ధికి ఎంతో అవసరమవుతాయని అన్నారు. ఇందుకోసం ప్రస్తుతం మనం వాడుతున్న శిలాజ ఇంధనాలనుంచి పునరుత్పత్తి ఇంధన విభాగంవైపు మారాల్సి ఉందని, రానున్న కాలంలో ప్రపంచం పర్యావరణ మార్పులపరంగా సాంకేతిక పరిష్కారాలకోసం ఎదురుచూస్తోందన్నారు. భారత్‌లోని మన యువ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు మానవాళికి ఈ దిశగా ఎంతో మేలు చేస్తారని ద్రౌపతి ముర్ము తన ఆకాంక్షను వ్యక్తం చేసారు.

## నల్సా ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా జస్టిస్ చంద్రచూడ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ (నల్సా)కు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్‌గా యుయులలిత్ నియామకం జరిగిన తర్వాత ఆ పోస్టు ఖాళీగా ఉంది. దీనితో తర్వాత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న చంద్రచూడ్‌ను నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఉత్తర్వులు జారీచేసారు. నల్సాను 1987లో ఒక ప్రత్యేక న్యాయసేవల చట్టంద్వారా ఏర్పాటు చేసారు. దేశంలోని బలహీనవర్గాలకు సత్వర న్యాయం అందించేందుకుగాను ఈ సంస్థను ఏర్పాటు చేసారు. చీఫ్‌జస్టిస్ ఈ సంస్థ పాట్రన్ ఇన్ ఛీఫ్‌గా వ్యవహరిస్తారు. ఆ తర్వాత సీనియర్ అయిన న్యాయమూర్తి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఉంటారు. అలాగే లలిత్ సేవలు కేవలం 73 రోజులపాటుమాత్రమే ఉండటంతో తదుపరి న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రచూడ్ నియమితులయ్యే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతికి ముందు జస్టిస్ చంద్రచూడ్ అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసారు. అంతకుముందు బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసారు.

## ఎయిమ్స్ పేరు మార్పిడిపై ఫ్యాకల్టీ అభ్యంతరం



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 3:** దేశవ్యాప్తంగా 20కిపైగా ఉన్న అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థలు (ఎయిమ్స్)పేర్లు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ప్రాం తాలవారీగా ఉన్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధుల పేర్లను ఈ చరిత్రాత్మక సంస్థలకు పెట్టాలని తద్వారా ఆయాప్రాంతాలకు భౌగోళిక గుర్తింపు కూడా పెరు గుతుందని కేంద్రం భావిస్తోంది. కేంద్ర ఆరోగ్యశాఖ ఇందుకు సంబంధించి ఎలాంటి అధికారిక ధృవీకరణ ఇవ్వకపోయినా ఆయా సంస్థల్లోని ఫాకల్టీ విభాగాలనిపుణులు మాత్రం తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. ఎయిమ్స్‌ద్వారానే ఈ సంస్థలకు అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చిందని, ఈ పేర్లు లేకుంటే వాటి గుర్తింపు లేకుండాపోతుందని వారు చెపుతున్నారు. ఎయిమ్స్ ఫాకల్టీ అసోసియేషన్ ఇందుకు సంబంధించి సంఘ సభ్యులనుంచి అభిప్రాయాలను సేకరిస్తోంది. ఫ్యాకల్టీసభ్యులకు లేఖలురాసిన ఎఫ్ఎయిమ్స్ ఢిల్లీ శాఖ గుర్తింపు నష్టపోతే సంస్థకు గుర్తింపుకూడా కోల్పోతామని, దేశంలోను, అంతర్జాతీయంగా కూడా ఎయిమ్స్‌కు గుర్తింపు హరించి పోతుందని అన్నారు. ఫెయిమ్స్ అధ్యక్షుడు డా.అచల్‌కుమార్ శ్రీవాస్తవ తన లేఖలో పేరుతోనే సంస్థకు గుర్తింపు వస్తుందని, శతాబ్దాలుగా కొన్ని సంస్థలు ఎలా చెలామణీ అయ్యాయని వారు చెప్పారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి, హార్వర్డ్ యూనివర్సిటీలు తమ పేరుతోనే అంతర్జాతీయ గుర్తింపునకు వచ్చాయన్నారు. అదేవిధంగా కోల్‌కత్తా, బాంబే, మద్రాస్ యూనివర్సిటీలు కూడా అదేపేరుతో కొనసాగుతున్నాయని, ఆప్రాం తాల్లోనే ఈ వర్సిటీలున్నాయని ఆయన గుర్తుచేసారు. ఇపుడు ఎయిమ్స్‌కు పేరు మార్పువల్ల ఆసంస్థలకు ఎంతోనష్టం వాటిల్లుతుందని అన్నారు. 1956లో ఎయిమ్స్ ను వైద్యవిద్యలో ప్రతిష్ఠాత్మక సంస్థలుగా ఏర్పాటుచేసారన్నారు. పరిశోధన, వైద్యవిద్య, రోగుల సంరక్షణకోసం ఏర్పాటుచేసిన ఎయిమ్స్ పేరు మార్పిడి ఆలోచన ఈ తరుణంలో సంస్థ గుర్తింపునకు భంగం కలిగిస్తుందని ఫెయిమ్స్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలో ఎన్నో ఎయిమ్స్ పనిచేస్తున్నాయని, ఇపుడు ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన కింద మరికొన్ని స్థాపన జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. వాటి ఆరోగ్యపరమైన, వైద్యపరమైన పేర్లతోనే ఇవి గుర్తింపునకు వస్తాయని, వాటి ప్రాంతాలకు సైతం గుర్తింపు తెస్తాయన్నారు.

## విభజన చట్టంలోని హామీలు ఏమయ్యాయి?

### హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఎవరిది?

### కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణలో గడిచిన రెండు రోజులుగా కేంద్ర మంత్రిగా మీరు ప్రవర్తిస్తున్న తీరు, దానికి ప్రతిగా రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు మంత్రులు ప్రతిస్పందిస్తున్న విధానం అభ్యంతరకరంగా ఉందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు బహిరంగ లేఖ రాసారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ ఇరు ప్రభుత్వాలు కలిసి తీవ్ర అన్యాయంచేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, విభజన చట్టంలోని హామీల అమలుపై ఏ రోజు దృష్టిపెట్టలేదన్నారు. కానీ రేషన్ దుకాణాల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఫోటోల పంచాయతీ మాత్రం పతాక స్థాయికి తీసుకుని వెళ్లడం మీస్థాయికి తగ్గట్లుగా లేదన్నారు. విభజన చట్టం హామీలు, హైదరాబాద్ వరదలు వాటి పరిహారం, గోదావరి వరదలు రైతులకు పంట నష్టం పరిహారం, తెలంగాణ రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు, ఎంఎంటిఎస్ విస్తరణ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల నియంత్రణ, నిత్యావసర ధరల నియంత్రణ లాంటి అంశాలపై దృష్టి పెట్టి, ప్రజలకు మేలు, ఉపశనం కలుగుతుందన్నారు. కానీ వాటిని గాలికి వదిలేసి ఇప్పుడు మునుగోడు ఎన్నికల నేపథ్యంలో వీధినాటకాలు తెరలేపడాన్ని ప్రజలు గమనిస్తున్నాన్నారు. తెలంగాణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లిప్తత నిర్లక్ష్యం, చేసిన అన్యాయంపై ఇప్పటికే పలు సార్లు లేఖలు రాసానన్నారు. మీ సహచర మంత్రుల దృష్టికి తీసుకుని వచ్చానన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా కీలక బాధ్యతల్లో ఉన్న మీ దృష్టికి సైతంతీసుకుని రావాలన్న ఉద్దేశ్యంతో ఈ లేఖ రాస్తున్నానని అన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం విషయంలో కాలక్షేపం చేస్తుండగా, ఖమ్మం జిల్లా బయ్యారంతో ఉక్కు కర్మాగారాన్ని మోడి ప్రభుత్వం అటకెక్కించింది అన్నారు. విభజన చట్టం హామీ మేరకు 4000 మెగావాట్ల ఎన్‌టిపిసి విద్యుత్ ప్లాంట్ విషయంలో నిర్లిప్తత ఉందన్నారు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వెనుకబడిన జిల్లాలకు నిధుల విషయంలో అన్ని జిల్లాలకు రూ.50కోట్లు ఇవ్వాల్సి ఉండగా, బిజెపి ప్రభుత్వం ఇచ్చింది సున్నా అన్నారు. తెలంగాణకు బిజెపి దోకా చేస్తుందన్నారు. విభజన చట్టంతో సంబంధం లేకుండా 2013లో యుపిఏ ప్రభుత్వం ఐటిఐఆర్‌ను మంజూరు చేస్తే, అధికారంలోకి వచ్చిన తరువాత రద్దుచేశారన్నారు. పాలమూరు రంగారెడ్డి దక్షిణ తెలంగాణకు ఎంతో కీలకం అయిన ఆ ప్రాజెక్టును రద్దు చేశారన్నారు. నిజామబాద్ పసుపు బోర్డు మాట ఇచ్చి తప్పారని, ఎరువులపై భారం వేసి రూ.30వేల కోట్లు వసూళ్ల లక్ష్యంగా పెట్టుకున్న మాట వాస్తవం కాదా అన్నారు. ఉపాధి హామీపథకం 2022-23లో రూ.25వేల కోట్ల వాత పెట్టారన్నారు. 2018 నుంచి ఇప్పటి వరకు జాతీయ విపత్తు సహాయం కింద ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఒక్కపైసా ఇవ్వలేదన్నారు. ఈ విషయం కేంద్ర మంత్రి లోకసభలో ప్రకటించారన్నారు. హైదరాబాద్ డ్రగ్స్ అడ్డాగా మారిందన్నారు. కేంద్రం జోక్యం చేసుకోవాలని, కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని స్వయంగా కోర్టును ఆశ్రయించనన్నారు. డ్రగ్స్ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడానికి కారణంఏమిటన్నారు. కెసిఆర్‌తో మీకు ఉన్న చీకటి బంధంపై తెలంగాణ సమాజానికి బలమైన అనుమానాలు ఉన్నాయన్నారు. ఆ అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మునుగోడులో మరోసారి ఇద్దరు కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి బయలు దేరారన్నారు.

# దేశ వాణిజ్య ఎగుమతులు 750 బిలియన్ డాలర్లు

## కేంద్ర వాణిజ్యశాఖ అంచనా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ దేశ వాణిజ్య ఎగుమతులు ఈ ఏడాదిలో 750 బిలియన్ డాలర్లను అధిగమించగలవని వాణిజ్యశాఖప్రకటించింది. వాణిజ్యశాఖ కార్యదర్శి బివిఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆగస్టు నెలలో వాణిజ్య ఎగుమతులు 33 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని, గతేడాది ఇదేనెలలో కూడా అదేస్థాయిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. సేవలరంగ ఎగుమతులు 95 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని, మొదటి నాలుగునెలల కాలంలో గరిష్టానికి చేరినట్లు తెలిపారు. అదే గత ఏడాది ఇదే కాలంలో 26 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. భారత వాణిజ్య ఎగుమతులు అంతర్జాతీయంగా ఎన్ని అడ్డంకులు, సమస్యలు సవాళ్లు ఎదురయినా ఈ ఏడాది 750 బిలియన్ డాలర్లను అధిగమిస్తాయన్నారు. అలాగే సేవలరంగ ఎగుమతులు కూడా 300 బిలియన్ డాలర్లకు పెరుగుతాయని, ఉత్పత్తుల ఎగుమతులు 450 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. వాణిజ్యశాఖ సొంత ఎగుమతుల అంచనా 470 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. కొన్ని రంగాల్లో ఆగస్టునెలలో ఎగుమతులు గణనీయంగా పెరిగాయన్నారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు 50 శాతం, బియ్యం 42శాతం, రసాయనాలు 14శాతం పెరిగాయన్నారు. క్రిస్మస్ ఆర్డర్లకు సంబంధించి కొంత ఆందోళన ఉందని, ఎగుమతిదారుల ఆర్డర్ బుక్స్ పూర్తిగా నిండిపోయాయయని కొన్ని ప్రాంతాలనుంచి బయ్యర్లే షిప్‌మెంట్లు అప్పుడే పంపించవద్దని కోరుతున్నారన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి ఎగుమతుల పరంగా కొన్ని ఆంక్షలు పెంచాల్సిందేనని, అందువల్లనే గోధుమలపై ఆంక్షలు విధించామని ఇనుము, ఉక్కు పెల్లెట్లను కూడా ఇదే ఆంక్షల జనాబితాలో ఉంచినట్లు తెలిపారు. గత ఏడాది ముడి ఇనుముపై ఆంక్షలు పెంచామన్నారు. ఆగస్టునెలలో దిగుమతులు 61.68 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గత ఏడాది ఆగస్టుకంటే 37శాతం పెరిగాయని చెప్పారు. గడచిన ఐదునెలలుగా చూస్తే 318బిలియన్ డాలర్లవరకూ దిగుమతులు జరిగాయన్నారు. బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులు భారీగా ఉన్నాయి. దిగుమతుల్లో 25శాతం కేవలం వినియోగరంగ ఉత్పత్తులేనని, 75శాతం ముడిసరుకుల దిగుమతి ఉందన్నారు. మొత్తం సంవత్సరానికి వాణిజ్యలోటు 160 నుంచి 180 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనావేసారు. జమలపరంగా 90 బిలియన్ డాలర్లు ఉంటే కరెంటుఖాతాలోటు జిడిపిలో మూడుశాతానికి చేరుతుందని అన్నారు. భారత్ నుంచి చైనాకువెళ్లే ఎగుమతులు కూడా తగ్గాయని, 35 శాతం తగ్గి 6.8 బిలియన్ డాలరన లెగుమతులు జరిగాయని, అదే గత ఏడాది 10.6 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగినట్లు తెలిపారు. బంగారం దిగుమతులు 47శాతం తగ్గాయని, ఏడాదిక్రితం 6.7బిలియన్ డాలర్లు ఉంటే ప్రస్తుత ఆగస్టులో 3.5బిలియన్ డాలర్లుమాత్రమే ఉన్నట్లు తేలింది. 12.84 శాతం దిగుమతులు తగ్గాయి. ఎంత అధ్వాన్నంగా ఉన్నా వాణిజ్య ఎగుమతులు 450 బిలియన్ డాలర్లుగా ఉంటాయని వాణిజ్యశాఖ కార్యదర్శి వివరించారు. ఈనెలాఖరులోనే భారత్ నూతన విదేశీ వాణిజ్యవిధానాన్ని ప్రకటిస్తుందని, దీనివల్ల ఎగుమతులు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు.

# ప్రపంచదేశాల్లో 61 కోట్లకు చేరుతున్న వైరస్ కేసులు

## 65 లక్షలకు పెరిగిన మరణాలు



**జెనీవా, సెప్టెంబరు 3:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు విజృంభిస్తున్నాయి. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులు నమోదవుతుండటం గమనార్హం. ప్రతి పదిలక్షల జనాభాలో 78,217 మందికి వైరస్‌సోకుతుంటే వారిలో 834 మంది చనిపోతున్నారు. శనివారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 60.97 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.01 లక్షలమంది చనిపోయారు. మరో 42,529 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.72 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.21 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.04 లక్షలమంది చనిపోయారు. మరో 9119 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.46 కోట్లమందికి కరోనాసోకి 15.25 లక్షలమంది చనిపోయారు. మరో 9288 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.93 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.44 కోట్లమందికి వైరస్‌సోకి 14.68 లక్షలమంది చనిపోయారు. మరో 12,453 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 68.99 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.37 కోట్లకుపైగా కరోనా బాధితులు ఉంటే వారిలో 13.25 లక్షలమంది చనిపోయారు. మరో 10,513 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.50 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,57,412 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,15,155 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.22కోట్లమందికి కరోనా సోకింది. 19,603 మంది చనిపోయారు. 1.19కోట్లకుపైగా రికవరీలు కాగా మరో రెండు లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో పోరాడుతున్నారు.

# జమ్ములో నేడు ఆజాద్ మొదటి బహిరంగసభ


## గులాంనబీ బ్యానర్లు, పోస్టర్లతో నిండిపోయిన రహదారులు




**జమ్ము, సెప్టెంబరు 3:** కాంగ్రెస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికిసైతం రాజీనామాచేసిన కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభలోప్రతిపక్షనేతగా వ్యవహరించిన గులామ్‌నబీ ఆజాద్ జమ్ములో తన మొట్టమొదటి ర్యాలీని నిర్వహించనున్నారు. తన సొంతరాజకీయ పార్టీని ప్రారంభించేందుకు అనువుగా ఆయన జమ్ములో ఆదివారం లెక్కకుమించిన సమావేశాలు, బహిరంగసభల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. స్థానికులకే ఉపాధి, స్థానిక భూములు స్థానికులకే అన్న నినాదంతో ఆయన రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాతనుంచి స్వీయ పాలననుంచి గొప్ప స్వయంప్రతిపత్తివైపు వెళ్లిన జమ్ముకాశ్మీర్‌లో అనితరసాధ్యమైన మార్పులు తెచ్చేందుకు ఆజాద్ సిద్ధం అవుతున్నారు. కేంద్రపాలిత ప్రాంత రాష్ట్రంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం డిమాండ్లకు సానుకూలంగా మార్చాలని నిర్ణయిం చినట్లు చెపుతున్నారు. 370వ అధికరణంలో ఉపాధి, భూమి రెండూ కూడా జమ్ముకాశ్మీర్‌ప్రజలకు కీలకంగాపనిచేసాయి. ప్రస్తుతం మార్పు లుచేసిన చట్టాలను వెనక్కి తీసుకోవాలన్న డిమాండ్ కాకుండా భూమి, ఉపాధి పరంగా స్థానికులకే చెందాలన్న డిమాండ్‌తో కొన్ని కొత్తచట్టాలను తీసుకురావాలని ఆజాద్ భావిస్తున్నట్లు సమాచారం. కాశ్మీర్ సమస్య పరంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించకుండా స్థానికులకే ప్రాధాన్యం అన్న డిమాండ్‌తో సొంతపార్టీని ఏర్పాటుచేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ప్రత్యేక హోదాను కూడా గులాంనబీ టచ్‌చేయబోరని తెలుస్తోంది. గులామ్‌నబీతోపాటు జమ్ముకాశ్మీర్ అప్నీపార్టీ చీఫ్ అల్తాఫ్ బుఖారీ ఇద్దరూ కూడా 370వ అధికరణంపై తమ వాణి వినిపించిన నేతలుగా నిలిచారు. జమ్ముకాశ్మీర్ ప్రత్యేక రాజ్యాంగప్రతిపత్తిని కోల్పోయిన తర్వాత 370వ అధికరణం ఉత్పన్నం కాబోదని ఆజాద్ వాదించారు. ఇపుడు ఆజాద్ భారీ పోస్టర్లతో నిలువెత్తు బ్యానర్లతో ఎక్కడా చూసినా జమ్ము రోడ్లు కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులుందరూ ఆజాద్‌తో కలిసారు. అలాగే జి:23 అసమ్మతి గ్రూపు నేతలు కూడా ఆజాద్ నిర్వహించే సమావేశానికి వస్తారన్న అంచనాలున్నాయి. ఆజాద్ కొత్త రాజకీయ ఉద్యమానికి జమ్ముకాశ్మీర్‌లో భారీ ఆదరణ లభిస్తుండటంతో కొత్తప్రాంతీయ పార్టీ దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

# నిరాడంబరంగా గోర్బచేవ్ అంత్యక్రియలు

## భార్య సమాధిపక్కనే మిఖాయిల్ సమాధి



**మాస్కో, సెప్టెంబరు 3:** సోవియట్‌యూనియన్ సంస్కరణల రూపశిల్పి, అంతర్యుద్ధం ముగింపునకు నాందిపలికిన మాజీ సోవియట్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ అంత్యక్రియలు అత్యంత నిరాడంబరంగా ముగిసాయి. ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. క్రెమ్లిన్‌లో గోర్బచేవ్‌కు అధికార లాంఛనలతో అంత్యక్రియల నిర్వహణకు తిరస్కరించింది. గోర్బచేవ్ ప్రాభవంపై ప్రస్తుత పాలకవర్గం కొంతమేర అసహనంతోనే ఉంది. సోవియట్ విచ్ఛిన్నానికి గోర్బచేవ్ కీలకమన్న వాదన ఇప్పటికీ ప్రస్తుత నేతల్లో ఉంది. అంతేకాకుండా ఆర్థిక సంక్షోభం కారణంగా లక్షలాదిమంది రష్యన్లు కడుపేదరికంలోకి వెళ్లిపోయారన్న వాదన ఉంది. అందువల్లనే పుతిన్ తన సహచరవర్గంతో చర్చించిన అనంతరం ఈ అంత్యక్రియలకు హాజరుకాలేదని తెలుస్తోంది. అయితే అంతకుముందు పుతిన్ ప్రైవేటుగా హాజరయి మాస్కో ఆసుపత్రిలో గోర్బచేవ్‌ను ఉంచి శవపేటికను సందర్శించి నివాళి అర్పించారు. అధికారికంగా మాత్రం రష్యా అధ్యక్షుడి బిజి షెడ్యూలు కారణంగానే అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారని వెల్లడించారు. అధ్యక్షుడికి అనేక సమావేశాలు, అంతర్జాతీయ ఫోన్‌కాల్స్ స్పందించడంలో బిజీగా గడిపారని, వచ్చేవారం హాజరుకానున్న మధ్య తూర్పుదేశాల బిజినెస్ ఫోరమ్ సమావేశాలకు ముసాయిదా రూప కల్పనలో బిజీగా ఉన్నందువల్లనే హాజరుకాలేదని మాస్కో అధ్యక్షభవనం ప్రతినిధి వెల్లడించారు. 91 ఏళ్ల గోర్బచేవ్‌ను మాస్కోలోని నోవోదెవిచి స్మశానవాటికలో సమాధి చేసారు. ఆయన సతీమణి రైసా సమాధి పక్కనే ఆయన సమాధిని ఏర్పాటు చేసారు. హౌస్‌ఆఫ్ యూనియన్స్ పిల్లర్ హాల్‌నుంచి ర్యాలీగా ఆయన భౌతిక కాయాన్ని స్మశాన వాటికకు తరలించారు. గోర్బచెవ్ కుమార్తె ఇరినా ఆయన ఇద్దరు మనుమలు శవపేటిక పక్కనే వాహనంపై కూర్చుని ర్యాలీగా వెళ్లారు. గోర్బచేవ్‌కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు ప్రకటిస్తే మాస్కో పాలకులు విదేశీ నేతలను కూడా ఆహ్వానించాల్సి ఉంటుంది. పశ్చిమ దేశాలతో నెలకొన్న వైషమ్యాలు, ఉద్రిక్తతల కారణంగాను, ఉక్రెయిన్‌పై రష్యా దండ యాత్రపరంగా ఈ అధికార లాంఛనాలతో అంత్యక్రియల నిర్వహణకు తిరస్కరించారని తెలుస్తోంది.



# విపక్ష ఐక్యతకోసం నితీష్ ఢిల్లీ పయనం

## సోనియా, రాహుల్‌తో భేటీ

### హర్యానా మాజీ సిఎం చౌతాలను కూడా కలవనున్న బీహార్ సిఎం

**పాట్నా,సెప్టెంబరు 3:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ విపక్షపార్టీలను సమైక్యపరిచే లక్ష్యంతో ఈనెల 5వ తేదీ ఢిల్లీపర్యటనకు వెళుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలనాటికి దేశంలోని విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు నితీష్ బాధ్యతలు భుజాన వేసుకున్నట్లు తెలుస్తోంది. రెండురోజుల తర్వాత నితీష్‌కుమార్ బీహార్‌కు తిరిగి వస్తారని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించి సీనియర్ నాయకులతో భేటీ అవుతారని ప్రస్తుతం రాష్ట్రంలో తమకు మిత్రపక్షంగా ఉన్నందున ముందు కాంగ్రెస్ పార్టీనుంచే ప్రారంభిస్తారని జెడియునేతలు చెపుతున్నారు. గతనెలలో బిజెపినుంచి బైటకు వచ్చినప్పటినుంచి నితీష్‌కుమార్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో టచ్‌లోనే ఉన్నారు. జెడియు నేతను జాతీయ స్థాయిలో కీలకపాత్రపోషించాలని పార్టీనేతలు ఎప్పటినుంచో ఒత్తిడి తెస్తున్నారు. అలాగే హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓంప్రకాష్ చౌతాలను కూడా కలుసుకుంటారు. చౌతాలా ఇపుడు తన పార్టీ జాతీయ లోక్‌దళ్(ఎన్‌ఎల్డీ)ని పునరుద్ధరిం చేప్రయత్నాల్లోఉన్నారు. ప్రస్తుతం రెండోసారి బిజెపి పాలనలో ఉన్న హర్యానాను తనవైపు తిప్పుకునేందుకు వీలుగా ఎన్ఎల్డీని ఆయన పటిష్టం చేస్తున్నారు.

# మణిపూర్ బిజెపిలో జెడియు ఎమ్మెల్యేల విలీనంపై హైకోర్టుకు వెళతాం

## మణిపూర్ కాంగ్రెస్‌తోపాటు జెడియుసైతం ప్రత్యేక వ్యాజ్యాలు

**గువాహతి, సెప్టెంబరు 3:** ఈశాన్యరాష్ట్రం మణిపూర్‌లో ఆరుగురుజెడియు ఎమ్మెల్యేల్లో ఐదుగురు ఎమ్మెల్యేలను బిజెపిలో విలీనంచేయడంపై న్యాయస్థానంలో సవాల్‌చేస్తామని మణిపూర్ కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది. ఎమ్మెల్యేలు అనుసరించిన తీరు రాజ్యాంగ వ్యతిరేకమని, వారి విధానాలు అనర్హతవేటును మరింత సులభతరం చేసాయని అన్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలు ప్రకారం వారిపై అనర్హత వేటు వేసే అవకాశం ఉందని, పార్టీ ఫిరాయింపుల నిరోధకచట్టంప్రయోగించనున్నట్లు తెలిపారు. పదోషెడ్యూలులోని రెండు, నాలుగు, పేరాల్లో విలీనంపరంగా ఎలాంటి అనర్హత వేటు ఉండదని, అయితే రెండు పార్టీలమధ్య విలీనం జరిగితే అది పార్టీఫిరాయింపుల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకునేందుకు దోహదంచేస్తుందన్నారు. విలీనంకచ్చితంగా రెండు పార్టీలమధ్య మూడింట రెండొంతుల మెజార్టీతో జరగాలని సూచించినట్లు కాంగ్రెస్‌ప్రతినిధి నింగోంబామ్ బూపేంద మీటీ తెలిపారు. ఇందుకు సంబంధించి హైకోర్టులో ప్రత్యేక వ్యాజ్యం దాఖలుచేసి వారిని అనర్హులుగా ప్రకటించాలనికోరతామన్నారు. పార్టీపరంగా కాకపోయినా ప్రైవేటుగా అయినా కేసులు దాఖలుచేస్తామని ప్రకటించారు. జెడియు కూడా హైకోర్టులో ప్రత్యేక వ్యాజ్యం ద్వారా వీరిని అనర్హులుగా ప్రకటించాలని కోరనున్నట్లు సమాచారం. అసెంబ్లీ స్పీకర్ ఐదుగురు జెడియు ఎమ్మెల్యేల విలీనాన్ని ఆమోదించారు. జెడియులో ఇపుడు మహ్మద్ అబ్దుల్ నసీర్ ఒక్కరే మణిపూర్‌లో ఎమ్మెల్యేగా ఉన్నారు. శనివారం బిజెపి ఐదుగురు ఎమ్మెల్యేల చేరికను స్వాగతించింది. 60స్థానాల్లో జెడియు 38 స్థానాలకు పోటీచేసింది. బిజెపికి మద్దతిస్తున్నట్లు రాష్ట్ర గవర్నర్‌కు సైతం లేఖ ఇచ్చింది.

# కీలక కేసులన్నిటిలో నేరగాళ్లకు శిక్షలు పడాల్సిందే

● శిక్షల శాతం పెంపుదలపై కొత్వాల్ సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** జంట నగరాల పరిధిలో నమోదవుతున్న కీలక కేసుల్లో నేరగాళ్లకు పడుతున్న శిక్షల శాతాన్ని మరింత పెంచే విషయమై కొత్వాల్ ఆనంద్ పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో శనివారం సమీక్షించారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ పోక్సో, ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న దాడులు, డ్రగ్స్ కేసులసహా అన్ని కీలక కేసుల్లో నేరగాళ్లకు కచ్చితంగా శిక్షలు పడాల్సిందేనని అన్నారు. ఈ విషయంలో పోలీసు అధికారులు, న్యాయవ్యవస్థలో భాగంగా వున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో మరింత సమ న్వయం చేసుకోవాలని ఆయన కోరారు. పోలీసు అధికారులు కేసుల నమోదు వరకే పరిమితం కాకూడదని, విచారణను వేగవంతం చేయడంతోపాటు అన్ని ఆధారాలను సేకరించి కోర్టు ముందు ఉంచాలని, అప్పుడే నేరగాళ్లకు శిక్షలు పడతాయన్నారు. ముఖ్యంగా పోక్సో, ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న దాడులు, డ్రగ్స్ కేసుల విషయంలో కేంద్ర హోం శాఖ సూచనలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ (సిట్ అండ్ క్రైం) ఎఆర్ శ్రీనివాస్, సిసిఎస్ జాయింట్ సిపి గజరా వు భూపాల్, ఉత్తర, దక్షిణ, మధ్య, తూర్పు మండలాల డిసిపిలు చందనదీప్తి, సాయి చైతన్య, రాజేష్‌చంద్ర, సునిల్‌దత్‌లతోపాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శైలజ, సాంబశివరెడ్డి, దుర్గాజి తదితరులు పాల్గొన్నారు.



శిక్షల శాతం పెంపుదలపై పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కొత్వాల్ ఆనంద్

## గాంధీజీ స్ఫూర్తితో మా తాత నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు

**ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తమ ఫ్యామిలీలో కూడా గాంధీజీ బోధనలతో ఉత్తేజం పొంది తెలంగాణ తిరుగుబాటు ఉద్యమంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేశారంటూ మంత్రి కెటిఆర్ ట్విట్టర్‌లో చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ ఒక ఫొటోను షేర్ చేశారు. ఈ సందర్భంలో ఫొటోలో ఉన్నది తాతయ్య (తల్లి తరపు) జె.కేశవరావు అని వెల్లడించారు. ఈ సందర్భంగా పలు వివరాలను వెల్లడించారు. గాంధీజీ బోధనలతో ఉత్తేజం పొంది తెలంగాణ తిరుగుబాటు ఉద్యమంలో 1940లో నిజాంకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. భారత ప్రభుత్వం ఆయనకు సమరయోధిగా గుర్తింపు ఇచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నాయకులు ఎంతమంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్నారన్నారు. వారికి సంబంధం లేని విషయాలను కూడా తమదని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తారన్నారు. కాగా ఈ ఫొటోలో కెటిఆర్, కవిత, ఎంపి సంతోష్‌లు ఎలా ఉన్నారో చూడవచ్చు.

### గండిపేట పార్కు ప్రారంభానికి సిద్ధం: ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

:హైదరాబాద్ నగర శివారుల్లోని గండిపేట జలాశయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పార్కు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. ఈ పార్కులో యాంఫీ థియేటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. గండిపేట పార్కును అద్భుతంగా తీర్చిదిద్దిన అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ అరవింద్‌కుమార్‌కు, హెచ్‌ఎండిఏ బృందానికి మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు. అందరమైన హైదరా బాద్ నగరానికి ఈ పార్కు మరింత శోభను తీసుకుని వస్తుందని కెటిఆర్ ట్వీట్ చేశారు. గండిపేట పార్కును 5.50 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతంగా తీర్చిదిద్దారు. రూ.35.60కోట్ల వ్యయంతో పార్కును ఏర్పాటు చేశారు. సెంట్రల్ పెవిలియన్, టికెటింగ్ కౌంటర్‌లు, ఎంట్రెన్స్‌ప్లాజా, వాక్‌వేస్, ఆర్ట్ పెవిలియన్, ఫ్లవర్ టెర్రస్, పిక్‌నిక్ స్పేసెస్, ఓపెన్‌ఎయిర్‌థియేటర్, ఇన్నర్ యాక్సెస్‌రోడ్, కిడ్స్‌ప్లే ఏరియా, ఫుడ్‌కోర్టులను రూ.35.60కోట్లతో నిర్మించారు.

## డెంగ్యూతో ఇంటర్ విద్యార్థిని మృతి

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** డెంగ్యూతో ఇంటర్ విద్యార్థిని మృతిచెందిన సంఘటన శనివారం పెద్దశంకరంపేటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని ప్రియాంక కాలనీకి చెందిన కోట మానస (17), గత ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతుంది. శనివారం పట్టణం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొగా రక్తకణాలు బాగా తగ్గినట్లు వైద్యులు తెలిపారు. దీంతో మానసను సంగారెడ్డి లోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మానస మృతి చెందింది. పట్టణంలో భవన నిర్మాణ కార్మికుడిగి పనిచేస్తున్న కోట సాయిలు, ఉమలకు ముగ్గురు సంతానం. ఇందులో 2 కుమార్తెలు, 1 కుమారుడు ఉన్నారు. మృతురాలు మానస స్థానిక మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది.



మానస (ఫైల్)

## 16న మల్టీప్లెక్స్‌ల్లో రూ.75కే సినిమా

4వేల కంటే ఎక్కువమంది వచ్చే థియేటర్లకే ఈ ఆఫర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మల్టీప్లెక్స్‌లో సినిమాను చూడాలని చాలా మంది ప్రేక్షకులు కోరుకుంటారు. అయితే ప్రస్తుతం ఉన్న టికెట్ రేట్లకు భయపడి మల్టీప్లెక్స్‌ల్లో సినిమా చూసేందుకు ప్రేక్షకులు ధైర్యం చేయడం లేదు. అలాంటి వారందరికీ మల్టీప్లెక్స్‌లో తక్కువ ధరకు సినిమా చూపించాలని మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఐఏ) నిర్ణయించింది. ఈ నెల 16వ తేదీన నేషనల్ సినిమా డే సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న మల్టీప్లెక్స్‌లలో టికెట్ రేటును 75 రూపాయలతోనే ప్రేక్షకులు సినిమా చూసేందుకు వీలును కల్పిస్తున్నట్లు ఎంఐఏ ప్రకటించింది. ఈ క్రమంలో హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో ఉన్న పీవీఆర్, ఐనాక్స్, ఏషియన్ వంటి మల్టీప్లెక్స్ థియోటర్లలో ఈ డిసౌంట్ రేటును అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఈ ఒక్క రోజు మాత్రమే తగ్గింపుతో పాటు, 4 వేల కంటే ఎక్కువ మంది సినీ ప్రేక్షకులు వచ్చే థియేటర్లలో ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని తెలిపింది.

## కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌వి అన్నీ అబద్ధాలే : మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌వి అన్నీ అబద్దాలేనని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి విమర్శించారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి కార్యా లయం శనివారం విడుదల చేసిన ప్రకటనలో సాగు పెట్టుబడిని రెట్టింపు చేశారని, ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి నడ్డి విరచారన్నారు. పిఎం కిసాన్ నిధి కింద ఇచ్చే 6 వేల రూపాయలు రాష్ట్రంలో 33 వేల మంది రైతులకే ఇస్తున్నారని చెప్పారు. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తామన్న మోదీ ఇప్పుడు దాని ఊసెత్తడం లేదని విమర్శించారు. వరి ధాన్యాన్ని కొనుగోలుకు తిరస్కరించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. స్వామినాథన్ సిఫారసుల మేరకు మద్దతు ధరలు ఇస్తామని, 60 యేళ్ల దాటిన రైతుకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు.

## బొగ్గు టెండర్ల నుండి వైదొలగిన అదానీ గ్రూప్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (ఎపి జెన్‌కో) బొగ్గు కొనుగోలు టెండర్ల ప్రక్రియ నుండి అదానీ గ్రూప్ తప్పుకుంది. గతంలో జారీ చేసిన మూడు టెండర్ల ప్రకటనల్లో కీలకంగా వ్యవహరించిన అదానీ సంస్థ ఇప్పుడు తప్పుకోవడంతో ట్రైడెంట్ కెంఫర్ లిమిటెడ్, చెట్టినాడు సంస్థలు పోటీ బిడ్‌లు దాఖలు చేశాయి. రాష్ట్ర విద్యుత్ అభివృద్ధి సంస్థ (ఎపిపిడిసిఎల్) పిలిచిన టెండర్లకు చెట్టినాడు ఒక్కటే బిడ్ వేసింది. 31 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును విదేశాల నుండి దిగుమతి చేసుకునేందుకు రాష్ట్ర విద్యుత్ ఉత్పతిత సంస్థ రెండు వేర్వేరు టెండరు ప్రకటనలు జారీ చేసింది. సాంకేతిక బిడ్‌లను అధికారులు తెరవగా, ప్రైస్ బిడ్‌ను ఈ నెల 5వ తేదీన తెరవ నున్నట్లు ఎండీ శ్రీధర్ తెలిపారు. జెన్‌కో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లకు 18 లక్షల మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి 13 లక్షల మెట్రిక్ టన్నుల మేర బొగ్గును కొనుగోలు చేయాలని ఎపి జెన్‌కో నిర్ణయించింది. ఈ సారి ఈ టెండెండర్లలో ట్రైడెంట్ కెంఫర్ లిమిటెడ్ కొత్తగా పోటీలోకి రావడం విశేషం.



## భారత్, బోట్స్‌వానాల మధ్య అగ్రికల్చర్, టూరిజం విస్తరణ

ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదలకు హైదరాబాద్ వేదిక: రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** భారత్, బోట్స్‌వానాల దేశాల మధ్య అగ్రికల్చర్, టూరిజం, వ్యాపార వాణిజ్య సంబంధాలు విస్తరించడంతోపాటు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరిచేందుకు సమ్మిట్‌లు దోహపదపడతాయని బిజెపి పార్లమెంటరీ కమిటీ సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం నగరంలోకి ఒక హోటల్‌లో ఇండియా-బోట్స్‌వానా సమ్మిత్ ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి రిపబ్లిక్ ఆఫ్ బోట్స్‌వానా హైకమిషనర్ గిల్బర్ట్ షిమానే మంగోలేతోపాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా హానరరీ కౌన్సిల్ ప్రముఖ న్యాయవాది శెట్టి ఉదయ్‌సాగర్ నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా హైకమిషనర్ మాట్లాడుతూ ఆఫ్రికా ఖండంలోని దిగువ తూర్పున ఉన్న దేశం బోట్స్‌వానా అని, ఇక్కడ గ్రేట్ సఫారీ, వైల్డ్‌లైఫ్ పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రిపబ్లిక్ ఆఫ్ బోట్స్‌వానా హనరరీ కౌన్సిల్‌గా నియమితులైన ఉదయ్‌కుమార్‌సాగర్‌ను అభినందించారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడేందుకు హైదరాబాద్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోర్చా నేషనల్ సోషల్ మీడియా ఇన్‌చార్జి పెరిక సురేష్ హైకమిషనర్‌కు ముత్యాలహారాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత దాసోజు శ్రవణ్, ఆర్‌టిసి ఎండి సజ్జనార్, సినీనటుడు సుధీర్ పాల్గొన్నారు.

### అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించకుంటే జనం క్షమించరు: లక్ష్మణ్

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుంటే టిఆర్‌ఎస్ పార్టీని ప్రజలు క్షమించరని బిజెపి పార్లమెంటరీ కమిటీ సభ్యులు డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం ఆయన మీడియా మాట్లాడుతూ సెప్టెంబరు 17ను పెరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానిస్తున్నామని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతారా? లేదా అనేది ఆయన విజ్ఞత అని తెలిపారు. ఎంఐఎం ఒత్తిడితోనే విమోచన దినోత్సవాన్ని కెసిఆర్ టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయానికి పరిమితం చేశారన్నారు. ఎనిమిదేళ్లుగా సెప్టెంబరు 17ను ఎందుకు నిర్వహించడం లేదో కెసిఆర్ తెలంగాణ ప్రజలు చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ తీరు వలన అమరుల కుటుంబాలు క్షోభిస్తున్నాయన్నారు.

## అవకాశవాద రాజకీయం చేస్తున్న టిఆర్ఎస్, బిజెపి: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్ఎస్, కేంద్రంలో బిజెపిలు ప్రజల మనోభావాలను పట్టించుకోవడం లేదని, కానీ పచ్చి అవకాశ వాద రాజకీయాలు చేస్తున్నాయని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ఎనిమిది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నాయన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంరు 17న అధికారికంగా నిర్వహిస్తామని వీళ్లు ఏరోజు చెప్ప లేదన్నారు. నేనంటే నేనని పోటీ పడుతున్నాయని, పచ్చి అవకాశవాద రాజ కీయాలకు పాల్పడతున్నాయన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు నర్సాగౌడ్ తదితరులు

## మునుగోడులో గౌడ సామాజిక వర్గానికే టికెట్ కేటాయించాలి

**మోకుదెబ్బ జాతీయ కమిటీ డిమాండ్**

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మునుగోడులో అత్యధిక ఓటర్లు కలిగిన గౌడ సామాజిక వర్గానికే అన్నిపార్టీలు టికెట్లు కేటాయించాలని అలాగే ఆష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందే కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అలాగే జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నజిల్లా మార్చాలని గౌడజనహక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) జాతీయ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ అధ్యక్షతన జాతీయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నర్సాగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు కేటాయించిన ఆత్మగౌరవ భవనాలు అన్ని నిర్మాణాలు కొనసాగుతుంటే గౌడ ఆత్మగౌరవ భవనం పనులు ఇప్పటికీ ప్రారంభించలేదన్నారు. వెంటనే పనులు ప్రారంభించి సొసైటీ లేదా పబ్లిక్ ట్రస్ట్ గా మార్చాలన్నారు.

అలాగే కల్లుగీత వృత్తికి ఇన్సూరెన్స్ మెడకిల్ నిబంధనలను వెంటనే తొలగించి రైతుభీమాలాగా అమలు చేయాలన్నారు. అంతేకాకుండా ట్యాంకబండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని పెండింగ్ లైసెన్స్‌లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కార్యనిర్వాహక అధ్య క్షులు పల్లె ఉపేందర్‌గౌడ్, కోశాధికారి బాలమల్లేశంగౌడ్, రాష్ట్ర నాయకులు కిరణ్‌గౌడ్, మమతా గౌడ్, నిర్మలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విలీన వజ్రోత్సవాలను ప్రభుత్వం ఘనంగా చేపట్టాలి

● సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సెప్టెంబరు 17న తెలంగాణ రాచరిక పాలల నుంచి స్వాతంత్ర్యం వచ్చిన రోజు అని, బ్రిటీష్ రాచరిక పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తే 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ రాష్ట్రానికి నిజాం రాచరిక పాలన నుంచి స్వాతంత్ర్యం వచ్చిందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్‌లాల్‌నెహ్రూ, హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసుకున్నారన్నారు. దేశంలో స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలు యేడాదిపాటు జరిగినట్లే తెలంగాణలో కూడా యేడాదిపాటు తెలంగాణ విలీన వజ్రోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా జరపాలన్నారు.

ఈ తెలంగాణ విలీన వజ్రోత్సవాల సందర్భంగా నెహ్రూ, పేటల్‌లతోపాటు తెలంగాణ విముక్తి పోరాటం చేసిన స్వామి రామానందతీర్థ, సర్దార్ జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పివి నర్సింహారావు, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల కమలమ్మ తదితర నిజం వ్యతిరేక తెలంగాణ విముక్తి పోరాటంలో ప్రతి ఒక్కరిని ప్రభుత్వం గౌరవించుకునేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. యేడాదిపాటు వారి పోరాటాలు, త్యాగాలపై నేటి యువతరానికి గుర్తు చేసేవిధంగా స్ఫూర్తినిచ్చే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ త్యాగధనుల వారసులను గుర్తించి వారిని తగిన విధంగా సన్మానాలు చేపట్టాలన్నారు.

### ఎన్నికల్లో లబ్ది కోసమే బిజెపి తెలంగాణ విమోచన దినం నిర్వహణ: విహెచ్

రాష్ట్రంలో త్వరలో జరగనున్న మునుగోడు ఎన్నికల్లో లబ్ది కోసమే బిజెపి తెలంగాణ విమోచన దినం నిర్వహిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హను మంతరావు అన్నారు. శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాల తరువాత బిజెపికి విమోచన దినం ఎందుకు గుర్తుకు వచ్చిందన్నారు.

బిజెపి, టిఆర్‌ఎస్‌ల మధ్య సంబంధాలు బాగున్నప్పుడు విమోచన దినం నిర్వహించాలనిపించలేదా? అని నిలదీశారు. చిత్తశుద్ది ఉంటే టిఆర్‌ఎస్ అవినీతి అక్రమాలు బయటపెట్టి, వాళ్లను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ అయినా నెరవేరిందా అన్నారు. జెపి, టిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ డ్రామాలు చేస్తున్నారన్నారు. సెప్టెంబరు 17న ఈ రెండు పార్టీలు చేస్తుందన్న నాటకంలో భాగమే అన్నారు. అమాయక ప్రజలను మోసం చేసేందుకు బిజెపి కొత్త డ్రామాలను తెర లేపుతుందన్నారు. అన్ని రంగాల్లో ధరలను పెంచడం తప్ప ప్రధాని ఒక్క మంచి పనికూడా చేయలేదన్నారు.

## తెలుగు భాషను గౌరవించుకుందాం

● భరతశర్మ అష్టావధానంలో వక్తలు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** అవధాన బాలభాస్కర బిరుదాంకితుడు ఉప్పల ధడియం భరతశర్మ చేసిన అష్టావధానం ఆహుతులందరినీ విశేషంగా ఆకట్టుకుంది. తెలుగుభాష సాహితీప్రియులందరు వేసిన పలుప్రశ్నలను గద్య, పద్యరూపం సహా పలు చంపకమాల, ఉత్పల మాలల ద్వారా అష్టావధానం చేసిన ఉప్పల ధడియం భరతశర్మ అందరి మన్ననలు పొందారు. శనివారం నారాయణగూడ కేశవ మెమోరియల్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ కామర్స్ అండ్ సైన్సెస్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ అష్టావధానం కార్య క్రమానికి కేశవ స్మారక శిక్షాసమితి అధ్యక్షుడు ఎల్.నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, అవధానం సంధానకర్తగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహరించారు. కేశవ మెమోరియల్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం, డాక్టర్ కె.సోమేశ్వరరావు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకాగా.. పృచ్ఛకుల్లో వద్లూరి ఆంజనేయులు (నిషిద్ధాక్షరి అంశం) పైన, వెలుదండ సత్యనారా యణ (సమస్యా పురాణం), గొడవర్తి సంధ్య (దత్తపది) ఎన్.శివప్రసాద్ (వర్ణన), గోనకొండ సుబ్రహ్మణ్యం (న్యస్తాక్షరి), కెవెల్ అన్నపూర్ణ (ఆశువు), ఆచార్య వేణు(వార గణనము), జి.మల్లికార్జున్‌రెడ్డి (అప్రస్తుత ప్రసంగం)లు పాల్గొని అష్టావధానాన్ని మరింతగా రంజింపజేశారు. ఈ సందర్భంగా కేశవ స్మారక శిక్షాసమితి అధ్యక్షుడు ఎల్.నర్సింహారెడ్డి మాట్లాడుతూ అష్టావధానం తెలుగు భాష నుడికారాలతో ముడిపడి ఉందన్నారు. ఇది మనిషి మెదడుకు మరింతగా పదును పెడుతుందన్నారు. ముఖ్యంగా ప్రచ్ఛకుల ప్రశ్నలు, వ్యంగ్యాలు, అసందర్భాలు అన్నీ కలగలిపి ఒక విశేషమైన రూపాన్ని ఇవ్వడం ఉప్పల ధడియం భరతశర్మ వంటి చిన్నారులకు ఆశామాషీ అంశం కాదన్నారు. వేరే భాషల్లో ఈ అవధాన ప్రక్రియ వేరు.. మన తెలుగుభాషలో అవధాన ప్రక్రియ వేరన్నారు. తెలుగుభాష అవధానంలో పెద్ద మహాసాగరాన్ని కూడా చిన్నకుండలో చూపమంటారని, అవధానం అంటే అదే అని అన్నారు. అంతకుముందు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పదహారేళ్ల చిరు ప్రాయంలోనే తెలుగుభాషపై గట్టిపట్టు సాధించి అలవోకగా అష్టావధానం చేస్తున్న ఉప్పల ధడియం భరతశర్మ నేటితరం యువతకు ఆదర్శనీయమైన బాలుడని అన్నారు. 16 యేళ్ల చిరుప్రాయంలో ఉన్న భరతశర్మను చూస్తుంటే ఎవరికైనా ముచ్చటగొల్పక తప్పదన్నారు. తెలుగు భాషను, నుడికారాన్ని గౌరవించుకునే సంస్కృతి మన తెలుగువారికే తప్ప మరో కరికి ఉండదన్నారు. పృచ్ఛకుల ప్రశ్నల ద్వారా అవధానంలో కొత్తకొత్త ప్రయోగాలు చేస్తుంటేనే తెలుగుభాషకు మరింత గౌరవం పెరుగుతుందని కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అందుకే నేటితరం చిన్నారులకు తెలుగుభాషను నేర్పాలని, ఆ భాషను గౌరవించేలా చేయాలని అష్టావధానం సంధానకర్త డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి సూచిం చారు. కాగా ఈ సందర్భంగా అష్టావధానం చేసిన ఉప్పల ధడియం భరతశర్మను ఘనంగా సన్మానం చేశారు.



## కౌలు రైతులకు రుణఅర్హత కార్డులు ఇవ్వాలి

**317 జిఒ ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి**

**ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిపిఎం నేతల విజ్ఞప్తి**

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి శనివారం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావును ప్రగతిభవన్‌లో కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 15 లక్షల మంది కౌలురైతులున్నారని.. వారి ద్వారానే రాష్ట్ర వ్యాప్తంగా 30 శాతం భూమి సాగవుతుందని.. వారందరికీ 2011 కౌలురైతుల చట్టం ప్రకారం రుణార్హత కార్డులను ఇవ్వాలని కోరారు. అలాగే 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఇప్పటి వరకు 13 లక్షల ఎకరాలకుగానూ 3.5 లక్షల మంది హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారని.. సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత 8 సంవత్సరాల నుంచి వ్యవసాయ కార్మికుకు కనీస వేతనాల జీవో సవరించలేదని .. రోజు కూలీ రూ. 600 ఉండేవిధంగా వెంటనే జీవోను సవరించాలన్నారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. జీవో నంబర్ 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని.. ఉపాధ్యా యులకు బదలీలు, పదోన్నతులు చేపట్టి.. ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాలన్నారు. ధరణి పోర్టల్‌లో సవరణలు చేసి.. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిఎంను కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. సిపిఎం నేతలు సమర్పించిన సమస్యలు అన్ని న్యాయమైనవేనని.. పోడుభూముల సమస్యలను త్వరలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సీఎం కేసీఆర్ చెప్పినట్టు సీపీఎం నేతలు తెలిపారు.

## దొడ్డిదారి ప్రమోషన్లతో నిరుద్యోగులకు తీరని అన్యాయం

● గ్రూప్-2 పోస్టులను 2వేలకు.. గ్రూప్-4 పోస్టులు 25వేలకు పెంచాలి

● బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ మొత్తం పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించినా సంబంధిత అధికారులు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా మొత్తం భర్తీ చేయకుండా దొడ్డిదారిన ప్రమోషన్లు ఇస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి గ్రూ2 పోస్టులు 2వేలకు ..గ్రూప్ 4పోస్టులు 25వేలకు పెంచాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్2 సర్వీసుల్లో 24 ప్రభుత్వ శాఖల పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా కేవలం 12 ప్రభుత్వశాఖల పోస్టులను మాత్రమే నోటిఫై చేశారని అందులోనూ పోస్టులను కూడా పూర్తి స్థాయిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కింద నోటిఫై చేయకుండా పాక్షికంగా నోటిఫై చేశారన్నారు. ముఖ్యంగా సాంఘీక సంక్షేమశాఖలో ఏఎస్‌డబ్ల్యూఓ, బిసి సంక్షేమశాఖలో ఏబిసిడబ్ల్యూఓ, గిరిజన శాఖలో ఏటిడబ్ల్యూఓ ఇలా 12 ప్రభుత్వ శాఖల్లోని గ్రూప్2 సర్వీస్ పోస్టులను నోటిఫై చేయలేదన్నారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులను లెక్కించడంలో కొందరు ఉన్నతాధికారులు నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. గత ఆరుసంవత్సరాలుగా ఎంతమంది రిటైర్డ్ అయ్యారు ? ఎంతమంది ప్రమోషన్లు పొందారు ? కొత్త పోస్టులు ఎన్ని సృష్టిచబడ్డాయనే లెక్కలు లేకుండా పోయాయన్నారు. జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 25లక్షల మంది డిగ్రీ, పి,జి ఇంజనీరింగ్ తదితర వృత్తి విద్యాకోర్సుల్లో చదివిన విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నారన్నారు. కావున అధికారులు ఖాళీగా ఉన్న అన్నిపోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, పగిళ్ల సతీష్, సి.రాజేందర్, టి.ఆర్ చందర్, శివకుమార్, దీపికా బిల్లా, బత్తుల మల్లేష్‌యాదవ్, భాస్కర్ ప్రజాపతి,నిఃల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

# మాజీ తహశీల్దార్ సుజాత గుండెపోటుతో మృతి



చింతల సుజాత(ఫైల్)

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** షేక్‌పేట మాజీ తహశీల్దార్ చింతల సుజాత(46) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. డెంగ్యు వ్యాధి రావడంతో తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ సభ్యులు ఆమెను వారం రోజుల కింద ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. గతేడాది ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు ఆమెను అరెస్టు చేశారు. ఆమె జైలులో ఉన్న సమయంలో ఆమె భర్త ఉస్మానియా విశ్వవిద్యా లయం ప్రొఫెసర్ అజయ్ చిక్కడపల్లిలో ఓ మూడంతస్తుల భన వం నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబరు 14లోని ఓ భూవివాదంలో లంచం తీసుకున్నా రన్న ఆరోపణలపై అవినీతినిరోధక శాఖ అధికారులు తహశీల్దార్ సుజాతను 2020 జూన్ 8న అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆమె బెయిల్‌పై విడుదల అయ్యారు. కాగా భర్త మృతి చెందిన సమయంలో జైలులో ఉన్న సుజాత ఏసీబీ కోర్టు ప్రత్యేక అనుమతి తీసుకుని తన భర్త అంత్యక్రియాల్లో పాల్గొ నడం ఆ రోజు అందరిని కలచివేసింది. షేక్‌పేట ఎమ్మార్వోగా పనిచేస్తున్న సమయంలో 2020 జూన్ 8న జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 14లోని రూ.40కోట్ల విలువలచేసే భూవివాదంలో ఏసీబీ అధికారులు షేక్‌పేట్ ఆర్ఐ నాగార్జునరెడ్డి రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటుండగా ఆయనను అరెస్టు చేయగా ఆ సమయంలో షేక్ ఎమ్మార్వోగా సుజాత విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ఆమె నివాసంపై కూడా ఏసీబీ అధికారులు దాడులు చేసి రూ.30లక్షల నగదును స్వాధీనం చేసుకుని ఆమెను అరెస్టు చేశారు. ఆ తర్వాత ఆమె బెయిల్‌పై విడుదలయ్యారు. అనంతరం ఆమె చిక్కడపల్లిలోని తన బంధువుల వద్దే ఉంటోంది. కాగా బెయిల్‌పై బయటకు వచ్చిన అనంతరం చింతల సుజాత కొంత అనారోగ్యానికి గురైంది. అనంతరం ఇటీవల ఆమెకు డెంగ్యూ వ్యాధి రావడం, తీవ్రమైన గుండెపోటు రావడంతో శనివారం ఉదయం ఆమె మరణించింది. అంత్యక్రియలు బన్సీలాల్‌పేట స్మశానవాటికలో నిర్వహించారు.

# ఇబ్రహీంపట్నం కు.ని చావుల పాపం కెసిఆర్ సర్కారుదే బిజెపి నేత దాసోజుశ్రవణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లో నలుగురు మహిళల చావులకు కారణమైన బాధ్యుతలని రక్షించాలని, ప్రభుత్వ వైఫల్యాలని కప్పిపుచ్చాలని హెల్త్ డైరక్టర్ శ్రీనివాస్ ప్రయత్నిస్తున్నాని బిజెపి నేత దాసోజుశ్రవణ్ అన్నారు. ఇబ్రహీంపట్నం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చావులపై డా.దాసోజుశ్రవణ్ సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు.తమ వైఫల్యాలను కప్పిపుచ్చాలనే దుర్మార్గమైన ప్రయత్నం చేస్తున్న తరుణంలో జాతీయరాజకీయాలతో తీరికలేక ముఖ్యమంత్రి కెసిఆర్ జరుగుతున్న ఈ మోసాన్ని సరిదిద్దే కనీస బాధ్యతుందన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII

**(Declaration) రూఢీ ప్రకటన**

భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

నెం.G2/284/2021 తేది: 21.03.2022.
గెజిట్ నెం.80/22

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలములోని తిమ్మాయిపల్లి గ్రామము వద్ద ప్యాకేజి నెం.29 డిస్ట్రిబ్యూటరి-82 మేజర్ 12ఎ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.5.16 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి-82 మేజర్ 12ఎ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥ 5.16 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి-82 మేజర్ 12ఎ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామం : తిమ్మాయిపల్లి మండలం : చారకొండ జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ఎస్.డి. నెం. | పట్టా/ఇనాం ఈ., | భూవర్గీకరణ మెట్ట/ఆరుతడి/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 236 | పట్టా | మెట్ట | 2.32 | కిషన్‌తండ్రి:బుచ్చయ్య(1.24) ఇండ్ల ప్లాట్లు (1.08) జి.రమాకాంత్‌రెడ్డి తండ్రి : యాదవ రెడ్డి ఎన్.భాస్కర్‌రావు తండ్రి : మోహన్‌రావు స్టాలిన్ అబ్బూరి తండ్రి : యోహన్ | 237 | 523 | 235 | 285 | లేవు | లేవు | ఇండ్లు | 1.08 |
| 2 | 234 | పట్టా | మెట్ట | 0.20 | కిషన్ తండ్రి: బుచ్చయ్య (0.20), కాశం తండ్రి : కాయన్న బంటువద్దుల భర్త:కిషన్ | 239 | 235 | 230 | 234 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 230 | లావుని పట్టా | మెట్ట | 0.19 | కోటయ్య మరియుఇతరులు (0.19), ఈరగల్లకాయన్న తండ్రి : రాజన్న ఖాజామొయినోద్దీన్ కరం ఉన్నీసా బేగం తండ్రి అహమ్మద్‌మైనోద్దీన్ జంతుక వెంకటయ్య తండ్రి : రామస్వామి జంతుక దేవస్వామి తండ్రి : చంద్రయ్య జంతుక కళమ్మ భర్త : దేవస్వామి కొండ్రెడ్డి ముత్యాలు తండ్రి : ఈదమయ్య యర్కలి పెంటయ్య తండ్రి : యల్లయ్య వసునూరి శంకరమ్మ భర్త : చిన్న జంగయ్య దాలలి చంద్రయ్య తండ్రి : కోటయ్య ఈరగల్ల ఈదన్న తండ్రి : రాజన్న మల్లాపురం లక్ష్మమ్మ భర్త : కిష్టయ్య జంతుక లక్ష్మయ్య తండ్రి : చిన్నయ్య వసునూరి పెద్దజంగయ్య తండ్రి : రామచంద్రయ్య కాగుల భాగ్యమ్మ భర్త : నిరంజన్ ఎటిరె నారమ్మ భర్త : బాలయ్య | 259 | 597 | 229 | 234 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 229 | పట్టా | మెట్ట | 0.29 | కె.అర్జున భర్త:శ్రీనువాసులు బి.జ్యోతి భర్త:లక్ష్మణశర్మ లట్టుపల్లి రవి తండ్రి : యట్లయ్య లట్టుపల్లి శేఖర్ తండ్రి : యట్లయ్య | 230 | 598 | 228 | 230 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 228 | పట్టా | మెట్ట | 0.36 | కె.అర్జున భర్త:శ్రీనువాసులు బి.జ్యోతి భర్త: లక్ష్మణశర్మ తెడ్లపల్లి సురేందర్‌రావు తండ్రి: రాఘవేందర్‌రావు రాత్లవాత్ పద్మ భర్త : రామదాసు లట్టుపల్లి వెంకటమ్మ భర్త : అంజయ్య | 225 | 598 | 227 | 229 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 5.16 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును, లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమి భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమిలేని వారిగాగాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- సంయుక్త కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/-జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.NO: 582/LA/PP/Advt/Pub/2022-23


# వైద్య విద్యార్థులకు దిక్సూచి డా. నోరి దత్తాత్రేయుడు ఆత్మకథ 'ద జర్నీ ఆఫ్ మై లైఫ్'

## తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



డా. నోరి దత్తాత్రేయుడు ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి తన్నీరు హరీష్‌రావు, కె.ఆర్.మూర్తి, ఎల్.వి.సుబ్రహ్మణ్యం. పార్థసారథిరెడ్డి, డా. నోరి దత్తాత్రేయుడు తదితర అతిథులు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** ఒక విజయవంతుడైన వైద్యుడి జీవితంలో ఎంత శ్రమ, ఎన్ని కష్టాలు, ఎదుర్కొన్న ఒడిదుడుకులు ఉంటాయి... వాటిని ఎలా అధిగమించి అత్యున్నతస్థాయికి చేరుకోవడం జరిగిందో విపులంగా తెలియజేస్తూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కేన్సర్ నిపుణుడు డా. నోరి దత్తాత్రేయుడు ఆత్మకథ 'మంటాడ టూ మాన్‌హత్తన్' '(ద జర్నీ ఆఫ్ మై లైఫ్') పాఠకులందరికీ సవివరంగా తెలుపుతుందని, ముఖ్యంగా వైద్య విద్యార్థులు ప్రతీఒక్కరికీ దిక్సూచి, స్ఫూరిదాయకంగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థికశాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఎమెస్కో ఆధ్వర్యంలో శనివారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సీనియర్ సంపాదకుడు కె.రామచంద్రమూర్తి సభాధ్యక్షతన జరిగిన డా. నోరి దత్తాత్రేయుడు ఆత్మకథ 'ద జర్నీ ఆఫ్ మై లైఫ్' పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి తన్నీరు హరీష్‌రావు సభాధ్యక్షుడు కె.రామచంద్రమూర్తి, ఆత్మీయ అతిథులు ఎల్.వి.సుబ్రహ్మణ్యం, బండి పార్థసారథిరెడ్డి, రచయిత డా. నోరి దత్తాత్రేయుడు, ఎమ్మెస్కో విజయకుమార్ తదితరులతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ సుప్రసిద్ధ భారతీయ వైద్యుడు, ప్రపంచవ్యాప్తంగా కేన్సర్ నిపుణుడుగా గొప్ప పేరుప్రఖ్యాతులు గాంచడంతోపాటు అమెరికా అధ్యక్షుడితోపాటు పేదవారికి సైతం వైద్యం చేసిన సుప్రసిద్ధ భారతీయ వైద్యుడు డా. నోరి దత్తాత్రేయుడు ఆత్మకథ పుస్తకాన్ని నేడు ఇంతమందితో కలిసి ఆవిష్కరించడం ఎంతో ఆనందం, గర్వంగా ఉందని, ఇదొక అద్భుతమైన పుస్తకమని కొనియాడారు. ప్రపంచంలో కేన్సర్ చికిత్సలో వస్తున్న అధునాయత విధానాల గురించి పూర్తిగా వివరించడం జరిగిందని, వైద్య విద్యార్థులతోపాటు ఈ పుస్తకాన్ని ప్రతీపౌరుడూ చదవాల్సిన అవసరం ఉందని, ఇందులో కేన్సర్‌ను జయించిన వారి విజయాలు పొందుపరిచారని, పాఠకులందరి హృదయాలకు తప్పక తాకుతుందని, ఎంతో స్ఫూర్తినిస్తుందని హరీష్ స్పష్టంచేశారు. పార్థసారథిరెడ్డి తెస్తున్న అధునాతన ఆస్పత్రికి డా. నోరి దత్తాత్రేయుడు సలహాదారుడుగా ఉండడం చాలా గొప్ప విషయమన్నారు. అలాగే ప్రభుత్వ ఎంఎన్‌జె ఆస్పత్రికి కూడా సలహాదారుడుగా ఉండి మంచి వైద్యం పేదలకు అందించే విధంగా పూర్తిసహకారం అందించాలని హరీష్‌రావు డా. దత్తాత్రేయుడును కోరారు. అనంతరం ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న మెరుగైన వైద్యం తదితర అంశాలను విశదీకరించారు.

# బాలికపై అత్యాచారం చేసిన జిమ్ ట్రైనర్ అరెస్ట్

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** కాలనీలో నిత్యం కనిపంచే ఓ బాలికను మర్యాదపూర్వకంగా, ప్రేమతో పలుకరించసాగాడు ఓ జిమ్‌ట్రైనర్. ఈ క్రమంలోనే ఆ బాలికను కిడ్నాప్‌చేసి అత్యాచారం చేసిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసకుంది. తల్లిదండ్రుల ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టి శనివారం అతనిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. జీడిమెట్ల పోలీసులు తెలిపిన ప్రకారం.. నెహ్రూనగర్‌కు చెందిన ఓ బాలిక పదోతరగతి చదువుతుంది. సమీపంలో నివసిస్తూ జిమ్‌లో ట్రైనర్‌గా పనిచేస్తున్న విశ్వ(23) ఆ అమ్మాయితో చనువుగా ఉండిబయటకు వెళ్లి వద్దామంటూ కిడ్నాప్‌చేశాడు. ఈవిషయం గతనెల 29న జర గగా అమ్మాయితల్లిదండ్రులు తమకూతురు కనిపించడంలేదని పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ముమ్మరంచేయడాన్ని తెలుసుకున్న విశ్వ శనివారం ఆ బాలికను ఇంట్లో దింపేసి పారిపోయేందుకు యత్నించాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతనిని పట్టుకుని అరెస్టుచేశారు. అమ్మాయినితీసుకువెళ్లిన విశ్వపై కిడ్నాప్‌కేసుతో పాటు ఫోక్సో కేసు నమోదుచేసినట్లు జీడిమెట్ల సిఐ పవన్ తెలిపారు.

## ఆసియా టి20 కప్ మ్యాచ్‌ల బెట్టింగ్
# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన కేడీలు




**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** దుబాయ్‌లో జరుగు తున్న ఆసియా కప్ టి.20 మ్యాచ్‌లను బెట్టింగ్ చేస్తున్న ఓ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంద ర్భంగా వీరి వద్ద నుంచి లక్షా 81 వేల రూపాయల నగదుతో పాటు నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి శనివారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని ఛత్రినాక కు చెందిన విజయ్ రాజ్ (39) మద్యం దుకాణం నిర్వాహకుడు. కరోనా కారణంగా ఏర్పడ్డ లాక్ డౌన్ సమయంలో ఇతను దారితప్పి క్రికెట్ బెట్టింగ్ వైపు మళ్లాడు. ఈ క్రమంలో మహారాష్ట్రకు చెందిన అలీ అనే ప్రధాన బుకీతో చేతులు కలిపి గోల్డెన్‌ఎక్స్ఛ్. పిఆర్‌ఓ అనే అప్లికేషన్‌ను కొని దాని ద్వారా పాతబస్తీకే చెందిన తన అనుచరులు భరత్ (28),హేమంత్ (30), రాజు (40)లతో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేసి వారికి యూజర్ ఐడిలు ఇచ్చి తమకు తెలిసిన వారితో క్రికెట్ మ్యాచ్‌లను పందాలు కాయసా గారు. ప్రస్తుతం దుబాయ్‌లో జరుగుతున్న ఆసియా కప్ మ్యాచ్ లను ఈ ముఠా పందెం కాస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీసులతో పాటు ఛత్రినాక పోలీసులు కలిసి శుక్రవారం రాత్రి వీరి స్థావరంపై దాడిచేశారు. ఈ సందర్భంగా విజయ్ రాజ్‌తో పాటు అతని అనుచరులు ముగ్గురు దొరికిపోగా వారి వద్ద నుంచి లక్షా 81 వేల రూపాయల నగదును నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఛత్రినాక పోలీసులకు అప్పగించారు. ఈ కేసులో ప్రధాన బుకీ పరారీలో వుండగా అతని కోసం గాలిస్తున్నారు.

# చరిత్రను వక్రీకరించేందుకే జాతీయ సమైక్యతా దినోత్సవం

## రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్



**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను సెప్టెంబరు 17 నిర్వహించాలని కెసిఆర్ ప్రభుత్వం నిర్ణయించడం బిజెపి సాధించిన విజయం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన తరువాత కెసిఆర్ ప్రభుత్వంతో సహా కాంగ్రెస్, ఎంఐఎం, కమ్యునిస్టు వంటి గుంట నక్కల పార్టీలన్ని దిగి వచ్చాయన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని అనేక సంవత్సరాలుగా పోరాటంచేస్తున్న పార్టీ అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఎందుకు జరపలేదని ప్రశ్నించారు. ఎంఐఎం మెప్పు కోసం తెలంగాణ విమోచన చరిత్రనే వక్రీకరిస్తున్న కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించిందన్నారు.

సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాల నిర్వహణ విషయంలో అనేక సార్లు మాట మార్చిన వ్యక్తి సిఎం కెసిఆర్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదంటూ తెలంగాణ ఉద్యమ సమయంలో నాటి సిఎం రోశయ్య తిట్టిన కెసిఆర్, తెలంగాణ వచ్చిన సమయంలో మాట మార్చాడన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత మాట మార్చిండన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాలను జరపాలని నిర్ణయించగానే దిగొచ్చి తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్స వాల పేరుతో ఉత్సవాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యా రన్నారు. తెలంగాణ విమోచన చరిత్రను వక్రీకరించే కుట్ర జరుగుతుందన్నారు. దారుస్సాలాం నుంచి ఆదేశాల వచ్చిన తరువాతే కెసిఆర్ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల జపం చేస్తున్నడు. కాంగ్రెస్ కూడా అదే జపం చేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ తెలంగాణ ఉద్యమం సమయంలో కెసిఆర్ తెలంగాణ విమోచన దినోత్సవం చేస్తానని హామి ఇచ్చి మరిచిపోయినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటునే వ్యతిరేకించిన పార్టీ ఎంఐఎం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని పార్టీ ఎంఎఊం అన్నారు. రజకార్ల వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న పార్టీ ఆదేశాలను టిఆర్‌ఎస్, కాంగ్రెస్, కమ్యునిస్టులు పాటిస్తున్నారన్నారు.

# 17న జాతీయ సమైక్యతా దినోత్సవం

≫ రాజకీయంగానూ ఎన్నో ఏళ్ల నుంచి చర్చ నడుస్తోంది కూడా. తాజాగా... శనివారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. 2022 సెప్టెంబర్ 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. అంతేకాదు.... సెప్టెంబర్ 16,17,18 తేదీలల్లో మూడురోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా....'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమానికి 2022 సెప్టెంబర్ 17నాటికి 75 సంవత్సరాల్లోకి అడుగిడుతున్న నేపథ్యంలో....సెప్టెంబర్ 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటిస్తూ సెప్టెంబర్ 16,17,18 తేదీల్లో మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా...'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేబినెట్ సమావేశం నిర్ణయించింది. ఈ వజ్రోత్సవాల ముగింపు వేడుకలను వచ్చేఏడాది 2023 సెప్టెంబర్ 16,17,18 తేదీల్లో మూడు రోజులపాటు ఘనంగానిర్వహించాలనికేబినెట్ తీర్మానించింది.

**తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల ప్రారంభం**

తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల ప్రారంభంలో భాగంగా 3 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను కేబినెట్ నిర్ణయించింది. సెప్టెంబర్ 16వ తేదీన... రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థులు, యువతీ యువకులు, మహిళలతో భారీ ర్యాలీలు నిర్వహించాలని తీర్మానించింది. సెప్టెంబర్ 17న జాతీయ జెండాను ఆవిష్కరించనున్న సిఎం కెసిఆర్ సెప్టెంబర్ 17న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రసంగిస్తారు. అదే రోజు అన్ని జిల్లా కేంద్రాల్లో మంత్రులు,మున్సిపాలిటీ,పంచాయతీ కేంద్రాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని కేబినెట్ స్పష్టం చేసింది.. అదే రోజు(సెప్టెంబర్ 17) మధ్యాహ్నం, హైదరాబాద్‌లోని బంజారాభవన్,ఆదివాసీ భవనాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభిస్తారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా నుంచి ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం మీదుగా ఇందిరా పార్కు వద్ద గల ఎన్టీఆర్ స్టేడియం వరకు గుస్సాడీ, గోండు, లంబాడి తదితర కళారూపాలతో సాంస్కృతిక ప్రదర్శనలతో భారీ ఊరేగింపు ఉంటుంది. అనంతరం అక్కడే బహిరంగ సభ నిర్వహిస్తారు. ఈ సభకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారు.

**సెప్టెంబర్ 18న స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానాలు**

సెప్టెంబర్ 18 అన్ని జిల్లా కేంద్రాల్లో స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానాలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. కవులు, కళాకారులను గుర్తించి సత్కరించాలని, ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ స్పూర్తిని చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని కేబినెట్ తీర్మానించింది.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6

**ప్రాథమిక ప్రకటన**

స్పెషల్ డిప్యూటీ కలెక్టరు వారి కార్యాలయము (భూసేకరణ) గద్వాల
భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

జిల్లా కలెక్టరు జోగులాంబ గద్వాల ప్రొసీడింగ్స్ నెం.G/647/22 తేది: 08.08.2022.
ప్రత్యేక ఉపకలెక్టరు, (భూసేకరణ) జె.యల్.ఐ.పి.లేఖ నెం.A1/127/13 తేది: 08.08.2022.
జిల్లా రాజ పత్రం నెం.G/60/2022

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలము మిట్టదొడ్డి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.1.13సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా D6/4R కాలువ ప్యాకేజి నెం. 107 నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా గారు భావిస్తున్నారు. తెలంగాణ భూసేకరణ సవరణ చట్టము 2016 (యాక్ట్ నెం. 21/2017) సెక్షన్ 10ఎ క్రింద మినహాయింపు ఇచ్చియున్నారు. కావున నీటి పారుదల శాఖ ప్రాజెక్టుకు సామాజిక ప్రభావము అధ్యయన నివేదిక అవసరం లేనందున అనుబంధంలో పేర్కొనిన భూములకై నోటీసు జారీ చేయనైనది.

**షెడ్యూలు**

| క్ర. సం. | సర్వే నెం./ఎస్.డి. నెం. | పట్టా/ఇనాం ఈ., | భూవర్గీకరణ మెట్ట/ఆరుతడి/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల వివరములు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 335 | పట్టా | మెట్ట | 0.79 | 1)హరిజన్ చంద్రాముడు తండ్రి: యర్ర తిమ్మన్న 2)హరిజన చిన్న భీమన్న తండ్రి: నర్సయ్య 3) హరిజన వుసేని తండ్రి : పెద్ద బోర్సన్న 4) హరిజన మారెప్ప తండ్రి : పెద్ద బోర్సన్న | - | - | - | - | - | | | |
| 2 | 340 | లావుణి పట్టా | మెట్ట | 0.34 | 1)రాజు తండ్రి :తిమ్మన్న మరియు ఇతరులు | - | - | - | - | - | | | |
| | | | | 1.13 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టరు, జోగులాంబ గద్వాల జిల్లా గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, జె.ఎల్.ఐ.పి., గద్వాల, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకణపై ఏమైనా అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గానీ ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, జె.ఎల్.ఐ.పి., గద్వాల గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల
సం/- అదనపు కలెక్టరు జోగులాంబ గద్వాల జిల్లా
సం/-కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా

DIPR.NO: 590/LA/PP/Advt/Pub/2022-23


# గణేశ నిమజ్జనంపై ఎలా ముందుకు వెళదాం?

## పోలీసు, బల్దియా అధికారుల మల్లగుల్లాలు
## అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గంలో ఈ యేడాది నిమజ్జనం లేనట్లే?

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ట్యాంక్‌బండ్‌లో గణేష్ నిమజ్జనంపై ఎలా వ్యవహరించాలనే దానిపై పోలీసు, బల్దియా అధికారులు మల్లగుల్లాలు పడుతు న్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారుచేసిన భారీ గణపతి విగ్రహాలను ఎట్టి పరిస్థితుల్లోనే ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేసేందుకు వీల్లేదని, ఒకవేళ నిమజ్జనం చేయా ల్సి వస్తే హుస్సేన్‌సాగర్‌లో ప్రత్యేకంగా రబ్బర్ డ్యాం ఏర్పాటు చేయాలని, దీంతో పాటు అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గంలో ఎలాంటి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వీల్లేదని గత ఏడాది హైకోర్టు ఆక్షేపించడం, చివరి నిమిషంలో ఒక్క సంవత్సరం కోసం అంటూ ఆంక్షలతో అనుమతించి, 2022 నాటికి విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని హైకోర్టు ఆదేశించడం విదితమే. అయితే ఈ విషయంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధం కాకపోడంతో మరో వారం రోజుల్లో జరగనున్న నిమజ్జనం ఎలా జరుగుతుందనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో సర్కారు ముందుగానే మేల్కొని భారీ విగ్రహాలకు బదులు ఐదు నుంచి పది అడుగులలోపు వుండే మట్టి విగ్రహాలనే ఏర్పాటయ్యేలా చూసి వుంటే ఇప్పుడు సమస్యలు వుండేవి కాదని పర్యావరణవేత్తలు అంటున్నారు.

గణేష్ విగ్రహాల నిమజ్జనంపై మరోసారి సర్కారీ విభాగాల అధికారులకు టెన్షన్ తప్పేలా లేదు. ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనం విషయంలో కొంత కాలంగా వివాదాలు తలెత్తడం, దీనిపై పర్యావరణవేత్తలు హైకోర్టులో పిటిషన్లు వేయడం, దీనికి ప్రతిగా సర్కారు కోర్టును ఆశ్రయించి అనమతులు పొందడం తెలిసిందే. అయితే ఇదంతా గత ఏడాదికి ముందువరకు సాఫీగా సాగినా 2021లో హైకోర్టు ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం విషయంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు క ఠిన ఆంక్షలతో ఆ ఒక్క ఏడాదికి మాత్రమే అనుమతులు ఇవ్వడం విదితమే.

వాస్తవానికి ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనంపై వివాదం ఈ నాటిది కాదు. రెం డు దశాబ్దాలుగా దీనిపై వివాదం కొనసాగుతోంది. ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనం కోసం వస్తున్న భారీ విగ్రహాల సంఖ్య వేలల్లో వుంటోంది. ఒకప్పుడు వీటి సంఖ్య మహా అయితే వెయ్యి నుంచి రెండు వేల వరకు మాత్రమే వుండేవి. కానీ నేడు వీటి సంఖ్య 20 వేల వరకు వుంటోంది. ఇదే సమయంలో మ ధ్య తరహా విగ్రహాలు మరో 30 వేల వరకు వుంటున్నాయి. దీనికి తోడుగా చిన్నా చితక విగ్రహాలు మరో 50 వేలకు పైగానే వుంటున్నాయి. ఈ లెక్కన ట్యాంక్‌బండ్ లో నిమజ్జనం అవుతున్న విగ్రహాల సంఖ్య లక్షకు పైగానే వుంటున్నాయని చెప్పాలి. ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనం కోసం వచ్చే విగ్రహాలు శివారు ప్రాంతాలతో పాటు పొ రుగు జిల్లాల నుంచి కూడా వస్తుండడం గమనార్హం. శివార్లలో ప్రతిష్టిస్తున్న భారీ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌కు తేకుండానే సమీపంలోని మీర్ ఆలం చెరువుతో పాటు ఇత ర చెరువుల్లో నిమజ్జనం చేసే వీలున్నా అనేకానేక కారణాల వల్ల వీటిని ట్యాంక్‌బండ్‌కు తీసుకువస్తున్నారు. దీంతో నిమజ్జనం రోజున ట్యాంక్‌బండ్ వద్ద తిరునాళ్ల జాత రను తలపించే విధంగా సందడి వుంటోంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌ను ఒకటిచేసే అప్పర్ ట్యాంక్‌బండ్, లోయర్ ట్యాంక్‌బండ్ రహదారులను ఆ రోజున పూర్తిగా మూసి వేస్తుండడంతో సాధారణ ప్రజలు నానా ఇక్కట్లకు గురవుతున్నారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతాల ప్రజలు పోటీపడి మరీ భారీ గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తుండడం రాను రాను ఎక్కువవుతోంది. ఈ విగ్రహాలను ఆయా ప్రాంతాల వారు ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనం చేసేందుకు ఇష్టపడుతుండడం విశేషం. ఇలా జరగడా నికి అనేక కారణాలు వున్నా ఎక్కడి విగ్రహాలను ఆయా ప్రాంతాలలోని చెరువులు కుంటలలోనే నిమజ్జనం చేసేలా అక్కడి ప్రజలను నాయకులు, పోలీసులు ఒప్పించలేక పోతున్నారు. ఈ కారణాల వల్ల ట్యాంక్‌బండ్‌పై తాకిడి ప్రతీ ఏడాది పెరుగుతూనే వుంది. దీని కారణంగా ట్యాంక్‌బండ్ కలుషిత మవుతోందని పర్యావరణవేత్తలు అం టున్నారు. వాస్తవానికి ఒక్క గణేష్ విగ్రహాల కారణంగానే ట్యాంక్‌బండ్ కలుషితం అవడం లేదని అందరికి తెలిసిందే. శివార్లలోని పారిశ్రామికవాడల్లోగల పరిశ్రమల నుంచి వెలువడుతున్న కలుషిత జలాలు, పారిశ్రామిక వ్యర్థాలు నేరుగా ట్యాంక్‌బండ్‌లో కలుస్తున్నా దీనిని నివారించడంలో సర్కారు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసు కోలేక పోవడం అతిపెద్ద వెలితిగా చెప్పాలి. ట్యాంక్‌బండ్‌లోకి వచ్చే కలుషిత జలాలను శుద్ధి చేసేందుకు ఎన్టీఆర్ మార్గ్‌లో ట్రీట్‌మెంట్ ప్లాంట్ వుండగా నెక్లెస్ రోడ్, సం జీవయ్య పార్క్ వద్ద పారిశ్రామిక వ్యర్థాలు, డ్రైనేజీ నీరు నేరుగా కలుస్తుండడం బహిరంగ రహస్యమే. ఈ కలుషిత జలాలను శుద్ధి చేసేందుకు ప్లాంట్ నిర్మించాలని చాలా కాలంగా అనుకుంటున్నా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. ఇలా ట్యాంక్‌బండ్ జలాలు కలుషితం కావడానికి అనేక కారణాలు వున్నా వినాయక విగ్రహాల వల్లే ఇదంతా జరుగుతుందని కొందరు చెబుతుండడాన్ని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తప్పుపడుతోంది. ఈ విషయాన్ని సర్కారు హైకోర్టుకు మరోసారి విన్నవించి ఈ ఏడాది కూడా నిమజ్జనం సాఫీగా సాగేలా చూడాలని సమితి నిర్వాహకులు కోరుతున్నారు. ఇక నిమజ్జనాకి మరో ఐదు రోజులు మాత్రమే గడువు వుండడంతో సర్కారు ఎలా చెబితే అలా చేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. ఇప్పటికైతే ట్యాంక్‌బండ్ వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదు. గత ఏడాది హైకోర్టు ఆదేశాల మేర కు ఈ ఏడాది అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గంలో నిమజ్జనం వుండే అవకాశాలు లేవని చెప్పాలి. నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్‌లో క్రేన్లు ఏర్పాటు కాగా ఇక్కడే నిమజ్జనం జరిగేలా చూసేందుకు అధికారయంత్రాంగం సన్నద్ధమవుతోంది.

### మధ్యే మార్గమే మేలంటున్న పర్యావరణవేత్తలు

కాగా ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ఆంక్షల నేపథ్యంలో సర్కారు మధ్యే మార్గం అనుసరించడం సబబని పర్యావరణవేత్తలు అంటున్నా రు. ఈ సారి కూడా ఎలాగూ భారీ విగ్రహాలు ప్రతిష్టించినందున వీటిని ఇతరచోట్ల నిమజ్జనం చేసే వీలులేక పోవడంతో హైకోర్టును ఒప్పించి ప్రత్యేక అనుమతులు పొ ంది నిమజ్జనం సాఫీగా సాగేలా చూడాలని వారు సర్కారును కోరుతున్నారు. అయితే వచ్చే ఏడాది నుంచి కచ్చితంగా విగ్రహాల ఏర్పాటులో ఆంక్షలు విధించాలని, విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ లేకుండా చూడాలని, మట్టి విగ్రహాలనే ఏర్పాటయ్యేలా చూడాలని, ఇదే సమయంలో విగ్రహాల ఎత్తును తగ్గించేలా చూడాలని, ఎక్కడి విగ్రహాలు అక్కడే నిమజ్జనం అయ్యేలా చూడాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు. ట్యాంక్‌బండ్‌కు విగ్రహాల రాకను పూర్తిగా తగ్గించాలని, ఇక్కడకు వచ్చే వి గ్రహాలు మట్టివే వుండేలా ఆంక్షలు విధించాలని వారు కోరారు. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్‌లో వస్తున్న కలుషిత జలాలను పూర్తిగా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.


తెలంగాణ ప్రభుత్వం
**సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము**
**మిషన్ భగీరథ సర్కిల్ : ఖమ్మం :**

టెండరు ప్రకటన నెం. 05/MB/KMM/టెండర్లు/2022-23, తేది: 01.09.2022
ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం, ఖమ్మం (R) మండలంలోని ఏదులాపురం మరియు ఇతర నివాస ప్రాంతాల్లో CPWS పథకం-ఫేజ్-II నకు ఆపరేషన్ మరియు నిర్వహణ పనులకు అర్హత కలిగిన సివిల్ కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై బిడ్స్ ఆహ్వానించబడుతున్నాయి. అంచనా వ్యయం రూ.7.00 లక్షలు. టెండరు షెడ్యూళ్లు https://tender.telangana.gov.in వెబ్‌సైటుపై 07.09.2022 నుండి 21.09.2022న మ.3.00గం.ల వరకు లభ్యంగా ఉంటాయి. సాంకేతిక బిడ్ 21.09.2022న సా.5.00గం.లకు మరియు ఆర్థిక బిడ్ 22.09.2022న మ.2.00గం.లకు తెరువబడుతుంది.
DIPR.No.1474-DP/CL/Advt/1/2022-23 తేది: 03.09.2022 సం/-. సూపరింటెండింగ్ ఇంజనీరు.



भारतीय खाद्य निगम | FOOD CORPORATION OF INDIA
16-20, బారాఖంబా లేన్, న్యూఢిల్లీ-110001
Azadi Ka Amrit Mahotsav

**నియామక ప్రకటన**

దేశం యొక్క ఆహార భద్రతకు భరోసాను ఇస్తున్న అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI) దేశవ్యాప్తంగా విస్తరించియున్న అన్ని డిపోలు మరియు కార్యాలయాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు నిర్దేశపరచబడిన అర్హతలు, వయస్సు, అనుభవం మొ॥లగు వానిని సంతృప్తిపరచు అర్హత గల అభ్యర్థుల నుండి **జోన్‌ల వారీగా నాన్-ఎగ్జిక్యూటివ్‌ల** నియామకం కోసం **ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులను** ఆహ్వానించుచున్నది.

1. అభ్యర్థులు FCI వెబ్‌సైటు యొక్క ప్రధాన పేజీ క్రింద గల "కరెంట్ రిక్రూట్‌మెంట్"లో దరఖాస్తు చేయవలెను. ఇందుకోసం FCI వెబ్‌సైటు **https://fci.gov.in** కి వెళ్లవలెను.
2. అర్హతా నియమావళి, రిజర్వేషను, వయస్సు మొ॥లగు వాటి కొరకు అభ్యర్థులు తేది 03.09.2022 నాటి 'ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్'లో ప్రచురించబడిన సవివర ప్రకటనను లేదా FCI వెబ్‌సైటు **https://fci.gov.in** ను చూడవచ్చును.
3. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ఫారం సమర్పణ **06.09.2022న ఉ.10.00 గం.ల** నుండి ప్రారంభమవుతుంది, ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది **05.10.2022న 16.00 గం.లు**గా ఉంటుంది.

राष्ट्र के खाद्य सुरक्षा प्रहरी

# ఇండస్ట్రీకి ఓ బ్రహ్మాస్త్రం కావాలి: ఎన్టీఆర్

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్‌కపూర్ హీరోగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో భారీ బడ్జెట్, హై టెక్నికల్ వాల్యూస్‌తో రూపొందుతున్న పాన్ ఇండియా మూవీ 'బ్రహ్మాస్త్రం'.. మొదటి భాగంగా శివ.. ఆలియా భట్ హీరోయిన్‌గా నటిస్తోంది. స్టార్ స్టూడియో, ధర్మ ప్రొడక్షన్స్, ప్రైమ్ ఫోకస్, స్టార్ లైట్ పిక్చర్స్ బ్యానర్లపై రూపొందుతోంది.. ఈ భారీ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సెప్టెంబర్ 9న విడుదల కాబోతోంది.. ఈసినిమాప్రీరిలీజ్ ఈవెట్‌ను హైదరాబాద్ లోని పార్క్ హయత్‌లో గ్రాండ్‌గా జరిగింది.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, రాజమౌళిగారు ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారంటే ఏదో ఊరకనే కాదని అన్నారు. అయాన్ ఆల్‌రెడీ స్క్రిప్టు చెప్పారని అన్నారు. నాలుగేళ్లనుంచి రాజమౌళిగారు ఈ జర్నీలో భాగమై ఉన్నారని అన్నారు. ఈసినిమా విజువల్‌గా అందరినీ ఆశ్చర్య పరుస్తుందని అన్నారు. మౌనీరాయ్ అద్భుతంగా నటించిందన్నారు.. రణబీర్‌కపూర్, ఆలియాభట్‌లను చిన్నప్పటినుంచి చూస్తున్నానని, ఇపుడు నా స్నేహితులయ్యారని అన్నారు. భారీ చిత్రంగా ఈచిత్రం ఉండబోతోందని తెలిపారు. ఎన్టీఆర్ మాట్లాడుతూ, అమితాబ్‌గారి సినిమాల్లో ఆయన పాత్రల్లోని ఇంటెన్సిటీని ఎంతో ఇష్టపడతానని అన్నారు. ఆయనకు పెద్ద అభిమానిని అని అన్నారు. నన్ను నటుడిగా ఇన్‌స్పైర్ చేసింది ఆయనే అన్నారు.. నటుడిగా రణబీర్ ప్రయాణం ఈచిత్రంతో ఆగకూడదని భావిస్తున్నానని అన్నారు. మరెన్నో గొప్ప విజయాలను సాధించాలని



కోరుకుంటున్నానని, టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కరణ్ జోహార్, రాజమౌళిగారు కలిసి మన ఫిల్మ్ ఇండస్ట్రీని ఏకం చేశారని అన్నారు.. నాగార్జున గారు కూడ ఈచిత్రానికి బ్రహ్మాస్త్రంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం సినిమా ఇండియన్ ఇండస్ట్రీకి ఓ బ్రహ్మాస్త్రం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్ర సమర్పకుడు, ప్రముఖ దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ, మన పురాణాలు, ఇతిహాసాల్లో మనం వినే అస్త్రాల పవర్ గురించి తెలియజేసే చిత్రమన్నారు. నాగార్జున గారు ఈచిత్రంలో నంది అస్త్రం ధరిస్తారని అన్నారు. కార్యక్రమంలో రణబీర్ కపూర్, దర్శక, నిర్మాత కరణ్‌జోహార్, ఆలియా భట్, కె.మాధవన్, విక్రమ్ దుర్గల్, అపూర్వ మెహతా, మౌనీ రాయ్, నమిత్ మల్హోత్రా మాట్లాడారు.

# 'లక్కీ లక్ష్మణ్'.. ఓ మేరీ జాన్ సాంగ్





చుట్టూ ఉన్నవారంతా నువ్వు లక్కీఫెలో అంటున్నా.. తాను మాత్రం ఎప్పటికీ అన్‌లక్కీఫెలోనే అని ఫీలయ్యే ఓ యువకుడి జీవితంలో జరిగిన పరిణామాలతో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన చిత్రం 'లక్కీ లక్ష్మణ్'.. దత్తాత్రేయ మీడియా పతాకంపై బిగ్ బాస్ ఫేం సోహైల్, మోక్ష జంటగా నటించారు.. ఎఆర్ అభి దర్శకత్వం వహించారు.. హరిత గోగినేని నిర్మించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలోనే విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా ఈసినిమాలోని ఓ మేరీ జాన్ .. అనే సాంగ్‌ను డైరెక్టర్ చందుమొండేటి విడుదలచేశారు. హీరోయిన్‌కు సారీ చెప్పటానికి తన వెంటపడే లవ్‌సాంగ్ చాలా క్లాసీగా ఉంది.. అనురాగ్ కులకర్ణి చక్కగా ఆలపించారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందించారు..

# పాన్‌ఇండియా మూవీగా 'రావణ కళ్యాణం'

సింహా ప్రధాన పాత్రలో హాల్సియాన్ మూవీస్,ఎంఎఫ్ఎఫ్ ముద్రాస్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ప్రొడక్షన్ నెం1గా జెవి మధు కిరణ్ దర్శకత్వంలో వహిస్తున్న చిత్రం రావణ కళ్యాణం... పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది.. సత్యదేవ్ కెమెరా స్విచ్చాన్‌చేశారు. సింహా తనయుడు అర్జున్ సింహా క్లాప్ ఇచ్చారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ భాషల్లో



ఏకకాలంలో తెరకెక్కనుంది.. ఈచిత్రాన్ని అరుణ్ సూరపనేని, కె.రేష్మి సింహా నిర్మిస్తున్నారు.. ఆలూరి సురేష్, సింహా సమర్పకులు.. సందీప్ మాధవ్,రాజేంద్రప్రసాద్, దీపికా , శత్రు, మధునందన్, కీలకపాత్రల్లో నటిస్తున్నారు. సింహా మాట్లాడుతూ, ఇది చాలా ఆసక్తికరమైన కథ అన్నారు.. శాండీ ఈచిత్రంలో భాగం కావటం మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. రధన్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, పాన్‌ఇండియాస్థాయిలో రూపొందిస్తున్నట్టు తెలిపారు.

# 'ఉగ్రం' భామగా మిర్నా మీనన్



హీరో అల్లరి నరేష్ , దర్శకుడు విజయ్ కనకమేడల సక్సెస్‌ఫుల్‌కాంబినేషన్‌లో రెండో చిత్రంగా ఉగ్రం రాబోతోంది.. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ క్యూరియాసిటీని పెంచింది.. ఫస్ట్‌లుక్‌లో అల్లరి నరేష్ శరీరం నిండా గాయాలతో ఫెరోషియస్‌గా కన్పించారు.. లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే,.. ఈసినిమాలో హీరోయిన్‌గా మిర్నా మీనన్‌ను ఎంపిక చేశారు. మిర్నా గతంలో మోహన్‌లాల్ బిగ్ బ్రదర్‌తోపాటు తమిళ, మలయాళ చిత్రాల్లో నటించింది.. తెలుగులో ఈమెకు ఇదో రెండో సినిమా.. దర్శకుడు విజయ్ కనకమేడల ఉగ్రం కోసం పవర్‌ఫుల్ కథను సిద్ధంచేశారు.. ఇందులో నరేష్‌ను చాలా డిఫరెంట్ రోల్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. ప్రముఖ నిర్మాతలు సాహు గారపాటి, హరీష్ పెద్ది షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 5గా నిర్మిస్తున్నారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. తూము వెంకట్ కథను అందించారు.. అబ్బూరి రవి మాటలు రాస్తున్నారు.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.




# సత్యదేవ్ ఇన్‌టెన్స్ థ్రిల్లర్ 'కృష్ణమ్మ'

వైవిధ్యమైన పాత్రలు, సినిమాలు చేస్తూ తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకున్న హీరో సత్యదేవ్.. తాజా చిత్రం కృష్ణమ్మ చిత్రంలో నటిస్తున్నారు.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచలం క్రియేషన్స్ బ్యానర్‌పై వివి గోపాలకృష్ణ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు.. కృష్ణ కొమ్మాలపాటి, కృష్ణమ్మ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే మూవీని థియేటర్లలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన కృష్ణమ్మ సినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలను పెంచేసింది.. కాగా శనివారం ఈసినిమా నుంచి టైటిల్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది. ఈ పాటకు మంచి స్పందన వచ్చింది.. నెట్టింట్ ట్రెండ్ అవుతోంది.. కాలభైరవ సంగీతం అందించారు..లక్ష్మణ్ కృష్ణ, అధీరా రాజ్, అర్చన, నందగోపాల్, రఘు కుంచె, తారక్, సత్యం నటిస్తున్నారు..



# విష్ణు విశాల్ క్రైమ్ థ్రిల్లర్ 'ఆర్యన్'

హీరో విష్ణు విశాల్ హీరోగా, ప్రవీణ్ కె దర్శకత్వంలో , దర్శకుడు సెల్వరాఘవన్ కీలకపాత్రలో నటిస్తున్న చిత్రం ఆర్యన్.. శ్రద్ధా శ్రీనాద్, వాణీభోజన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మిస్తోంది.. శుభ్ర, ఆర్యన్ రమేష్ సమర్పిస్తున్నారు.. రేసీ మూమెంట్స్, ట్విట్స్‌లు , టర్న్‌లతో గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో రూపొందుతోంది.. ఈచిత్రం గ్రాండ్‌గా ప్రారంభమైంది.. విష్ణు విశాల్



పోలీసు ఆఫీసర్‌గా నటిస్తున్నారు. ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇందులో హీరో ఖాకీ యూనిఫామ్‌లో పవర్‌ఫుల్‌పోలీసు ఆఫీసర్‌గా కన్పిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, అభిషేక్ జోసెఫ్ జార్జ్, మాలా పార్వతి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. సామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు.ఈ చిత్రం తెలుగు, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా విడుదల కాబోతోంది..

# ప్రేక్షకుడికి సరికొత్త అనుభూతి..

శర్వానంద్ 30వ సినిమాగా తెరకెక్కుతున్న చిత్రం 'ఒకే ఒక జీవితం'.. నూతన దర్శకుడు శ్రీ కార్తీక్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. రీతూవర్మ, అమల అక్కినేని, ప్రియదర్శి, వెన్నెల కిశోర్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకులను అలరించే ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చరన్స ఈచిత్రంతో తెలుగులోకి అడుగుపెడుతోంది.. ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు. ఈసినిమా సెప్టెంబర్ 9న థియేటర్లలో విడుదల కానుంది..ఈ



నేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది. ప్రముఖ నటి అక్కినేని అమల మాట్లాడుతూ, పదేళ్ల తర్వాత తెలుగు సినిమా చేస్తున్నానని అన్నారు. మంచి కథనుతీసుకొచ్చి అందులో నాకు అవకాశం ఇచ్చిన దర్శకుడు కార్తీక్‌కు థాంక్స్ అన్నారు.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ప్రభుగారు చాలా ధైర్యంగా మంచి కంటెంట్ ఇవ్వాలని ఉద్దేశ్యంతో ఈసినిమాను గ్రాండ్‌గా నిర్మించారని అన్నారు. శర్వానంద్‌కు తల్లిగా చేశానని అన్నారు. చాలా అద్భుతమైన ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయన్నారు.. ఈసినిమా ముగ్గురి జర్నీ గురించి , ఆముగ్గురు కాలంతో ఆడుకుంటూ దాన్ని కరెక్ట్ చేసినపుడు విధి మాత్రం మారలేదు.. ఇది చాలా స్పెషల్ మూవీ అన్నారు. శర్వానంద్ మాట్లాడుతూ, ఒకే ఒక జీవితం మనసుని హత్తుకునే సినిమా అన్నారు. ఈసినిమా చూసిన తర్వాత ఇందులో ఉండే పాత్రలతోరిలేట్ అవుతామన్నారు. కార్తీక్ ఇందులో చాలా గొప్ప విషయం చెప్పారన్నారు.. మంచి వినోదాత్మకంగా ఉంటుందన్నారు. మదర్‌ఎమోషన్‌తోపాటు మంచి వినోదం ఇందులో ఉందని అన్నారు.. కార్యక్రమంలో రీతూవర్మ, శ్రీకార్తీక్, ప్రభు మాట్లాడారు.

# 'జరీ జరీ అంచుల పంచెకట్టు' సాంగ్



జ్యోతి, ప్రియ, ప్రశాంత్ నిర్మాతలుగా మదిన్ సంగీత సారధ్యంలో విజె శేఖర్ మాస్టర్ నృత్య దర్శకత్వంలో మానసన నాగులపల్లి, యాంకర్ విష్ణుప్రియ నర్తించిన 'జరీ జరీ పంచె కట్టు' ఫోక్‌సాంగ్‌ను నివ్రితి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రఘు కుంచె, సుద్దాల అశోక్ తేజ, విజె శేఖర్ మాస్టర్, సాకేత్, రమణాచారి, ప్రసన్నకుమార్, పద్మిని నాగులపల్లి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, బిగ్‌బాస్ ఫేమ్స్ కాజల్, సన్నీ తదితరులు హాజరయ్యారు.. హీరో మానస్ మాట్లాడుతూ, సుద్దాల అశోక్ తేజ గారితో లిరిక్స్ రాయించుకుని, శేఖర్‌మాస్టర్‌కు మాకు డేట్స్ అడ్జెస్ట్ కాకపోయినా శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలోనే ఈ పాట చేయాలని పట్టుబట్టి చేసిన నివ్రితి వైబ్స్‌కు థాంక్స్ అన్నారు. ఒక యూట్యూబ్ సాంగ్‌ను ఇంత ఖర్చుపెట్టి చేశారని అన్నారు. కార్యక్రమంలో పద్మిని నాగులపల్లి, సన్నీ, కాజల్, సింగర్ సాకేత్ తదితరులు మాట్లాడారు.

# రెండు భాగాలుగా 'విడుతలై'

జాతీయ అవార్డుగ్రహీత దర్శకుడు వెట్రిమారన్ దర్శకత్వంలో విలక్షణ నటుడు విజయ్ సేతుపతి వాతియర్‌గా , సూరి హీరోగా తెరకెక్కనున్న చిత్రం 'విడుతలై'. ఆర్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్, రెడ్ జియంట్ మూవీస్‌పతాకాలపై ఎల్రడ్‌కుమార్, ఉదయనిధి స్టాలిన్ ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌లో రెండు భాగాలుగా నిర్మిస్తున్నారు.. మొదలు పెట్టినప్పటి నుంచి అనూహ్యమైన స్పందన అందుకున్న ఈచిత్రం ఇపుడు రెండు భాగాలుగా తెరకెక్కటం దీన్ని ఉదయనిధి స్టాలిన్ జియంట్ మూవీస్ పతాకంపై సమర్పించటంతో అంచనాలు పెరిగాయి.. నిర్మాతలు మాట్లాడుతూ, అద్భుతమైన నటీనటులు, సాంకేతిక వర్గంతో విడుతల మొదటిభాగం చిత్రీకరణ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే రెండో భాగంలోని కొన్ని సన్నివేశాలు మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈ చిత్రం తమిళ పరిశ్రమలో ఇప్పటి వరకు తెరకెక్కిన భారీ చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు.. కళా దర్శకుడు జాకి నేతృత్వంలోని కళా బృందం రూ.10 కట్లో విలువైన రైలు ,రైలు బ్రిడ్జి సెట్ ఇపుడు అందరి దృష్టిని ఆకర్షించగా, ఇటీవల పిరుమలై ప్రాంతంలో పల్లెటూరి నేపథ్యంలో భారీ సెట్‌ను నిర్మించినట్టు తెలిపారు. ప్రస్తుతం కొడైకెనాల్‌లో ఉత్కంఠ భరిత



మైన సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోందని తెలిపారు. విజయ్ సేతుపతి, సూరితోపాట భవాని శ్రీ, ప్రకాష్‌రాజ్, గౌతమ్ మీనన్,రాజీవ్‌మీనన్, చేతన్ అగ్రతారలు నటిస్తున్నారని తెలిపారు. భారీ అంచనాల మధ్య తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న విడుతలై పార్ట్1 , పార్ట్2 విడుదల తేదీలను త్వరలో తెలియజేస్తామని నిర్మాతలు తెలిపారు.

# గుడ్డులో ఏయే పోషకాలు..



రోజూ ఓ గుడ్డు తినమని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు చాలా మంది. గుడ్ల ధర పెరిగిందని వాటిని రోజూ తినట్లేదు. తింటే కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

విటమిన్లు, ఖనిజ లవణాలు, ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు సరైన శరీరానికి మంచి చేకూర్చే పోషకాలుండే ఆహారం గుడ్డు. నోరూరంచే రుచితో పాటు తినేందుకు ఉత్తమమైన వాటిలో ఒకటిగా దీన్ని చెప్పవచ్చు. గుడ్లు ఆరోగ్యకరమైన ప్రోటీన్లతో పాటు అమైనో యాసిడ్లకు ఉత్తమమైన వనరులు. ఇవి శరీర నిర్మాణానికి సహాయం చేయడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

ఐతే.. గుడ్డులోని క్యాలరీల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గుడ్లలోని వివిధ పోషకాలు శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో తెలుసుకుందాం. అసలు గుడ్డులో ఏయే పోషకాలు ఉంటాయో తెలుసుకుందాం.



**విటమిన్-ఏ:** ఇది కంటి ఆరోగ్యానికి ముఖ్యమైంది, ఆరోగ్యకరమైన చర్మంతోపాటు రోగనిరోధక శక్తి పెంచుతుంది. ఈ విటమిన్ లోపం వల్ల కళ్లు పొడిబారడం, చర్మ సమస్యలు, జుట్టురాలడం, అంటువ్యాధులు పెరిగే ప్రమాదం ఉంది.

**విటమిన్-బి 2:** దీన్నే రైబోఫ్లేవిన్ అని కూడా పిలుస్తారు. నాడీ వ్యవస్థ పనితీరు, దృష్టి, శక్తి జీవక్రియ, ఎర్రరక్తకణాల అభివృద్ధికి ఈ విటమిన్ అవసరం.

**విటమిన్-బి 5:** దీన్ని పాంటోథినిక్ యాసిడ్ అని కూడా పిలుస్తారు. విటమిన్-డి ఉత్పత్తిలో బి 5 కీలక పాత్ర పోషస్తుంది. అంతేకాకుండా ఆహారాన్ని శక్తిగా మార్చడం, శరీరాన్ని కొవ్వుగా విచ్ఛిన్నం చేయడంలో విటమిన్-బి 5 ముఖ్యపాత్ర పోషిస్తుంది.

**ఫోలేట్ :** ఎర్రరక్తణాలు ఉత్పత్తి అయ్యేందుకు ఫోలేట్ దోహదం చేస్తుంది. ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తిని ఇది పెంపొందిస్తుంది. గర్భిణీలు ఫోలేట్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇది శిశువుల్లో పుట్టుకతో వచ్చే లోపాల నుంచి రక్షిస్తుంది. అంతేకాకుండా నూతన కణాల ఉత్పత్తి, నిర్వహణకు సహాయ పడుతుంది.

**విటమిన్- బి 12:** ఈ ముఖ్య మైన విటమిన్ లోపం వల్ల ఆకలి తగ్గుతుంది. బరువు తగ్గడం, బల హీనత, అలసట, మైకం మొదలైనవి వస్తాయి.

**విటమిన్-డి:** శరీరానికి ఇది చాలా ముఖ్య మైన విటమిన్. కాల్షి యం, పాస్ఫరస్ వంటివి జీర్ణించుకోవ దంలో ఇది కీలక పాత్ర పోషి స్తుంది. ఎముకలు, దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడుతుంది. ఆరోగ్య కరమైన కండరాల పనీతీరుకు, రోగనిరోధక శక్తి మెరుగుపడటానికి ఇది చాలా ముఖ్యం.

**విటమిన్-ఇ:** ఈ విటమిన్ గుండె ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పనితీరు, క్యాన్సర్ నిరవారణ లాంటి వాటితో ముడిపడి ఉంటుంది.

**ఐరన్:** ఈ ముఖ్యమైన ఖనిజం హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. శరీరంలోని అన్ని భాగాల కు శుద్ధిచేసిన ఆక్సిజన్ సరఫరా చేస్తుంది. అంతేకాకుండా ఆక్సిజన్‌ను నిల్వచేసి తిరిగి ఉపయోగించడంలో కండరాలకు తోడ్పడుతుంది.

**అయోడిన్ :** మెదడు అభివృద్ధి, శరీర జీవక్రియ రేటునియంత్రణ మొదలైన వాటికి సహాయపడే వివిధ హార్మోన్ల ఉత్పత్తి చేయడానికి థైరాయిడ్ గ్రంథులకు ఈ ఖనిజ మూలకం అవసరం.

**ఫాస్పరస్:** ఈ ఖనిజం దంతాలు, ఎముకలు, కణ త్వచాలను అభి వృద్ధి చేయడానికి, నిర్వహించ డానికి సహాయనడుతుంది. అంతేకాకుండా కండరాల పెరుగుదల జీవక్రియకు దోహదం చేస్తుంది. ❑

# పుట్టగొడుగులతో కోట్ల వ్యాపారం..



సాధించడానికి వైకల్యాన్ని అడ్డుగా భావించలేదామె. పట్టుదలతో పరిశ్రమను స్థాపించి.. ఎందరో మహిళలకు, రైతులకు ఉపాధిని కల్పించారు. బర్గర్లు, స్ప్రింగ్‌రోల్స్ తయారీ, పుట్టగొడుగుల వ్యాపారంలో రూ. కోట్ల టర్నోవర్ స్థాయికి చేరుకున్నారు వీరమనేని హేమ. ఒక సాధారణ మహిళ అసాధారణ విజయగాథ ఇది..

**పోలియో వల్ల..** నా రెండు కాళ్లూ పని చేయవు. అయినా దాన్నో లోపంగా నేనెప్పుడూ భావించలేదు. గట్టిగా అనుకోవాలే కానీ ఏదైనా సాదించొచ్చు అన్నది నా నమ్మకం. అదే సన్నింత వరకూ నడిపించింది. మా స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని గుడివాడ. నాన్న వ్యాపారరీత్యా.. ముంబయిలో ఉండే వాళ్లం. బీఎస్సీ మైక్రో బయాలజీ చదివా. పెళ్లయిన తర్వాత మావారు కూర్మ వెంకటప్రసాద్‌తో కలిసి 1996లో హైదరాబాద్ వచ్చేశా, ఖాళీగా ఉండటం నా కిష్టం ఉండదు. అందుకే ఏదో ఒకటి చేయాలని ఆలోచించే దాన్ని. డయాగ్నోస్టిక్ సెంటర్ పెడదామనుకున్నా. కానీ మావారికి వ్యవసాయం అంటే ఇష్టం. రైతులకు మేలుచేసేలా ఏదైనా మంచి వ్యాపారం ప్రారంభించాలనేది ఆయన కల. దాంతో రైతుల నుంచి బేబీకార్న్, స్వీట్‌కార్న్‌ని కొనుగోలు చేసి వాటితో నిల్వ ఉండే సమోసాలు, స్ప్రింగ్‌రోల్స్, బర్గర్లు చేసే కుటీర పరిశ్రమని ఇంట్లోనే స్థాపించా. మా వ్యాపారం నెమ్మదిగా ఊపందుకుంది. ఆర్డర్లు ఎక్కువయ్యాయి. దాంతో ఇల్లు సరిపోలేదు. 2007లో ఉప్పల్ పారిశ్రామికవాడలో యూనిట్ పెట్టాం. గజ్వేల్ ప్రజ్ఞాపూర్, వికారాబాద్ ప్రాంతాల్లో బేబీకార్న్ పంట సాగు చేయడానికి రైతులతో ఒప్పందం కుదుర్చుకున్నాం. వాళ్లకు విత్తనాలని ఉచితంగా ఇస్తాం. బేబీకార్న్ పంట నలభైఐదురోజులకే కోతకొస్తుంది. ఆ తర్వాత.. ఆ గడ్డిని పశువులకు వేసుకుంటూ కూడా రైతులు లాభపడుతున్నారు. కొందరు బంధువులు మాత్రం. అలా 'పశువులకు వేసే బేబీకార్న్‌తో వ్యాపారమా? సమోసాల వ్యాపారమా' అంటూ వెటకారం ఆడేవారు. ఆ వ్యాపారంలో తప్పేముంది? అందుకే నేనా వ్యాఖ్యల్ని పట్టించుకోలేదు. మా ఉత్పత్తుల రుచి, నాణ్యత బాగుండటంతో మేం చేసిన సమోసాలు.. చెన్నై. బెంగళూరు, విజయవాడలకు ఎగుమతవుతున్నాయి. హైదరాబాద్‌లోనూ పెద్ద హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు. సూపర్ మార్కెట్‌ల నుంచి ఆర్డర్ వస్తున్నాయి. మా యూనిట్‌లో పనిచేసే మహిళా సంఖ్య 30 నుంచి 150 మందికి చేరింది. ఈ వ్యాపారం విజయవంతం అవ్వడంతో నా దృష్టి ప్రొటీన్‌ని పుష్కలంగా అందించే పుట్టగొడుగులపై పడింది.

**నలభై ఎకరాల్లో...** కర్నూలులో 2018లో.. పుట్టగొడుగులు వ్యాపారం ప్రారంభించాం. ఇందుకోసం 40 ఎకరాల భూమిని కొన్నాం. ఇక్కడ 300 మంది పని చేస్తున్నారు. అలాగే సన్న, చిన్నకారు రైతుల నుంచి వరి గడ్డిని కొంటుంటాం. ఈ ఏడాది ఐదువేల టన్నుల గడ్డిని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకు ఐదువేలమంది రైతులతో ఒప్పందం చేసుకున్నాం. ఇది ఏటా జరిగే ప్రక్రియే. ఏడాదిలో వీళ్ల నుంచి రెండు సార్లు గడ్డిని కొనుగోలు చేస్తుంటాం. నిజానికి మొదట్లో ఎలా ఉన్నా.. కరోనా వేళ ఈ వ్యాపారం ఊపందుకుంది. వైద్యుల సూచన మేరకు చాలామంది శాకాహారులు మాంసాహారానికి ప్రత్యామ్నాయంగా పుట్ట గొడుగులను తినడం ప్రారంభించారు. దీంతో వీటికి డిమాండ్ పెరిగింది. గతంలో హోటళ్లు, నగరవాసులకే పరిమితమైన ఈ పుట్టగొడులు ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ విరివిగా వాడుతున్నారు. దాంతో మా వ్యాపారం కూడా లాభాలబాట పట్టింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఐదు వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాం. అన్ని వ్యాపారాల్లోనూ కలిపి ఏడాదికి రూ.40 కోట్ల టర్నోవర్ ఉంటుంది. వ్యాపారాల్ని మరింత విస్తరించాలను కుంటున్నాం. నాకిద్దరు అబ్బాయిలు. వాళ్లూ ఈ పనుల్లో నాకు చేదోడుగా ఉంటారు. అసలు ఏ ఇబ్బందుల్లేకుండా అంతా సాఫీగా సాగుతోంది అనుకోవడానికి లేదు. కరోనా వేళ వ్యాపారంలో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. కరోనా పేరుచెప్పి కొందరు ఇవ్వాల్సిన డబ్బులు ఎగ్గొట్టారు. మాకూ ఆర్థికంగా నష్టం వచ్చింది. అయినా ధైర్యం కోల్పోకుండా ముందుకు సాగా. వ్యాపారాన్ని ఇంకా విస్తరించాలని ఉన్నా.. ఆహారోత్పత్తులు నిల్వ ఉంచడానికి కోల్డ్ స్టోరేజీలు అవసరమువుతాయి. అది చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. దానికి ప్రభుత్వ సాయం లేనిదే ముందుకెళ్లలేం. ఏదైనా సాధించానలుకుంటే.. స్త్రీని, వైకల్యం ఉంది.. బాధ్యతలున్నాయి అనుకుంటాం. కానీ ఇలాంటివి ఎప్పటికీ అవరోధం కాదు. మనకు లక్ష్యం ఉండటం ముఖ్యం. ఆలోచనల్లో స్పష్టత, పట్టుదల ఉంటే కచ్చితంగా దాన్ని చేరుకుంటాం. ❑

# పుదీనా పరోటా



**కావలసినవి** : గోధుమపిండి- మూడు కప్పులు, పుదీనా- అర కప్పు, పసుపు- పావు టీస్పూన్, కశ్మీరీ కారం । అర టీస్పూన్, జీలకర్ర- ఒక టీసూప్పన్, ధనియాల పొడి - పావు టీస్పూన్, గరంమసాల-పావు టీస్పూన్, అల్లం పేస్టు - ఒక టీస్పూన్, చాట్ మసాల- అరటీస్పూన్, మిరియాలు-పావు టీస్పూన్, నూనె సరిపడా, ఉప్పు- రుచికి తగినంత.

**తయారీ విధానం :** ఒక బౌల్‌లో రెండు కప్పుల గోధుమపిండి తీసుకుని అందులో పుదీనా, పసుపు, కారం, జీలకర్ర ధనియాల పొడి, గరంమసాల, అల్లం పేస్టు, చాట్‌మసాల, దంచిన మిరియాలు, తగినంత ఉప్పు వేసి, కొద్దిగా నీళ్లు పోసి కలుపుకోవాలి. ఇప్పుడు పిండిని కొద్దిగా తీసుకుని చపాతీలా చేయాలి. పొడి పిండి అద్దుకుంటూ, రోల్ చేసుకుంటూ పరోటాలు తయారుచేసుకోవాలి. చేత్తో కూడా ఒత్తుకోవచ్చు. తరువాత స్టవ్‌పై పెనం పెట్టి నూనె వేసుకుంటూ రెండు వైపుల్ కాల్చుకోవాలి. ఏదైనా కర్రీతో వేడి వేడి పరోటాలు సర్వ్ చేసుకోవాలి. ❑

# మోచిప్పలకూ మెరుపు



మృదువుగా కనిపించే చేతుల వెనుక మోచేయి కూడా అదే రంగులో ఉంటేనే చూడటానికి బాగుంటుంది. అలాకాక నల్లగా ఉంటే కాస్త ఎబ్బెట్టుగా అనిపిస్తుంది. మోచిప్పల నలుపు డ్రస్ అందాన్ని తగ్గిస్తుంది. దీన్ని తగ్గించే కొన్ని చిట్కాలివి...

**కారణాలు :** చర్మంలోని మృతకణాలు ఒక్కచోట చేరిపోవడం, హైపర్ పిగ్మెంటేషన్ లేదా సూర్యకిరణాల ప్రభావం వల్ల కూడా అక్కడి చర్మం నలుపుగా మారుతుంది. కుటుంబనియంత్రణ మాత్రం వినియోగం, గర్భం దాల్చడం లేదా సొరియాసిస్ వంటి చర్మవ్యాధుల వల్ల ఈ సమస్య ఎదురవుతుంది. దీన్ని సహజసిద్ధమైన వాటితోనే పోగొట్టొచ్చు.

**కలబంద గుజ్జుతో..** రోజుకి రెండు సార్లు తాజాగా తీసిన కలబంద గుజ్జును లేపనంలా రాసి అరనివ్వాలి. 20 నిమిషాల తర్వాత చన్నీటితో శుభ్రం చేస్తే చాలు. క్రమేపీ నలుపు తగ్గుతుంది. చర్మాన్ని మెరిసేలా చేసే గుణాలున్న వంటసోడాను చెంచాడు తీసుకుని అందులో కొంచెం నీటిని కలిపి, ఈ మిశ్రమాన్ని నలుపు ఉన్నచోట రాసి పావుగంట తర్వాత కడిగితే చాలు. ఆ నలుపుపోతుంది. ❑

# దీంతో బరువు తగ్గండి !



**కావలసినవి పదార్థాలు :**
ఓట్స్: 4/4 కప్పులు , చియా సీడ్స్: 1 టేబుల్ స్పూను, వెన్న తీసిన పాలు: 1/2 కప్పులు, పెరుగు/గ్రీక్ యోగర్ట్ : 2 టేబుల్ స్పూన్లు , తేనె : 1 టేబుల్ స్పూను , తురిమిన క్యారట్ : 1/2 కప్పులు, దాల్చిన చెక్క పొడి : 1/4 కప్పులు, ఎండు ద్రాక్ష : 1 టేబుల్ స్పూను , వాల్‌నట్స్ : 1 టేబుల్ స్పూను.

**తయారీ విధానం :** ఒక గ్లాస్ జార్‌లో ఓట్స్, చియా సీడ్స్ వేయాలి. అందులో పాలు, పెరుగు, తేనె, దాల్చిన చెక్క పొడి వేసి, తురిమిన క్యారట్ వేయాలి. చివరగా ఎండు ద్రాక్ష, వాల్‌నట్స్‌తో గార్ని ష్ చేయాలి. ఈ గ్లాస్ జార్‌ను రాత్రంతా ఫ్రిజ్‌లో ఉం చితే ఉదయాన్నే హెల్దీ మరియు టేస్టీ బ్రేక్‌ఫాస్ట్ రెడీ..!

- ఇందులోని దాల్చిన చెక్క బదులు చాకో చిప్స్‌నీ, ఎండు ద్రాక్ష, వాల్ నట్స్ బదులు బాదం, పిలస్తాలనీ, క్యారట్‌కి బదులుగా అరటి పండునీ చేరిస్తే మరో ఓవర్ నైట్ ఓట్స్ రెసిపీ సిద్ధం..

**ఓవర్ నైట్ ఓట్స్ ప్రత్యేకత ...**

- ఎన్నో పోషక విలువలతో పాటు ఓట్స్ ఫైబర్‌లను అధికంగా కలిగి ఉంటుంది. వీటిలోని ప్రొటీన్లు శక్తికీ, ఫైబర్‌లు మెటబాలిజం మెరుగు పరచడానికి సహాచయ పడతాయి.
- చియా సీడ్స్‌లోని ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు అధిక బరువును తగ్గిస్తాయి.
- పాలు ఎముకలను దృఢంగా ఉంచుతాయి,
- పెరుగు శరీరానికి కావలసిన ప్రొటీన్లు, కాల్షియం అందించడంతో పాటు, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.
- తేనె, ఐరన్ కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఆవశ్యక ఖనిజాలనూ కలిగి ఉంటుంది,

బ్రేక్‌ఫాస్ట్‌లో మంచి పోషకాలను తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాకుండా సీజనల్‌గా దొరికే పండ్లను, డ్రైఫ్రూట్స్‌ను ఇందులో చేర్చడం వల్ల అద్భు తమైన లాభాలు పొందవచ్చు. ❑

# మాతృత్వాన్ని ఆస్వాదించాలంటే..



**కాబోయే తల్లి ప్రసవం తర్వాత మాతృత్వాన్ని సంతోషంగా ఆస్వాదించాలంటే శారీరక, మానసికారోగ్యం తప్పనిసరి అంటున్నారు మానసిక నిపుణులు. అదెలాగో చెబుతున్నారు.**

**ఒత్తిడి..** కాబోయే తల్లిలో ఒత్తిడి సహజం. మనసులో ఎన్నో భయాలుంటాయి. వీటితోపాటు ప్రస్తుత ఆహారవపుటలవాట్లు, జీవనవిధానంతోడై మరింత ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంది. దీన్నుంచి బయటపడాలంటే మెడిటేషన్' చాలా మంచిదని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఒత్తిడిని దూరం చేయడంతోపాటు భావోద్వేగాలను అదుపులో ఉంచుతుంది. అలాగే ఆందోళన, మానసికంగా దిగులు ప్రతికూల ఆలోచన లను దరిచేరకుండా కాపాడుతుంది. సానుకూలంగా ఆలోచించేలా చేసి, మనసును ఉల్లాసంగా మారుస్తుంది.

**యోగా..** శరీరాన్ని, మనసునూ తేలికగా ఉంచే శక్తి యోగాకు ఉంది. అవయవాలన్నీ ఆరోగ్యంగా, రక్తప్రసరణ సవ్యంగా జరిగేలా చేయగలదు. శ్వాస సమస్యలను దూరంగా ఉంచుతుంది. అతి నీరసం, కండరాలు పట్టేయడం, పాదాల వాపు వంటి సమస్యలను దరి చేరనివ్వదు. మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. గర్భం దాల్చినప్పుడు సాధారణంగా కనిపించే రక్తంలో పెరిగే చక్కెర స్థాయులు, అధిక రక్తపోటు వంటి సమస్యలను అదుపులో ఉంచుతుంది. శరీరంలోని ప్రతి కణాన్నీ రిలాక్స్‌డ్‌గా మార్చేస్తుంది. శరీరంలోని వేడిని సమతుల్యం చేస్తూ, గర్భంలోని శిశువుకు ఆక్సిజన్ తగినంతగా అందేలా తోడ్పడుతుంది. అధిక బరువుని అదుపులో ఉంచుతుంది.

**సంగీతంతో..** మ్యూజిక్ థెరపీని అలవరుచుకోవాలి. నిద్రకు ముందు, ఖాళీ సమయంల్లో మనసుకునచ్చిన సంగీతాన్ని వింటే శరీరం, మనసు రిలాక్స్‌డ్‌గా ఉంటాయి. ఒత్తిడి, ఆందోళనను దూరం చేస్తుంది. అలాగే కెరొటినాయిడ్స్, పొటాషియం, ఇ,సి విటమిన్లు, సెరటోనిన్ ఉండే ఆహార పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. పుట్టబోయే పాపాయి ఆరోగ్యంగా ఉంటుంది. ❑

**చెలి చిట్కా**

ఇంగువను శుభ్రమైన వస్త్రంలో మూటకట్టి.. వడియాల డబ్బాలో వేయాలి. ఇలా చేస్తే వేయించినప్పుడు అవి మంచి వాసన వస్తాయి.

అంతర్వాణి

# సువార్త బోధిస్తే చాలు..



'నేను, యేసుక్రీస్తును అనగా, సిలువవేయబడిన యేసుక్రీస్తును తప్ప, మరిదేనిని మీమధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని..నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనుపరచు దృష్టాంతములనే వినియోగించితిని' (1 కొరింథీ 2:2-5). నిజంగా మనం దేవుడి సువార్తను కాని దేవుడి వాక్యాన్నిగాని బోధిస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. మన అంతిమ లక్ష్యం దేవుడి రాజ్యంలో కొందరినైనా చేర్చగల్గాలి. ప్రభువును మనస్ఫూర్తిగా ఆరాధించేవారిగా చేయాలి. అపొస్తలుడైన పౌలుకు ఎన్నో తలాంతులను దేవుడు అనుగ్రహించాడు. అయినా వాటిని బట్టి గర్వించలేదు కానీ, ప్రభువును ప్రకటించేందుకు మాత్రమే తన జీవితాన్ని త్యాగం చేశాడు. తన చావు వల్లనైనా, జీవించడం వల్లనైనా కానీ దేవుడి వద్దకు నడిపేందుకే తన దృష్టిని కేంద్రీకరించాడు. యేసుప్రభువును గూర్చి ప్రకటించడం తప్ప అతడికి మరొక వ్యాపకం లేదు. నేడు కొన్ని బోధలు ప్రభువును నుంచి పక్కకు తప్పించేలా వుంటున్నాయి. స్వస్థతలు, అద్భుతాలు, ఆశీర్వాదాలు అంటూ అసలు క్రీస్తును కాక మరొక క్రీస్తును ప్రకటిస్తున్నారు. అందుకే పౌలు స్పష్టంగా చెబుతున్నాడు, నేను క్రీస్తు సువార్తను తప్ప మరొకటిని ఎరుగను. ప్రతి క్రైస్తవుడు దేవుడికి సమీపంలో జీవించేలా మన బోధలు ఉండాలి. ఆయనను హత్తుకుని జీవిస్తే చాలు, అన్నీ ప్రభువే చూసుకుంటాడు. అసలు ఆయనలో మనం ఉంటే చాలు మనకు మరొకవాటిపై మనసు ఉండదు. డబ్బు అవసరమే కానీ డబ్బే జీవితం కాదనిపిస్తుంది. ఈలోకం అవసరమే కానీ ఈలోకం మనదిగా అనిపించదు. ప్రభువులో ఉన్న ఆనందం మరెందులోనూ లేదు. డబ్బు, ఆరోగ్యం, పేరు, ప్రఖ్యాతలు, ఇతరుల ప్రేమ ఇవ్వలేనివి ఎన్నో..దేవుడి సన్నిధిలో మనకు ఉన్నాయి. అందుకే మరియ యేసుపాదాల చెంత కూర్చోని, ఆయన బోధ విన్నది. అవసరమైనది అదొక్కటే అంటున్నాడు ప్రభువు. కాబట్టి సువార్తను ప్రకటిస్తున్నవారు ఎవరైనా సిలువ వేయబడిన క్రీస్తును తప్ప మరొకవాటిని బోధించేందుకు ప్రేరేపింపబడకుండా ఉంటే మంచిది.

-పి.వాణిపుష్ప

# ఒత్తిడి తగ్గించే ఆక్వా ఏరోబిక్స్



**జిమ్‌లో వ్యాయామాలు చేయడం ఆరోగ్యకరమే! అయితే ఆ వ్యాయామాల మీద ఆసక్తి తగ్గినా, శరీరం అందుకు సహకరించక పోయినా ప్రత్యామ్నాయంగా ఆక్వా ఏరోబిక్స్ ఎంచుకోవచ్చు. శరీరం మీద తక్కువ ఒత్తిడి కలిగించే ఈ వ్యాయామాలతో అలసట కూడా తక్కువే!**

**ఒత్తిడి తక్కువ :** వ్యాయామాలతో కీళ్ల మీద ఒత్తిడి పడడం సహజం. అయితే కీళ్ల సమస్యలు, వెన్న సంబంధ ఇబ్బందులు ఉన్నవాళ్లు ఒత్తిడి తక్కువగా ఉండి, మంచి ఫలితం దక్కే, వ్యాయామంగా ఆక్వా ఏరోబిక్స్ ఎంచుకోవచ్చు.

**ఈత రాకున్నా సరే :** స్విమ్మింగ్ పూల్‌లో చేసే ఆక్వా ఏరోబిక్స్ కోసం ఈత కచ్చితంగా వచ్చి ఉండాలనే నియమం లేదు. తక్కువ లోతులో నిలబడిఈ వ్యాయామాలను తేలికగా చేసుకోవచ్చు.

**శిక్షకుడి సలహా :** ఆక్వా ఏరోబిక్స్ చేయడం తేలిక. అలాగే ఎముకలకు సంబంధించిన సమస్యలు ఉంటే, ఆ విషయాలను శిక్షకుల దృష్టికి తీసుకువెళ్లాలి. ఏదైనా వ్యాయా మం చేయలేకపోతే, వాళ్లు అంతే ప్రభావం కలిగిన ప్రత్యామ్నాయ వ్యాయా మలు సూచిస్తారు.

**దుస్తులు అనువుగా:** ఆక్వా ఏరోబిక్స్ కోసం ధరించే దుస్తులు సౌకర్యంగా ఉండేలా చూసుకోవాలి. ప్రత్యేకంగా ఈ వ్యాయామం కోసం ఉద్దేశించిన దుస్తులనే ఎంచుకోవాలి.అలా కాకుండా జిమ్‌కు వేసుకువెళ్లే దుస్తులు ధరిస్తే, తడి దుస్తులు వేసుకువెళ్లే దుస్తులు ధరిస్తే, తడి దుస్తులు ఒంటికి అతుక్కుపోయి, వ్యాయామాలు చేయడానికి అడ్డు పడవచ్చు.

**వ్యాయామం తర్వాత :** స్విమ్మింగ్ పూల్‌లో క్లోరిన్ కలుపుతారు. కాబట్టి వ్యాయామం పూర్తయిన వెంనే తలస్నానం చేయాలి. నీరు పరిశుభ్రంగా ఉండేలా చేసుకోవాలి. నీళ్లలో ఎక్కువ సేపు గడపడం వల్ల చర్మం పొడిబారుతుంది. కాబట్టి స్నానం చేసిన వెంటనే మన్నికైన మాయిశ్చరైజర్ పూసుకోవాలి. ❑

# పాక్‌తో భారత్ మరోసారి అమీతుమీ

## స్వల్పమార్పులతో భారత్ జట్టు సిద్ధం

## ఓటమి పాఠాలతో మెరుగుపడిన పాక్‌జట్టు



**దుబాయ్:** పాకిస్తాన్ జట్టుతో భారత క్రికెట్‌జట్టు మరోసారి పోటీపడుతోంది. ఆసియాకప్ టోర్నీ సందర్భంగా మొదటిమ్యాచ్ గెలిచిన వారం రోజుల తర్వాత ఆదివారం ఈ రెండుజట్లు మళ్లీ హోరా హోరీ తలపడుతున్నాయి. తొలిమ్యాచ్‌లో భారత్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. గ్రూప్ ఎనుంచి కూడా ఈ రెండుజట్లు సూపర్4 దశకు చేరడంతోమరోసారి పోరు అనివార్యం అయింది. నాలుగోతేదీ జరిగే సూపర్‌ఫోర్ రెండోమ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు తాడోపేడో తేల్చుకుంటుంది. భారత కాలమానం ప్రకారం ఈమ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభం అవుతుంది. దుబాయ్ స్టేడియంలోనే ఈమ్యాచ్‌జరుగుతుంది. తొలి మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా వీరోచిత పోరాటంతో భారత్ తృటిలో ఓటమి తప్పించుకుంది. ఆ మ్యాచ్‌కు ఈమ్యాచ్‌కు ఇపుడు తేడా ఉంది. భారత్‌ను కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో రవీంద్ర జడేజా కీలక ఇన్నింగ్స్ ఆడిన సంగతి తెలిసిందే. హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆతడి మోకాలిగాయం తిరగబెట్టడంతో ఆసియాకప్ మొత్తానికే దూరం అయ్యాడు. అదేసమయంలో భారత్‌ను ఓపెనర్ల ఫామ్ ఇబ్బందులు పెడుతోంది. కెఎల్‌రాహుల్, రోహిత్‌శర్మలు భారీ స్కోర్లను సాధించడంలో విఫలం అవుతున్నారు. వీటితోపాటు పేస్‌బౌలింగ్ కూడా భారత్‌ను కలవరపెడుతోంది. ఈటోర్నీకోసం భారత్ కేవలం ముగ్గురుపేసర్లనే పంపించింది. దీపక్‌చాహర్ ఉన్నా ఆతడు స్టాండ్‌బై ప్లేయర్‌గానే ఉన్నాడు. భువనేశ్వర్‌కుమార్ మాత్రమే పేస్‌లో రాణిస్తున్నాడు. అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్‌లు ధారాళంగా పరుగులిచ్చేస్తున్నారు. వీటిని సరిచేస్తేనే పాక్‌పై భారత్ పైచేయి సాధిస్తుందని అంచనా. పాక్‌తో జరిగే మ్యాచ్‌కోసం భారత్ భారీ మార్పులు చేసే ఛాన్స్ ఉంది. హాంకాంగ్‌తోజరిగిన మ్యాచ్‌కు దూరం అయిన పాండ్యా తిరిగి జట్టులోకి వచ్చాడు. గాయపడ్డ రవీంద్ర జడేజా స్థానంలోకూడా ఎవరిని పిలుస్తారన్నదే ఉత్కంఠంగా ఉంది. రాహుల్‌కు మరో ఛాన్స్ ఉంటుందా అనేది కూడా తేలాలి. ద్రవిడ్ ఆలోచనను బట్టిచూస్తే ఆవేశ్‌ఖాన్‌పై వేటుపడే అవకాశం ఉంది. కెఎల్‌రాహుల్‌కు మరో అవకాశం దక్కవచ్చు. జడేజాస్థానంకోసం అక్షర్‌పటేల్, దీపక్ హుడాల్లో ఒకరు వస్తారు. పటేల్ జడేజాలాగే లెఫ్టార్మ్ స్పిన్నర్, ఎడమచేతి వాటం బ్యాటర్. స్పిన్నర్లను ఎదుర్కోవాలంటే ఎడంచేతి బ్యాటర్లు జట్టులో ఉండాలి. పంత్‌రూపంలో ఒకరు ఉన్నా మరొకబ్యాటర్ ఉంటే మంచిది. అదేక్రమంలోచూస్తే జడేజా స్థానంలో అక్షర్‌పటేల్ బరిలోకి దిగుతాడు. లేదంటే దీపక్ హుడాకు ఛాన్స్ దక్కుతుంది. అదేసమయంలో పాకిస్తాన్‌కూడా బలంగా ఉంది. రిజ్వాన్ సూపర్‌ఫామ్‌లో ఉండటం, ఫకర్‌జమాన్ కూడా ఫామ్‌లోకి రావడం జట్టుకు కలిసొస్తుంది. నసీంషా, రావూఫ్ షాదాబ్‌ఖాన్, నవాజ్‌రూపంలో జట్టులో నాణ్యమైన బౌలర్లున్నారు. అయితే బాబర్‌ఆజమ్ ఫామ్ కొంచెం ఆందోళన కలిగిస్తోంది. మరోసారి రెండుజట్లమధ్య గట్టిపోటీ మాత్రం ఖాయం అనిపిస్తోంది. భారత్‌జట్టులో కెఎల్‌రాహుల్/ దీపక్‌హుడా, రోహిత్‌శర్మతోపాటు కోహ్లీ, సూర్య కుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రిషబ్‌పంత్, దినేశ్ కార్తిక్, అక్షర్‌పటేల్, భువనేశ్వర్‌కుమార్, చాహల్, అర్షదీప్‌సింగ్‌లుంటారని అంచనా.



## టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పిన సెరెనా విలియమ్స్

**న్యూయార్క్:** టెన్నిస్‌లో ఒక శకం ముగిసింది. అమెరికన్ టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ టెన్నిస్‌కు వీడ్కోలుపలికింది. కొన్ని నెలలక్రితమేయుఎస్ ఓపెన్ తర్వాత టెన్నిస్‌కు గుడ్‌బై చెపుతానని ప్రకటించిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం జరిగినమహిళల సింగిల్స్ మూడోరౌండ్‌పోరులో సెరెనా విలియమ్స్ 7:5, 6:7, 6:1తో ఆస్ట్రేలియా స్టార్ అజ్లా తొమిజానోవిచ్‌చేతిలో ఓటమి పాలయింది. మూడుసెట్లపాటు హోరాహోరీసాగిన ఈమ్యాచ్‌లో సెరెనాకు ఓటమి తప్పలేదు. 16 ఏళ్ల వయసులో అక్క వీనస్ విలియమ్స్ అడుగుజాడల్లో నడుస్తు సెరెనా ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్‌గా 1995లో అడుగుపెట్టింది. ఆరంభంలో పెద్దగా విజయాలు సాధించలేకపోయినా 1999లో యుఎస్ ఓపెన్ గ్రాండ్ స్లామ్‌ను నెగ్గి తన టైటిల్‌వేటను ప్రారంభించింది. తనకెరీర్‌లో ఏకంగా 23 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గి రికార్డు సాధించింది. టెన్నిస్ స్టార్లుగా ఉన్న రాఫెల్ నాదల్, నొవాక్ జొకోవిచ్, రోజర్ ఫెదరర్‌కూడా సెరెనాకంటే తక్కువ టైటిల్స్ నెగ్గినవారే. సెరెనా తన చివరి గ్రాండ్‌స్లామ్‌ను 2017లో సాధించింది. మార్గరెట్‌కోర్ట్ రికార్డును సెరెనా బద్దలు కొడుతుందని భావించినా ఒక్కటైటిల్ దూరంలో నిలిచిపోయింది. తన కెరీర్‌లో ఆస్ట్రేలియా ఓపెన్‌ను ఏడుసార్లు, ఫ్రెంచ్ ఓపెన్‌ను మూడుసార్లు వింబుల్డన్‌ను ఏడుసార్లు,యుఎస్ ఓపెన్‌ను ఆరుసార్లు నెగ్గింది. ఇక డబుల్స్‌లో అక్క వీనస్‌తోకలిసి బరిలోకి దిగిన ఆమె అక్కడ సంచలనాలు నమోదుచేసింది. డబుల్స్ విభాగంలో సెరెనా 14 గ్రాండ్‌స్లామ్‌లు నెగ్గింది. నాలుగు ఒలింపిక్ బంగారుపతకాలను కూడా సాధించింది. 2012లో సింగిల్స్‌లో పసిడిని నెగ్గిన ఆమె 2000, 2008, 2012లలో డబుల్స్‌లోనూ ఘనతసాధించింది. సెరెనా విలియమ్స్ 2017 సెప్టెంబరు ఒకటవ తేదీ పండంటి ఆడశిశువుకు జన్మనిచ్చింది. రెండునెలల గర్భిణిగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను గెలడం సెరెనాకే సాధ్యమయింది.

# సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌గా లారా



**చెన్నై:** భారత్ టి20 లీగ్‌లో హైదరాబాద్ ఫ్రాంచైజీ కొత్తసీజన్‌కు కొత్తకోచ్‌ను నియమించుకుంది. గత సీజన్‌వరకూ సలహాదారు బ్యాటింగ్‌కోచ్‌గా బాధ్యతలు నిర్వహించిన విండీస్ మాజీ అటగాడు బ్రియాన్ లారాను ప్రధానకోచ్‌గా నియమించింది.ప్రస్తుత ప్రధాన కోచ్ టామమూడీని హైదరాబాద్ ఫ్రాంచైజీ పక్కన పెట్టింది. ఈక్రమంలో టామ్‌మూడీ సేవలు ఏవిధంగా వినియోగించుకుంటుందో ఫ్రాంచైజీ వెల్లడించ లేదు. క్రికెట్ దిగ్గజం బ్రియాన్‌లారాను వచ్చేసీజన్ కోసం హైదరాబాద్ ప్రధానకోచ్‌గా నియమించామని ట్వీట్‌చేసింది. టామ్‌మూడీ ప్రధాన కోచ్‌గా ఉన్న 2013:2019వరకూ హైదరాబాద్ విజయాలతో దూసుకుపోయింది. 2016లో టైటిల్‌ను సొంతంచేసుకుంది. 2020, 21లో మూడీ హైదరాబాద్ ఫ్రాంచైజీకి డైరెక్టర్‌గా వ్యవహరించాడు. ఇక గత సీజన్‌లో లక్ష్మణ్‌స్థానంలో మూడీ ప్రధాన కోచ్‌బాధ్యతలు తిరిగిచేపట్టాడు. అయితే గతసీజన్‌లో మాత్రం హైదరాబాద్ ఎనిమిదోస్థానంలో టోర్నీని ముగించింది. మూడీ కాంట్రాక్టును పొడిగించకుండా ఆతని స్థానంలో బ్రియాన్ లారాను నియమించింది. ఇప్పటికే రెండుదఫాలుగా మూడీ కాంట్రాక్టుపొడిగించిన సన్‌రైజర్స్ మూడోసారి ఛాన్స్ ఇవ్వలేదు. అయితే టామ్‌మూడీ వచ్చే ఏడాదిజనవరిలో ప్రారంభం అయ్యే ఇంటర్నేషనల్ లీగ్ ట్వంటీ20కి డిజర్ట్ వైపర్స్ టీమ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఐపిఎల్,ఎఎల్టీకి ఒకేసారి సేవలు అందించడం కష్టం అవుతున్నందు వల్లనే టామ్ మూడీకూడా సన్‌రైజర్స్‌కు స్వస్తిచెప్పినట్లు తెలుస్తోంది.

# టీమిండియా లాడ్లాస్

## సంపద సృష్టిలో బిసిసిఐకి సాటిలేరు

## పాక్ మాజీ కెప్టెన్ హఫీజ్ తలతిక్క వ్యాఖ్యలు



**కరాచి:** సంపదసృష్టిలో భారత్ క్రికెట్‌మండలి దానికదే సాటి. ఎవరైతే స్పాన్సర్‌షిప్ ఎక్కువ ఉండి క్రికెటర్లు బాగారాణిస్తారో వారికే ఆదరణ ఎక్కువ ఉంటుంది. బిసిసిఐనుంచి పెద్దమొత్తంలో రాబడి వస్తున్నందున అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి)కూడా బిసిసిఐ విషయంలో సానుకూలంగా ఉంటోందని హఫీజ్ ఆరోపించాడు. అలాగే భారత్ జట్టు ఆడే ద్వైపాక్షిక సిరీస్‌లకుకూడా పెద్ద ఎత్తున స్పాన్సర్స్ దొరుకుతున్నారని హఫీజ్ చెప్పాడు. పాకిస్థాన్‌కి ఆవిధమైన సపోర్టు లభించడం లేదని హఫీజ్ పెదవి విరిచాడు. సొసైటీలోఎవరైతే బాగా సంపాదిస్తున్నారో వారిని అందరూబాగాప్రేమిస్తారు. ఆతడిని ఎక్కువమంది ఇష్టపడుతుంటారు. దాంతో అందరినుంచి ఆతనికే ఎక్కువగా ముద్దులు కూడా వస్తాయి. భారత్‌కూడా ఇపుడు క్రికెట్‌లో ఎక్కువ సొమ్ములు ఆర్జిస్తోంది. టీమిండియా ఎక్కడ ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడినాజాక్‌పాట్‌గా స్పాన్సర్‌షిప్ లభిస్తోంది. ఈ విషయాలు ఎవ్వరు కాదనలేని వాస్తవం, అందుకే టీమిండియాను లాడ్లాస్ అని పిలుస్తా. అని హఫీజ్ వ్యాఖ్యలుచేయడంతో టీమిండియాఫాన్ మొత్తంరివర్స్ జోకులతో హఫీజ్‌ను ఒక ఆటాడేసుకుంటున్నారు. షోలో యాంకర్ భారత్ బాగా ఆడుతోంది కాబటి వాళ్లు అందరికీ ఇష్టలయ్యారా లేక బాగా సంపాదిస్తున్నందుకా అని ప్రశ్నిస్తే ఆతడు అది రెండో విషయం అంటూ సమాధానం దాటవేసాడు.

## హైక్యాచ్‌తో ఫుట్‌బాలర్ గిన్నెస్ రికార్డు



**కాన్‌బెర్రా:** క్రికెట్‌లో హైక్యాచ్‌లు, హై ఓల్టేజి గోల్డెన్ డక్‌లు తరచూ చూస్తాం. అయితే ఫుట్‌బాల్‌లో హైక్యాచ్‌లు ఎప్పుడూ చూడలేదు. అలాంటిది గిన్నిస్ ప్రపంచరికార్డులు సాధించే దిశగా ఒక ఫుట్‌బాలర్ అత్యంత ఎత్తునుంచి వచ్చినబాల్‌ను ఒడిసిపట్టుకున్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన మాజీ ఫుట్‌బాల్ స్టార్‌బ్రెండన్ ఫెవోలా అత్యంతఎత్తునుంచి విసిరిన ఫుట్ బాల్‌ను అందుకుని రికార్డుసాధించాడు. హెలికాప్టర్‌లో వెళ్లిన బృందం దాదాపు 727.98 అడుగుల ఎత్తునుంచి బంతిని విసిరితే బ్రెండన్ పవోలా అలవోకగా పట్టుకున్నాడు. దీనితో 2021లో అమెరికన్ ఫుట్‌బాల్ ఆటగాడు రికార్డును బ్రేక్ చేసాడు. అంతకుముందు అమెరికన్ ఫుటల్‌బాలర్ రాబ్‌గ్రోన్‌కోవస్కీ 600 మీటర్ల ఎత్తునుంచి విసిరిన బంతిని అందుకుని గిన్నీస్ రికార్డునమోదుచేయగా తాజాగా ఆరికార్డును బ్రెండన్ పవోలా బద్దలుకొట్టి తనపేరిట లికించుకున్నాడు. దీనికి సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

# వరల్డ్ నంబర్ 5 స్థానానికి భారత్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు అనేది మరోసారి రుజువైంది. తన సామ్రాజ్యవాదంలో భారతవనరులను ఏకంగా 200 సంవత్సరాల పాటు కొల్లగొట్టిన బ్రిటన్ ఆర్థికంగా నేడు వెనకబడింది. ప్రపంచంలో బలమైన శక్తిగా ఎదుగుతున్న భారత్ యూకేను వెనక్కి నెట్టింది. దీనిపై యావత్ భారత్‌తో పాటు వ్యాపారవేత్తలు కూడా హర్షం వ్యక్తంచేస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో 2008లో వచ్చిన ఆర్థిక మాంద్యం అనేక దేశాలను అతలాకుతలం చేసింది. దాని తర్వాత మళ్లీ కరోనా కారణంగా ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలుమళ్లీ మందగించాయి. వీటికి తోడు కోలుకుంటున్న సమయంలోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ద్రవ్యోల్బణం ఊపందుకుంది. సరఫరా వ్యవస్థలు స్తంభించడం, ఇబ్బందులకు గురికావడం వల్ల ఉత్పాదకత మళ్లీ దెబ్బతింది. కరోనా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యంగా అగ్రరాజ్యాలుగా పరిగణించబడే టాప్-10 దేశాల్లో భారీ మార్పు వచ్చింది. అయితే రష్యాకు మిత్రదేశంగా ఉన్న భారత్ సహా పలు దేశాలు మాత్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నాయి. దీంతో ప్రపంచంలోని టాప్-10 ఆర్థిక దేశాల జాబితాలో 5వ స్థానంలో ఉన్న బ్రిటన్ ఇప్పుడు 6వ స్థానానికి పడిపోయింది. యూకేను వెనక్కినెట్టి భారత్ ఆస్థానాన్ని దక్కించుకుంది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ, వ్యాపారం అధ్వాన్న స్థితిలో ఉంది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల కారణంగా 5వ స్థానంలో ఉన్న బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ 6వ స్థానానికి దిగజారింది. అక్కడి ప్రభుత్వం నుంచి చాలా మంది మంత్రులు రాజీనామా చేశారు. కొత్త ప్రధాన మంత్రి ఎవరు అనే రేసులో లిజ్ ట్రస్ ముందంజలో ఉండగా, బ్రిటన్ భారతీయుడైన రిషి సునక్ వెనుకంజలో ఉన్నారు.



# మూడో రోజూ తగ్గిన పసిడి ధరలు

**ముంబై, సెప్టెంబరు 3:** గత మూడు రోజులుగా బంగారం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. ఈ మూడు రోజుల్లో తులం బంగారంపై ఏకంగా రూ.900కుపైగా తగ్గింది. ఇక శనవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో 10 గ్రాములకు రూ.170 వరకు తగ్గింది. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.46,550, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,780గాఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,400వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. చెన్నైలో శనివారం 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,950గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.51,220 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,450 వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,670గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,620గా ఉంది. ఇక వెండి విషయానికి వస్తే రెండు రోజులుగా తగ్గుముఖం పట్టినా, శనివారం మాత్రం స్థిరంగా కొనసాగాయి. అయితే ఇది తెలుగు రాష్ట్రాలకే పరిమితం ఢిల్లీలో మాత్రం కిలో వెండిపై ఏకంగా రూ.700 పెరిగింది. శనివారం న్యూఢిల్లీలో కిలో వెండి ధర రూ.52,300 కాగా, ముంబైలో రూ.52,300 వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ.58వేలుగా కొనసాగుతోంది.



# వాణిజ్యం

## రూ.1.14 లక్షల కోట్ల ఐటీ రీఫండ్

**ముంబై, సెప్టెంబరు 3:** ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 31, 2022 మధ్య 1.97 కోట్ల కంటే ఎక్కువ మంది పన్ను చెల్లింపుదారులకు రూ.1.14 లక్షల కోట్లకుపైగా టాక్స్ రీఫండ్‌లను జారీచేసినట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) 1,96,00,998 కేసుల్లో రూ.61,252 కోట్ల రీఫండ్‌లను జారీ చేసింది. 1,46.871 కేసుల్లోరూ.53,158 కోట్ల కార్పొరేట్ పన్ను రీఫండ్‌లు జారీచేసినట్లు ఆ శాఖ వెల్లడించింది. యేడాది క్రితంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెల్లో కార్పొరేట్ పన్ను వసూళ్లు 34శాతం వేగవంతమైన వృద్ధిని కనబరిచినట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. సిబిడిటి చైర్మన్ నితిన్ గుప్తా మాట్లాడుతూ, బడ్జెట్‌లో రూ.14.20 లక్షల కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రస్తుతం ప్రత్యక్ష పన్ను వసూళ్ల ట్రెండ్ చాలా ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు.



## చైనా లోన్ యాప్స్‌కు ఇడి షాక్



**బెంగళూరు, సెప్టెంబరు 3:** ఆన్‌లైన్ పేమెంట్ సంస్థలు రేజర్‌పే, పేటిఎం, క్యాష్‌ఫ్రీ సంస్థలకు చైనీస్ లోన్ యాప్‌ల అక్రమ దందా సెగ చుట్టుకుంటోంది. కర్ణాటక రాజధాని నగరంలో ఆరు ప్రాంగణాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ భారీ సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో చైనీయుల నియంత్రణలో ఉన్న ఈ సంస్థల ఖాతాల్లోని రూ.17 కోట్ల విలువైన నిధులను స్వాధీనం చేసుకున్నట్లు ఇడి తెలిపింది. పేటిఎం పేమెంట్ సర్వీసెస్ లిమిటెడ్, రేజర్‌పే, క్యాష్‌ఫ్రీ పేమెంట్స్‌కు చెందిన బెంగళూరులోని పలు ఆఫీసుల్లో దాడులు కొనసాగుతున్నాయని ఇడి శనివారం తెలిపింది. ఇండియాకు చెందిన వారి నకిలీ ఐడీలతో, డమ్మీ డైరెక్టర్లుగా అవతరించి అనుమానిత, చట్టవిరుద్ధమని ఆదాయాల్ని ఆర్జిస్తున్నారని ఇడి ఆరోపించింది. మొబైల్ ద్వారా తక్కువ మొత్తంలో లోన్ ఎరవేసి, ఆ తర్వాత వారిని తీవ్రంగా వేధించడం లాంటి వాటికి సంబంధించి అనేక సంస్థలపై, వ్యక్తులపై బెంగళూరు పోలీస్ సైబర్ క్రైమ్ స్టేషన్ దాఖలు చేసిన 18 ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కేసును రూపొందించినట్లు ఇడి తెలిపింది. కాగా పేటిఎం, రేజర్‌పే సహా దేశంలోని పలు పేమెంట్ గేట్‌వే కంపెనీలపై ఇడి ఇప్పటికే నిఘా పెట్టిన విషయం విదితమే.

# విశ్వ విపణిలో క్రూడ్ ధరల పతనం

**ముంబై, సెప్టెంబరు 3:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 93.28 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర మరింత తక్కువగా కనిపించింది. 87.16 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. ఈ మధ్యకాలంలో స్థిరంగా ఉంటూ వచ్చిన క్రూడాయిల్ ధరలు శనివారం మాత్రం నేలచూపులు చూశాయి. క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గుముఖం పట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వాహనదారులకు ఎలాంటి ఊరట కల్పించట్లేదు. 100 డాలర్ల దిగువన క్రూడాయిల్ ధరలు చేరితే సాధారణంగా ఇంధన ధరలను తగ్గించడం ఆనవాయితీగా భావిస్తుంటారు. అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదు. చాలా రోజులుగా 100 డాలర్లకు దిగువనే బ్యారెల్ ధర కొనసాగుతున్నా కేంద్రం మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించడంపై దృష్టిసారించట్లేదు. శనివారం ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా నమోదయ్యాయి. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి 106.35కి దిగివచ్చింది. డీజిల్ ధర రూ.97.28 నుంచి రూ.94.28 పైసలకు పడిపోయింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24గా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో లీటరు పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38పైసలుగా రికార్డయింది. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ107.87, డీజిల్ ధర రూ.96.67గా నమోదయ్యాయి.



## లింక్డ్ ఇన్‌కు శంతను దేశ్ పాండే గుడ్‌బై

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ఉద్యోగాల్లోకి కొత్తగా ప్రవేశించే ఫ్రెషర్లను ఉద్దేశించిచేసిన సూచన కారణంగా బాంబే షేవింగ్ కంపెనీ సిఇఒ శంతను దేశ్ పాండే తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా, ఏకంగా ప్రొఫె షనల్స్ నెట్‌వర్క్ లింక్డ్ ఇన్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఫ్రెషర్లు మొదట్లో 4-5యేళ్లపాటు, రోజుకు 18 గంటల పాటు పనిచేయాలని దేశ్ పాండే సూచించారు. దీనికి నెటిజన్లు విమర్శలతో విరుచుకుపడ్డారు. అంతేకాకుండా దేశ్ పాండే తల్లిదండ్రులకు సైతం మెస్సేజ్‌లు పంపుతున్నారు. దీంతో దేశ్ పాండే తన తాజా స్పందనను వ్యక్తం చేశారు. లింక్డ్ ఇన్ పై చివరి పోస్ట్ పెట్టారు. లింక్డ్ ఇన్‌పైఇదే నా చివరి పోస్ట్. నా పోస్ట్ బాధపెట్టి ఉంటే నన్ను క్షమించండి. సందర్భాన్ని, సూక్ష్మభేదాన్ని నేను అర్థం చేసుకున్నాను అని దేశ్ పాండేపేర్కొన్నారు. మీ కుమారుడు బానిస స్వభావం కలిగిన యజమాని అంటూ తన తల్లిదండ్రులకు కొందరు సందేశాలు పంపినట్లు వెల్లడించారు. నిజానికి కెరీర్ ఆరంభంలో అధిక సమయం పాటు కష్టించి పనిచేయడం ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టొచ్చని, తద్వారా మంచి పునాది వేసుకోవచ్చన్నదే దేశ్ పాండే ఉద్దేశ్యం. కానీ ఫ్రెషర్లు ఉద్యోగం- వ్యక్తిగత జీవనానికి సమ ప్రాధాన్యం ఇవ్వకుండా నిరుత్సాహపరుస్తున్నారంటూ కొందరు తప్పుబట్టడం ఆయన్ను బాధకు గురిచేసింది.

# బిల్‌గేట్స్‌కు భారత్ కోర్టు నోటీసులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** అమెరికా దిగ్గజ వ్యాపారవేత్త బిల్‌గేట్స్ మరో వివాదంలో చిక్కుకున్నారు. తన కుమార్తె కరోనా టీకా వల్లే మరణించిందంటూ ఒక వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. ఈ తరుణంలో బిల్‌గేట్స్, సెరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ), డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా (డిజిసిఐ), మహారాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి బాంబే హైకోర్టు నోటీసులు జారీచేసింది. తన కుమార్తె మరణానికి 'వ్యాక్సిన్ డెత్' కారణమంటూ ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం ఇవ్వవలసిందిగా బాంబే హైకోర్టు పైన పేర్కొన్న వారికి నోటీసులు జారీచేసింది. ఆ వ్యక్తి తన అభ్యర్థనలో కుమార్తె మరణానికి కోవిషీల్డ్ టీకా కారణమంటూ నిందించాడు. భారతీయ వ్యాక్సిన్ తయారీదారు నుంచి రూ.వెయ్యి కోట్ల నష్టపరిహారాన్ని డిమాండ్ చేశాడు. సదరు వ్యక్తి అభ్యర్థనపై సమాధానం చెప్పాలంటూ కోర్టు బిల్‌గేట్స్, సీరమ్ ఇనిస్టిట్యూట్, డిజిసిఐ బాంబే హెచ్‌సి నోటీసు అందుకుంది. దీంతో ప్రపంచ కుబేరుడి పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. పిటీషనర్ దిలీప్ లున్వత్ మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఈ పిటిషన్‌పై ప్రతివాదులుగా చేర్చబడ్డారు. ఆగస్టు 26న పిటీషన్‌లోని ప్రతి వాదులందరికీ న్యాయమూర్తులు ఎస్వీ గంగాపూర్వాలా, మాధవ్ జామ్దార్‌లతో కూడినడివిజన్ బెంచ్ నోటీసులు జారీచేసింది. ఈ కేసు విచారణను నవంబర్ 17కి వాయిదా వేసింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 100 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 122 |
| విత్ స్కిన్ | (with skin) | 177 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 201 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.